సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 20 సెప్టెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 330
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం చతుర్దశి రా.11.47 వరకు, మఖ ఉ.9.07 వరకు, వర్జ్యం సా.5.23 నుంచి 7.02 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.47 నుంచి 7.27 వరకు

### మలేసియా వేదికగా మోడీ-ట్రంప్ మధ్య
# ద్వైపాక్షిక భేటీ

● త్వరలో ప్రధాని మోడీ, డోనాల్డ్ ట్రంప్ భేటీ ● ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి ప్రధాని మోడీ దూరం ● ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం ● నవంబర్‌లో భారత్‌లో క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సమావేశం

సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోడీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోడీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు.



6 లో

### సమర్థ నీటి నిర్వహణతోనే
# అభివృద్ధి సాధ్యం

## సాగునీటి ప్రాజెక్టులకు 5 ఏళ్లల్లో రూ.60 వేల కోట్లు : సీఎం

● ప్రాధాన్యత క్రమంలో రాయలసీమ-ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి ● సాగు నీటి వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన గత పాలకులు ● నదుల అనుసంధానంతోనే అందరికీ లబ్ధి ● పీపీపీ విధానమంటే ప్రైవేటీకరణ కాదు ● అసెంబ్లీలో సాగునీటి రంగంపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ● గత పాలకుల నీటి డ్రామాలను సభలో ప్రదర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు

సమర్థ నీటి నిర్వహణతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో నీటి సమర్ధ నిర్వహణ అంశంపై శుక్రవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.



7 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● పడిపోయిన మార్కెట్లను ఆదుకున్న అదానీ షేర్లు! ● మూడు రోజుల జోరుకు మార్కెట్లు ● ఐటీ, బ్యాంకింగ్ రంగాల దిగ్గజాల్లో అమ్మకాల ఒత్తిడి ● సెబి క్లీన్ చిట్‌తో అదానీ షేర్ల ర్యాలీ!

## రాజకీయ పార్టీలపై ఈసీ కొరడా

● 474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు ● చట్టవిరుద్ధంగా పనిచేస్తున్నాయని వెల్లడి ● భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు లేవని స్పష్టీకరణ

చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కఠిన చర్యలు చేపడుతోంది. తాజాగా గుర్తింపు పొందని 474 రాజకీయ పార్టీలను ఈసీ జాబితా నుంచి తొలగించింది. గత ఆరేళ్లలో (2019 నుంచి) ఒక్క ఎన్నికల్లోనూ బరిలోకి దిగని రాజకీయ పార్టీలపై ఈసీ వేటు వేసింది.




6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### పశువైద్యుల నియామక భర్తీని
# పాతరేసిన వైసీపీ

● 2017, 2018 కాలంలో చంద్రబాబు చొరవతో స్థానాలను భర్తీ చేశామన్న మంత్రి అచ్చెన్నాయుడు ● గత ఐదేళ్లలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధి కుంటుపడిందని మండిపాటు ● పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది ● రాష్ట్రంలో పాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదు.. గ్రామ స్థాయిలో వెటర్నరీ అసిస్టెంట్లు సేవలందిస్తున్నారు ● పశుపోషణ ద్వారా మెరుగైన ఆర్థిక జీవితం సాధ్యమవుతుందని వెల్లడించిన మంత్రి అచ్చెన్న

వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ 2014-2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు.



2 లో

### రాష్ట్రానికి వెల్లువెత్తుతున్న
# పెట్టుబడులు



2 లో

● 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తాం ● భూములు తీసుకుని పరిశ్రమలు పెట్టకపోతే తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నాం ● అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

### దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు
# డిప్యూటీ సీఎంకు ఆహ్వానం



7 లో

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే శ్రీ కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ ఆహ్వానించారు. శాసనసభ విరామ సమయంలో పవన్ కళ్యాణ్ను కలసి ఆహ్వాన పత్రికతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ గారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## అంతా ఇంతే!




కరువు నిధుల కోసం కేంద్రాన్ని అడుక్కోవడం తప్పింది సార్

### కొబ్బరి ఉత్పత్తుల ప్రోత్సాహానికి
# రూ. 9.96 కోట్లు




2 లో

● మూడు పారిశ్రామిక క్లస్టర్లను గుర్తింపు ● రాజోలులో కామన్ ఫెసిలిటీ సెంటర్ ● రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటన

కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు పారిశ్రామిక క్లస్టర్లను ప్రతిపాదించిందని, యంఎస్ఈ-సిడిపి పథకం కింద రాజోలు నియోజకవర్గం పెదపట్నం లంకలో రూ. 9.96 కోట్ల వ్యయంతో రెండు ఎకరాలలో కామన్ ఫెసి లిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.

### అమరావతి భవిష్యత్తుకు అద్దం పట్టిన
# నారెడ్కో ప్రాపర్టీ ఫెస్టివల్

● నగర వాసుల నుండి విశేష ఆదరణ చూరగొన్న స్థిరాస్తి ప్రదర్శన ● అమరావతిలో పెట్టుబడి కోసం ఇతర ప్రాంతాల నుంచి పలువురి ఆసక్తి ● పురపాలక శాఖ మంత్రి నారాయణ



2 లో

అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదని, ఇది రేపటి రాజధాని నగర భవిష్యత్తు ఎలా ఉండబో తోందో చూపిస్తు ందని మున్సిపల్ పరిపాలన మంత్రి డా. పి. నారాయణ అన్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ లో జరుగుతున్న అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్%-%2025 ను శుక్రవారం సందర్శించిన ఆయన అమరావతి మోడల్స్, ప్రాజెక్టులపై ఆకర్షణ వ్యక్తం చేశారు. నారాయణ మాట్లాడుతూ అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

### రైల్వే సబ్ వేలో లీకేజీలపై
# చర్య తీసుకుంటాం



2 లో

● గుంటూరులోని రైల్వే స్టేషన్ సబ్ వేను పరిశీలించిన మంత్రి ● లీకేజీలతో అధికారులపై తీవ్ర ఆగ్రహం ● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి

ప్రధానమంత్రి మోదీ ఎయిర్ పోర్ట్‌లు ఏర్పాటు చేసినంత అద్భుతంగా అమృతభారత్ రైల్వే స్టేషన్ పేరిట రైల్వే స్టేషన్ల.ను. తీర్చిదిద్దేందుకు. కృషి చేస్తున్నారని. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్ లోని సబ్ వేని శు క్రవారం ఆయన పరిశీలించారు.

# పశువైద్యుల నియామక భర్తీని పాతరేసిన వైసీపీ

● 2017, 2018 కాలంలో చంద్రబాబు చొరవతో స్థానాలను భర్తీ చేశామన్న మంత్రి అచ్చెన్నాయుడు ● గత ఐదేళ్లలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధి కుంటుపడిందని మండిపాటు ● పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది ● రాష్ట్రంలో పాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదు.. గ్రామ స్థాయిలో వెటర్నరీ అసిస్టెంట్లు సేవలందిస్తున్నారు ● త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ప్రణాళిక ● పశుపోషణ ద్వారా మెరుగైన ఆర్థిక జీవితం సాధ్యమవుతుందని వెల్లడించిన మంత్రి అచ్చెన్న



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ 2014-2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశువైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో పశువైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నాయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పశువైద్యుడు లేడనే మాట రాకుండా, పశు వైద్యానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశామని, ప్రస్తుతానికైతే ఏ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పశుసంవర్ధక సహాయకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో చురుగ్గా పనిచేస్తున్నారని, అందుబాటులో ఉన్న పశువైద్యుల సాంకేతిక మద్దతుతో సేవలు అందిస్తున్నారని అన్నారు.

**వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల ఖాళీలు భర్తీకి ప్రణాళిక**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. అదేవిధంగా తిరుపతిలోని వెంకటేశ్వర పశు వైద్యశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ , పీజీ, పిహెచ్డి విద్యార్థులకు అందచేసే స్టైఫండ్ చివరిసారిగా 2013 వ సంవత్సరంలో పెంచడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలోనే ఇటీవలే ఈ మూడు విద్యార్థులకు స్టైఫండ్ కూడా పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం యూజీ విద్యార్థులకు 7000 నుంచి 10,500 , పీజీ వాళ్లకు 9000 నుండి 13,500 , పీహెచ్డీ వాళ్లకి 10,000 నుండి 15,000 రూపాయలకు పెంచి వారి చదువుకి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని పశు వైద్యశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, కొన్ని చోట్ల ప్రైవేట్ బిల్డింగులలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఆధునీకరణ చేయాల్సిన పశు హాస్పిటల్స్ ఎన్నో గుర్తించి, 434 పశు హాస్పిటల్స్ కి భవనాలు అవసరమని ఇందుకు ఆర్ ఐ డీఎఫ్ కింద, నాబార్డ్ కి ప్రతిపాదనలు పంపించామని, త్వరితగతిన అనుమతులు పొంది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలంలో పశువులు వింత వ్యాధితో చనిపోతున్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్రమత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయని, సాంపిల్స్ కలెక్ట్ చేసామని తెలిపారు. వ్యాధి ఎలా సోకుతుందో అందుకు కారణాలు అన్వేషించి నివారణ చర్యలు చేపడతామని మంత్రి అచ్చెన్న హామీ ఇచ్చారు. 2014-2019 సమయంలో 3 నెలలకొకసారి పశువులకు ఇచ్చే వ్యాక్సిన్ ను, ప్రతి నెల గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు, దాణా అందచేత వైసీపీ హయాంలో నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఈ సదుపాయాలను పాడి రైతులకు అందచేస్తూ పాడిపరిశ్రమ అభివృద్ధికి గాడిన పెడుతున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రతి కుటుంబం పశుపోషణను ప్రోత్సహించాలని దాని వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

# రైల్వే సబ్ వేలో లీకేజీలపై చర్య తీసుకుంటాం

● గుంటూరులోని రైల్వే స్టేషన్ సబ్ వేను పరిశీలించిన మంత్రి ● లీకేజీలతో అధికారులపై తీవ్ర ఆగ్రహం ● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి మోదీ ఎయిర్ పోర్ట్ లు ఏర్పాటు చేసినంత అద్భుతంగా అమృతభారత్ రైల్వే స్టేషన్ పేరిట రైల్వే స్టేషన్లను కూడా తీర్చిదిద్దుతున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్ లోని సబ్ వేని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు రైల్వే స్టేషన్ లో కూడా ఇటీవలే సబ్ వే నిర్మాణం అందుబాటులోకి వచ్చిందన్నారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సబ్ వే లో లీకేజీలు ఏర్పడి ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.. గతంలో కూడా తాను పరిశీలనకు వచ్చినప్పుడు ఇలాంటి ఇబ్బందులే కనపడితే అప్పుడు కూడా అధికారులను హెచ్చరించినట్లు చెప్పారు. అయినా ఇంకా పూర్తిస్థాయిలో అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పూర్ క్వాలిటీ వర్కులు ఉంటే తక్షణమే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) డిఆర్ఎం సుదేష్ణ సేన్ , డిప్యూటీ మేయర్ షేక్ సజీల , గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు వెంకటేశ్వరరావు పశ్చిమ నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ బోనబోయిన శ్రీనివాస్ , టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ , కార్పొరేటర్ పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి ఉత్పత్తుల ప్రోత్సాహానికి రూ. 9.96 కోట్లు



● మూడు పారిశ్రామిక క్లస్టర్లను గుర్తింపు ● రాజోలులో కామన్ ఫెసిలిటీ సెంటర్ ● రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు పారిశ్రామిక క్లస్టర్లను ప్రతిపాదించిందని, యంఎస్ఈ-సిడిపి పథకం కింద రాజోలు నియోజకవర్గం పెదపట్నం లంకలో రూ. 9.96 కోట్ల వ్యయంతో రెండు ఎకరాలలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈరోజు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి మాట్లాడుతూ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాజోలు నియోజకవర్గంలోని తూర్పు పాలెం, అమలాపురం నియోజకవర్గం మామిడికుదురు మండలం పెద పట్నం లంక ఉప్పలగుప్తంలో ఈ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని మంత్రి సమాధానమిచ్చారు. రాజోలు నియోజక వర్గంలో కొబ్బరి సాగు విస్తీర్ణం 25 వేల ఎకరాలలో ఉందని, వార్షిక ఉత్పత్తి 30 నుంచి 40 కోట్ల కొబ్బరికాయలు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు కొబ్బరి కాయల తొక్కలు తీసి, ఎండు కొబ్బరికాయలను తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మార్కెట్లకు పంపుతున్నారని, అక్కడే ప్రాసెసింగ్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తున్నారని చెప్పారు. దీనికి కారణం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమగ్ర కొబ్బరి ప్రాసెసింగ్ పరిశ్రమలు లేకపోవడమేనని, దీనిపై అధ్యయనం చేసి జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం మూడు పారిశ్రామిక క్లస్టర్ల ప్రతిపాదించిందని వీటిలో కొబ్బరి సంపూర్ణంగా భాగాలను వినియోగిస్తూ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. కొబ్బరి బొక్కు ద్వారా కాయిర్ ఉత్పత్తులు, కాయిర్ పిత్ బ్లాకులు, జియో టెక్స్టైల్, కాయిర్ హస్తకళలు, కోకో లాన్, సోడియం లిగ్నో సల్ఫోనేట్, కొబ్బరి టెంకతో హస్తకళలు, బొగ్గు, యాక్టివేటెడ్ కార్బన్, కొబ్బరి నీరుతో ప్యాకేజ్ వాటర్, నాటా-డే-కోకో, కొబ్బరి నీటి పొడి, కొబ్బరి కుడకలతో వర్జిన్ ఆయిల్, లారిక్ యాసిడ్, ఎమ్.సి.టి. పొడి, చిప్స్, కొబ్బరి పాలు %ం పాల పొడి, డెసికేటెడ్ పొడి వంటి ఉత్పత్తుల తయారీకి ప్రతిపాదించామని చెప్పారు. ప్రస్తుత నియోజకవర్గంలో 4 కొబ్బరి పీచు తయారీ యూనిట్లు, 18 కొబ్బరి చాప తయారీ యూనిట్లు, 30 తాళ్ల తయారీ యూనిట్లు మరియు 120 కొబ్బరి తయారీ యూనిట్లు వంటి అనేక చిన్న మరియు మధ్య తరహా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రాసెసింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల కాయలను స్థానికంగా పీచు తీసి తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాలకు తదుపరి ప్రాసెసింగ్ కోసం పంపుతున్నారని, యంఎస్ఈ-సిడిపి పథకం కింద రాజోల్ నియోజకవర్గంలోని మామిడికుదురు మండలం పెదపట్నం లంకలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేసామని అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసామని, కొబ్బరి పొడి, నూనె, పాలు వంటి కొబ్బరి ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంతో పాటుగా, నిల్వ సౌకర్యాలు, పరీక్షా కేంద్రాలు కావలసిన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. మంత్రి ప్రసంగంలో జోక్యం చేసుకున్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కడియం మండలంలో కొబ్బరి పరిశ్రమ ఏర్పాటుకు, కొబ్బరి పరిశోధనా కేంద్రానికి 10 ఎకరాల భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుపగా ఈ విషయాన్ని ఖచ్చితంగా పరిశీలించి, అధికారులతో చర్చించి ముందుకు వెళ్తామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వరప్రసాద్ చేసిన సూచనపై పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించి నివేదిక ఇవ్వాలని కలెక్టరును కోరామని, తద్వారా ఈ పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేసి కొబ్బరి ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమనం చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శాసనసభలో హామీ ఇచ్చారు.

# తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి



● మా లక్ష్యం విజన్ తెలంగాణ రైజింగ్ 2047 ● కొత్త నగరం పేరు భారత్ ఫ్యూచర్ సిటీ ● 9 వర్టికల్ రంగాలకు ప్రత్యేకంగా న్యూసిటీ ● ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం ● వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం ● గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం ● కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం ● హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం ● ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సుకు సీఎం రేవంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేట్ రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు చెప్పారు. "హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్ సమీపంలో కొత్త నగరాన్ని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9 వర్టికల్ రంగాలకు ప్రత్యేకంగా న్యూసిటీ నిర్మాణం ఉంటుందని, కొత్త నగరం పేరు 'భారత్ ఫ్యూచర్' సిటీ అని చెప్పారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను క్రియేట్ చేయడం తమ ప్రభుత్వం లక్ష్యం అని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనా.. హైదరాబాద్‌కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తన డ్రీమ్ అని, మహాత్మా గాంధీ యంగ్ ఇండియా పేరుతో ఇచ్చిన స్ఫూర్తిని తాను పాలో అవుతాను అని సీఎం చెప్పారు. 'కొత్త నగరాన్ని నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేశాం. 9 వర్టికల్ రంగాలకు ప్రత్యేకంగా న్యూసిటీ నిర్మాణం ఉంటుంది. మా కొత్త నగరం పేరు 'భారత్ ఫ్యూచర్' సిటీ. నాలెడ్జ్‌తో పాటు పెట్టుబడులు కావాలి. తెలంగాణలో ఆర్గానిక్ పంటలు పండుతున్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి, మీ పెట్టుబడులకు భద్రత ఉంటుంది. రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ చేశాం. ప్రపంచంలోనే డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి.. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి. ఎడ్యుకేషన్‌పై దృష్టి పెట్టండి. నాలెడ్జ్ హబ్‌పై ఫోకస్ పెట్టండి. ఎవరు పెట్టుబడులు పెట్టడానికి వచ్చినా.. వాళ్లకు పూర్తిగా మా సపోర్ట్ ఉంటుంది' అని చెప్పారు. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నా డ్రీమ్. మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని నేను ఫాలో అవుతాను. ఈ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు కల్పిస్తాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ కూడా ఎంతో ఆలోచనతో ప్లాన్ చేశాం. ఒలింపిక్స్‌లో సౌత్ కొరియా తెస్తున్న మెడల్స్ చూస్తే ఆశ్చర్యమేస్తోంది. దేశం పాలిటిక్స్‌లో ఫెయిల్యూర్ వల్ల ఒలింపిక్స్‌లో మెడల్స్ కొట్టలేకపోతున్నాం. మాకు ఎటువంటి పోర్ట్ లేదు. అందుకే మచిలీపట్నం పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే విత్ రైల్వే లైన్ కావాలని కోరుతున్నాం. 2025 డిసెంబర్ 9న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేస్తాం. 40 శాతం బల్క్ డ్రగ్స్ తెలంగాణ ఉత్పత్తి చేస్తోంది. వాక్సిన్లు కూడా తెలంగాణ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. మా సిస్టమ్ మీకు అనుకూలంగా ఉంది, తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. ట్రంప్ నిర్ణయాల వల్ల అమెరికాకే నష్టం. అమెరికా మనవాళ్ళ ఇవ్వకపోతే తెలంగాణకు రండి' అని సీఎం సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలను కోరారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తాం. . తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా డ్రగ్స్ పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు
# రాజశేఖర్, కల్యాణ చక్రవర్తి, పద్మశ్రీ



అమరావతి, సెప్టెంబర్ 19 :-టి ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సీఎం సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు సునీల్, విజయశ్రీ, పులివర్తి నాని, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనూరాధ, చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి భవిష్యత్తుకు అద్దం పట్టిన
# నారెడ్కో ప్రాపర్టీ ఫెస్టివల్



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 19: అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదని, ఇది రేపటి రాజధాని నగర భవిష్యత్తు ఎలా ఉండబోతోందో చూపిస్తున్నదని మున్సిపల్ పరిపాలన మంత్రి డా. పి. నారాయణ అన్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ లో జరుగుతున్న అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్%-%2025 ను శుక్రవారం సందర్శించిన ఆయన అమరావతి మోడల్స్, ప్రాజెక్టులపై ఆకర్షణ వ్యక్తం చేశారు. నారాయణ మాట్లాడుతూ అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనుమతుల ప్రక్రియ సులభతరం చేశామని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అంటే కేవలం భవనాలు కాదని, ఇది ఉపాధి కల్పిస్తుంది, ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది అని అన్నారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది అని స్పష్టం చేశారు. మంత్రి నారాయణ ప్రత్యేకంగా ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన మాలక్ష్మి గ్రూప్ స్టాల్ ను ప్రారంభించారు. ఆయనతో పాటు సంస్థ సీఈఓ సందీప్ మండవ ఉన్నారు. ఉదయం ఈ ప్రాపర్టీ ఫెస్టివల్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, "సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే వారికి ఈ ప్రాపర్టీ షో గొప్ప వేదిక కానుందన్నారు. ఒకే చోట ఇందరు బిల్డర్స్, డెవలపర్స్, బ్యాంకులు రావడం అరుదైన విషయం అన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి ఎదురయ్యే సమస్యలను నేను వ్యక్తిగతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తాను. ఈ రంగం జీఎస్ పెంపు, ఉపాధి అవకాశాల సృష్టి వంటి విషయాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ఈ ఫెస్టివల్‌ను ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలి. ఈ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన కాదు, ఇళ్ల కొనుగోలు కోసం కాదు. ఇది అమరావతి భవిష్యత్తుపై నమ్మకం ఉంచే వేదిక. అందరూ తప్పక విచ్చేసి ఉపయోగం పొందండి" అని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్ మాట్లాడుతూ, అమరావతి దిశగా ఇది మైలురాయి అని అన్నారు. సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ అభివృద్ధి అనేక రంగాలకు ఊతమిస్తుందని చెప్పారు. ఫెస్టివల్ చైర్మన్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ, 100కి పైగా బిల్డర్స్, డెవలపర్స్, ఫైనాన్స్ సంస్థలు పాల్గొనడం ప్రత్యేకత అని చెప్పారు.

# ప్రభుత్వాసుపత్రులకు బిల్లుల చెల్లింపు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 19 : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు బిల్లులను చెల్లింపు చేశామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమాధానం అందించారు. అసెంబ్లీలో వచ్చిన ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన సమాధానాన్ని అందించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రోగులకు సేవలు మరింత మెరుగుపడ్డాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24లో 12,53,065 మంది రోగులు చికిత్స పొందారు అని తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25లో 13,42,673 మంది రోగులు చికిత్స పొందారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు జరుగుతున్న అసత్య ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. రోగులు బాధపడుతుంటే... ముఖ్యంగా మరణాలు జరిగితే రాజకీయంగా లబ్ధిపొందాలని దుష్టచింతనతో దుష్ప్రచారం చేస్తున్నారు అని తెలిపారు. రోగులకు సేవలు కొనసాగించడంలో గత ప్రభుత్వం అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఆరోగ్యశ్రీ పేరు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవగా మార్చామన్నారు. గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన బకాయిలను చెల్లిస్తూవస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నెట్వర్క్ ఆసుపత్రులకు ఆపిన రూ.2,222 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించింది అని తెలిపారు. ?557.83 కోట్లను చెల్లించాల్సి ఉంది. ?2,168 కోట్లకు సంబంధించిన బిల్లులు పరిశీలన దశలో ఉన్నాయని, ప్రభుత్వాసుపత్రులకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రూ.457.45 కోట్లు చెల్లించామన్నారు. ప్రభుత్వాసుపత్రులకు ఇంకా రూ.110.21 కోట్లు చెల్లించాల్సి ఉంది అని తెలిపారు.

## పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగిస్తున్నందునే
# ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం కేటాయించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటుచేయకపోతే భూములను వెనక్కు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 1.45 లక్షల ఎకరాల్లో 596 పార్కులు అభివృద్ధి చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం నోడ్, కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు నోడ్, కడప జిల్లాలో కొప్పర్తి నోడ్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్కును ఏర్పాటుచేస్తున్నామన్నారు. 11 ఎం.ఎస్.ఎం.ఇ పార్కులు ఇప్పటికే ప్రారంభించామని, 39 పార్కులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రైవేట్ సంస్థల ద్వారా పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సంబంధించి, ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధి కోసం 11 ప్రతిపాదనలు అందాయన్నారు. విశాఖ జిల్లా గుర్రంపాలెం గ్రామంలో మెసర్స్ జె కుమార్ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 63.37 ఎకరాల ప్రైవేట భూములలో ప్రైవేటు ఎం.ఎస్.ఎం.ఇ ఇండస్ట్రియల్ పార్క్, మెసర్స్ వరాహ ఆక్వా ఫార్మ్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పాలెం గ్రామంలో 93 ఎకరాలు, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా చిత్తూరు జిల్లా పాలుకట్టు గ్రామంలో 13.70 ఎకరాల భూములలో ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకోసం ప్రతిపాదనలు అందాయన్నారు.



"విద్య అనేది వ్యక్తిత్వాన్ని మలిచే శిల్పి."
- డా. విశ్వేశ్వరయ్య



"చదువు ఓ కిరణం. అది ఉన్నదంటే చీకటి ఉండదు."
- జాషువా



"విద్య లేదు అంటే స్వేచ్ఛ లేదు. స్వేచ్ఛ లేకపోతే అభివృద్ధి లేదు."
- అంబేద్కర్

## కూటమి పాలనలో భారీగా పెరిగిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ లబ్ధిదారులు, వ్యయం

● మొదటి ఏడాదిలో 7 శాతం పెరిగిన లబ్ధిదారులు, 8 శాతం పెరిగిన వ్యయం ● గత ప్రభుత్వం పెట్టిన రూ.2,221 కోట్ల బకాయిల చెల్లింపు ● నెట్వర్క్ ఆసుపత్రులపై పటిష్టం చేసిన నిఘా ● శాసన సభలో వివరాల్ని వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ● ఉచిత వైద్యసేవలపై దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో : కూటమి ప్రభుత్వ పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత సేవలు పొందే లబ్ధిదారులు, అందుకు సంబంధించిన వ్యయంలో భారీ వృద్ధి నమోదైందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం శాసన సభలో ప్రశ్నోత్తరాల కాల సమయంలో ఇందుకు సంబంధించిన వివరాల్ని తెలిపారు. ఉచిత వైద్య సేవల పథకం అమలుపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఈ వాస్తవాలు ఎండగట్టాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంపై సభ్యుడు మహమ్మద్ నజీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి వివరణాత్మక సమాధానాన్నిచ్చారు.

**నాటికి నేటికి వ్యత్యాసం**

కూటమి ప్రభుత్వ పాలనలో మొదటి ఏడాదైన 2024-25లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ లబ్ధిదారుల సంఖ్య 6.68 శాతం పెరిగి 13,42,673కు చేరుకుందని మంత్రి తెలిపారు. 2023-24లో లబ్ధిదారుల సంఖ్య 12,53,065 అని తెలిపిన మంత్రి కూటమి ప్రభుత్వ పాలనలో లబ్ధిదారుల సంఖ్య దాదాపు 90,000 పెరిగిందని తెలిపారు. ఈ కాలంలో ప్రీఆథరైజేషన్ ద్వారా ప్రభుత్వం అనుమతించిన వ్యయం 7.88 శాతం పెరిగిందని మంత్రి చెప్పారు. ఉచిత వైద్య సేవలకు సంబంధించిన వ్యయం వివరాల్ని కూడా మంత్రి వెల్లడించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత సేవల నిమిత్తం జూన్, 2024 నుండి సెప్టెంబరు 1, 2025 వరకు గణనీయంగా పెరిగి రూ.6,458 కోట్ల మేరకు ఉండవచ్చని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఇందులో 2024-25కు సంబంధించి నిర్ధారణైన ఖర్చు రూ. 4,290.05 కోట్లని, ఇందులో ఇప్పటి వరకు రూ. 3,732.22 కోట్ల మేరకు కూటమి ప్రభుత్వం చెల్లింపులు చేయగా మరో రూ.557.83 కోట్లు చెల్లించాల్సి ఉందని మంత్రి వివరించారు. దీనికి అదనంగా రూ.2,168.16 కోట్ల బిల్లులు పరిశీలనలో ఉన్నాయని, వీటితో కలిపి కూటమి ప్రభుత్వ మొదటి 15 నెలల కాలంలోనే ఎన్టీఆర్ వైద్య సేవల ఖర్చు దాదాపు రూ.6,500 కోట్ల వరకు ఉంటుందని మంత్రి వివరించారు (గతంలో ఈ సేవలపై నెలవారీ ఖర్చు రూ.300 కోట్లకు పైగా ఉండగా, కూటమి హయాంలో రూ.400 కోట్లకు పైగా ఉంటుంది)

**గత ప్రభుత్వ బకాయిల చెల్లింపు**

కూటమి పాలనలో పెరిగిన ఉచిత వైద్య సేవలకు నెట్వర్క్ ఆసుపత్రులకు తగిన సమయంలో చెల్లింపులు చేయడంతో పాటు గత ప్రభుత్వం పెట్టిన రూ.2,221.60 కోట్ల బకాయిలను ఈ తమ ప్రభుత్వం చెల్లించిందని మంత్రి తెలిపారు. ఈ మేరకు పెట్టిన బకాయిల రాశి ద్వారా పేదల వైద్యం పట్ల గత ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో వెల్లడవుతోందని మంత్రి దుయ్యబట్టారు.

**దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి**

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల లబ్ధిదారుల సంఖ్య, వ్యయం కూటమి పాలనలో భారీగా వృద్ధి నమోదు చేసినా, ఉచిత వైద్య సేవల పథకం నిర్వీర్యమైందని కొందరు వ్యక్తులు, సంస్థలు దుష్ప్రచారాన్ని చేయడాన్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ పథకం ఆగిపోయిందని దుష్ప్రచారం చేసి, పేదల్ని సేవలకు దూరంగా ఉంచి తద్వారా కొందరు మరణిస్తే రాజకీయ లబ్ధి పొందాలని వారి కుట్ర అని మంత్రి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

**పెరిగిన నిఘా**

గత ప్రభుత్వ నిర్వాకాలతో ఉచిత వైద్య సేవల అమలులో అక్రమాలకు సంబంధించి పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వీటిని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం నిఘా పెంచిందని తెలుపుతూ అందుకు సంబంధించిన వివరాల్ని సభలో మంత్రి వెల్లడించారు. 2023-24లో అక్రమాలకు సంబంధించి గత ప్రభుత్వం 28 నెట్వర్క్ ఆసుపత్రులపై రూ. 7.68 కోట్ల మేరకు జరిమానాలు విధించి, అందులో కేవలం రూ.3.75 కోట్లు (49 శాతం) మాత్రమే వసూలు చేసిందని తెలిపారు. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం రూ. 22.74 కోట్ల మేరకు జరిమానాలు విధించి అందులో రూ.19.35 కోట్లు (85 శాతం) వసూలు చేసిందని, దీన్నిబట్టి అక్రమాల్ని అరికట్టే విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి వెల్లడవుతోందని మంత్రి సభలో వివరించారు.

**నూతన ఆరోగ్య బీమా పథకం**

హైబ్రిడ్ విధానంలో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే పథకాన్ని త్వరలో అమల్లోకి తెస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పేదరికంలో ఉన్న 1.43 కోట్ల కుటుంబాలు, పేదరిక రేఖపై ఉన్న 20 లక్షల కుటుంబాలకు రూ.2.50 లక్షల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బీమా కల్పిస్తామని మంత్రి అన్నారు. పేదరికంలో ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షలకు పైన రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఆరోగ్య సేవల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి వివరించారు. గుంటూరు జీజీహెచ్ కు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.18.77 కోట్ల బకాయిలను చెల్లించదని, మరో రూ.4.09 కోట్ల మేర చెల్లింపులు చేయాల్సి ఉందని మంత్రి తెలిపారు. క్యాన్సర్ సేవలకు సంబంధించి గుంటూరు జీజీహెచ్ను లెవల్-1 సెంటర్ గా తీర్చిదిద్దేందుకు ఆధునిక పెట్ సిటి స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. పూర్వ విద్యార్థుల సహాయంతో రూపుదిద్దుకుంటున్న నూతన ఎంసిహెచ్ బ్లాకు కోసం భారీ ఎత్తున పరికరాల్ని కొనుగోలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు.

## మంత్రి నారాయణ కామెంట్స్..

**శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో రాష్ట్రంలో మునిసిపాలిటీల్లో పారిశుద్ధ్యంపై సమాధానం ఇచ్చిన మంత్రి నారాయణ**



ఏపీ స్టేట్ బ్యూరో : ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా మున్సిపాలిటీల్లో పారిశుధ్యం పై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వం చెత్త పన్ను వేసిన 85 లక్షల టన్నుల చెత్తను తొలగించకుండా వదిలేసిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు 84 లక్షల టన్నులు పూర్తిగా తొలగించామన్నారు. అక్టోబర్ రెండు నాటికి మరో లక్ష టన్నుల చెత్త తొలగిస్తామన్నారు. 2019-24 మధ్య కాలంలో పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 50 కోట్లతో 21 వేల కిమీ డ్రైనేజ్ పూడిక తీసాం అని తెలిపారు. రాష్ట్రంలోని 6249 బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఇప్పటివరకూ 2000 గ్రీన్ స్పాట్ లుగా మార్చామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. ద్రవ వ్యర్థాల నిర్వహణకు 1957 ఎంఎల్ డీ కెపాసిటీతో ఎస్టీపీ అవసరం ఉందన్నారు. ప్రస్తుతం 533 ఎంఎల్డి కెపాసిటీ ఎస్టీపీలు ఉన్నాయి...మరో 1200 ఎంఎల్డి ఎస్టీపీ లు నిర్మాణ దశలో ఉన్నాయి అని ఆయన స్పష్టం చేశారు.

## రాయచోటి నియోజకవర్గం రైతులకు శుభవార్త

● ఫేజ్-1లో రూ.450 కోట్ల నిర్మాణ పనులు త్వరలో టెండర్ల ద్వారా ● రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లో 25 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు ● సీఎం చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి : రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని అసెంబ్లీ లో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారికి మంత్రి వినతి పత్రం అందజేశారు. లి25 వేల ఎకరాలకు సాగునీటి లాభంలో ఈ ఆయకట్టు నిర్మాణం పూర్తయితే రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లోని 25 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయని మంత్రి వివరించారు. లిఫ్టులో ప్రారంభం కానున్న రూ.450 కోట్ల నిర్మాణ పనులకు హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ ఫేజ్-1లో భాగంగా రూ.450 కోట్ల నిర్మాణ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు. లిఫ్ట్ హామీలో ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు.

## సుప్రసిద్ధ సాహితీవేత్త డాక్టర్ ..జి. వి.పూర్ణచందుకు బోయి భీమన్న స్మారక పురస్కారం

● భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బోయి భీమన్న 114వ జయంతి వేడుకలు
● ముఖ్యఅతిథిగా పాల్గొని పురస్కార ప్రదానం చేసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తన రచనల ద్వారా సమాజ రుగ్మతలను ఎత్తిచూపిన మహాకవి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ బోయి భీమన్న ప్రాతఃస్మరణీయులని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బోయి భీమన్న 114వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.... నేడు మనం మానవ హక్కులు, దళిత హక్కుల గురించి మాట్లాడుతున్నామని.. అయితే అస్పృశ్యత తీవ్రంగా ఉన్న రోజుల్లోనే వీటి గురించి బోయి భీమన్న ప్రస్తావించడం గొప్ప విషయం అని అన్నారు. ఆయన నిర్మొహమాటంగా జాతీయవాదని చెప్పారు. అనాడు ఎదురవుతున్న సమస్యలను, విద్యను అభ్యసించడానికి ఉన్న ఇబ్బందులను తెలుపుతూ "జానపదుల జాబులు" అనే రచన చేశారని చెప్పారు. కుల,మత, వర్ణ విభేదరహితమైన భారతజాతి ఆవిర్భావించాలనేదే తన ధ్యేయమని ప్రకటించిన భీమన్నది మహోన్నత వ్యక్తిత్వం అని, ఆయన మాట, బాట అందరికీ అనుసరణీయమని అన్నారు. ఆయన రచించిన "జయ జయ జయహే అంబేడ్కర్" గీతం దళితులకు జాతీయ గీతంగా మారిందన్నారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ఆరు పర్యాయాలు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన, "తెలుగే ప్రాచీనం","తెలుగు కోసం" వంటి పరిశోధన గ్రంథాలతో పాటు సాహిత్య, వైజ్ఞానిక రచనలు, 150 కి పైగా రచనలు చేసిన డాక్టర్ జీవీ పూర్ణచందుకు బోయి భీమన్న పురస్కారం ఇవ్వడం భీమన్న గారికి సరైన నివాళి అని చెప్పారు. భీమన్న వ్యక్తిత్వాన్ని, జీవన గమనాన్ని ఆకళింపు చేసుకొని ఆయన సతీమణి బోయి హైమావతి "పాలేరు నుంచి పద్మశ్రీ వరకు" అనే రచన చేశారని చెప్పారు. సమాజ హితానికి కృషిచేసిన వ్యక్తుల వైశిష్ట్యాన్ని తెలిపే కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్. మల్లికార్జునరావును అభినందించారు.

**చెరుకుపల్లి లో గండపెండెరం**

బోయి భీమన్న సతీమణి సుప్రసిద్ధ రచయిత్రి బోయి హైమావతి మాట్లాడుతూ... భీమన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పగటి వీదిలో వెలుగులో భీమన్నకు నాటి గుంటూరు జిల్లా (ప్రస్తుత బాపట్ల జిల్లా) చెరుకుపల్లిలో గండపెండెరం తొడిగారని చెప్పారు. నాటి సభ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగిందని గుర్తు చేసుకున్నారు. వైద్యులు, శతాధిక గ్రంథకర్త డాక్టర్ జీవి పూర్ణ చంద్ ను ఈ పురస్కారానికి ఎంపిక చేయటం సముచితమన్నారు. పురస్కార గ్రహీత జీవి పూర్ణచందు మాట్లాడుతూ... మానవత్వమే భీమన్న గారి తాత్వికత మంత్రమని చెప్పారు. కులాల అడ్డుగోడలను తొలగించడానికి కులాంతర వివాహాన్ని ఒక పరిష్కారంగా భీమన్న సూచించారని తెలిపారు. అవార్డుకు తన పేరు సూచించినందుకు భీమన్న సతీమణి హైమావతికి కృతజ్ఞతలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. చిన్నతనంలో అనేక అవమానాలు అనుభవించాను, భవనం కూలి తీవ్ర గాయాలై కాలు విరిగి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉన్న స్థితిలో బోయి భీమన్న గారి "పాలేరు" నాటకం స్ఫూర్తి నింపిందని చెప్పారు. "బానిసత్వం బాపు మమ్మా", "ధరతభూమికి భాగ్యము తేరా"వంటి భీమన్న గీతాలు స్ఫూర్తి మంత్రాలని అన్నారు. రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ వి. గంగులయ్య మాట్లాడుతూ... భీమన్న సామాజిక స్పృహ ప్రశంసనీయమని చెప్పారు. "గుడిసెలు కాలిపోతున్నాయి" రచన ద్వారా ఆయన సమాజాన్ని తట్టి లేపారని అన్నారు.అనంతరం మంత్రి కందుల దుర్గేష్ జీవి పూర్ణ చందు ను దుశ్శాలువా తో సత్కరించి,రెండు లక్షల రూపాయల నగదు పురస్కారం అందజేశారు. డాక్టర్ జి వి పూర్ణ చందు రచించిన భువనవిజయం పుస్తకాన్ని ఆవిష్కరించి, బహుమతిగా స్వీకరించారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు చిత్రించిన "అఖండ తాండవం" చిత్రరూపును(పెయింటింగ్) మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, డిఆర్ఓ లక్ష్మీ నరసింహం,సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జానపద కళలు %ఒ% సృజనాత్మక అకాడమీ చైర్మన్ వి. గంగులయ్య, బోయి భీమన్న సతీమణి హైమావతి, పురస్కార గ్రహీత డాక్టర్ జి వి పూర్ణచందు, బోయి భీమన్న కుటుంబ సభ్యులు, భాషా సాంస్కృతిక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సూర్యలంక బీచ్ ఫెస్టివల్, ప్రపంచ పర్యాటక దినోత్సవ ప్రచారానికి ఫ్లాష్ మాబ్స్ నిర్వహణ

● టూరిజం అండ్ సస్టెయినబుల్ ట్రాన్స్ ఫార్మేషన్ థీమ్ తో ఏపీలోని వివిధ ప్రాంతాల్లో సెప్టెంబర్ 20 నుండి 25 వరకు ఫ్లాష్ మాబ్స్ ● వివిధ మాధ్యమాల ద్వారా యూనివర్సిటీలకు ఆహ్వానం పలుకుతోన్న ఏపీటీడీసీ ఫ్లాష్ మాబ్ లో పాల్గొన్న వారికి సెప్టెంబర్ 27న వరల్డ్ టూరిజం డే సందర్భంగా ● సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సన్మానం ● యువతలో ఉత్సాహం కలిగించడంతో పాటు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ● ప్రదర్శించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు ఫ్లాష్ మాబ్స్ ఏర్పాటు చేస్తున్న ఏపీటీడీసీ ● యువత ప్రతిభను ప్రదర్శించేందుకు సరైన వేదికగా నిలవనున్న ఫ్లాష్ మాబ్స్ ఇప్పటికే ధృవీకరించిన ఎస్ఆర్ఎం, కేఎల్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాలు

అమరావతి: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 26,27,28 తేదీల్లో బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ లో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు విస్తృత ప్రచారం కల్పించేందుకు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో వివిధ ప్రదేశాల్లో ఫ్లాష్ మాబ్స్ నిర్వహించేందుకు ఏపీటీడీసీ సన్నద్ధమైంది. టూరిజం అండ్ సస్టెయినబుల్ ట్రాన్స్ ఫార్మేషన్ థీమ్ తో పర్యాటకానికి ప్రచారంతో పాటు యువత ప్రతిభను ప్రదర్శించే వేదికగానూ ఈ ఫ్లాష్ మాబ్స్ నిలవనున్నాయి.సూర్యలంకతో పాటు విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, హైదరాబాద్ లలో జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో ఫ్లాష్ మాబ్స్ నిర్వహించి యువతలో ఉత్సాహం కలిగించడంతో పాటు రాష్ట్ర సాంస్కృతిక వైభవం, బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రదర్శించనున్నామని ఏపీటీడీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే ఎస్ఆర్ఎం, కేఎల్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలు ఫ్లాష్ మాబ్ లకు ధృవీకరించినట్లు స్పష్టం చేసింది. మరికొన్ని యూనివర్సిటీలు తమ ఆసక్తిని ప్రదర్శించాయని, ధృవీకరించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా ఏపీటీడీసీ పేర్కొంది. ఫ్లాష్ మాబ్స్ లో పాల్గొన్న విద్యార్థులను సెప్టెంబర్ 27న వరల్డ్ టూరిజం డే రోజున సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సత్కరించనున్నామన్నారు. సందర్శకులను మాత్రమే కాకుండా బీచ్ ఫెస్టివల్ కు సందర్శకులకు వాటర్ స్పోర్ట్స్, బీచ్ సైడ్ గేమ్స్, హౌస్ బోట్ రైడ్స్, జీపియస్ తోటల సందర్శన, స్థానిక సీ ఫుడ్ వంటకాలు, బ్యాక్ వాటర్ ఎక్స్ ప్లోరేషన్స్ తో పాటు ఆహ్లాదకరమైన అనుభవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెలబ్రిటీల కచేరీలు, తాతీకల్పు రుచి తదితర కార్యకలాపాల ద్వారా విభిన్న అనుభవాలను అందిస్తామని ఏపీటీడీసీ వెల్లడించింది. ఫ్లాష్ మాబ్లలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న విశ్వవిద్యాలయాలు నిర్వాహకులు pr.communication2023@gmail.com కు తమ వివరాలు పంపించాలని ఏపీటీడీసీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ వేడుకకు ఏపీ, తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుండి సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశముందని అంచనా వేసింది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా యువత ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్రంలో సుస్థిర పర్యాటకాభివృద్ధితో పాటు స్థానిక సమాజాలను బలోపేతం చేస్తాయని ఏపీటీడీసీ పేర్కొంది. మరిన్ని అప్ డేట్స్ కోసం ఇన్ స్టాగ్రామ్ లోని ఏ andhrapradeshtourism ను ఫాలో అవ్వాలని సూచించింది. రిజార్ చేసిన వారు:పీఆర్ఓ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలు.




## నేషనల్ జూడో చాంపియన్షిప్ పోస్టర్ ఆవిష్కరణ

● తెలంగాణలో జూడోకు ఎంతో ఆదరణ ఉంది
● క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ క్రీడా శాఖ అందిస్తున్న ప్రోత్సాహక విధానాలతో అనేక జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించడానికి అనేక జాతీయ ఫెడరేషన్లు ముందుకు వస్తున్నాయని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నవంబరు 3తేదీ నుండి 7తేదీ వరకు కే వి బి ఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబోయే సబ్ జూనియర్ నేషనల్ జూడో చాంపియన్ షిప్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్ 2025 పోస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలతో అనేక జాతీయ క్రీడా ఫెడరేషన్లు పలు జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించడానికి హైదరాబాదును వేదికగా ఎంచుకుంటున్నారని అన్నారు. ఒలంపిక్ క్రీడా ఆయన జూడో కు తెలంగాణలో ఎంతో ఆదరణ ఉందని జూడో పోటీలు నిర్వహించడం వల్ల జిల్లాల క్రీడాకారులకు ప్రోత్సాహం వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జితేందర్ రెడ్డి శివసేనారెడ్డి తోపాటు స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోని బాలాదేవి తెలంగాణ జూడో అసోసియేషన్ చైర్మన్, మరియు తెలంగాణ సహకార ఫెడరేషన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జూడో అసోసియేషన్ అధ్యక్షులు బి కైలాస్ యాదవ్ ఉపాధ్యక్షుడు జి రమాదేవి జి రామ్ లక్ష్మణ్ కోశాధికారి రవీందర్ టెక్నికల్ కమిటీ చైర్మన్ సిహెచ్ రాము సభ్యులు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో లంచగొండులపై కఠినచర్యలు

● ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారులు సస్పెన్షన్ ● 10 వేలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తొలగింపు ● 30 వేలు డిమాండ్ అంశంపై తక్షణ నివేదికకు ఆదేశం ● లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేయండి ● డబ్బుల కోసం పేదలను వేధిస్తే 24 గంటల్లో క్రిమినల్ కేసుల నమోదు ● ఇండ్ల కోసం ఇచ్చిన నిధులను పాతబాకీకి జమ చేసే బ్యాంకులపై చర్యలు ● కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులపై సుదీర్ఘంగా సమీక్షించిన● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు, సందేహాలకోసం గత వారం హౌసింగ్ కార్పొరేషన్ లో ప్రారంభించిన కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి పి గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ( సిజిజి ) ఎడిజి సంగ్రామ్ సింగ్ పాటిల్ తోకలిసి మంత్రిగారు సుదీర్ఘంగా సమీక్షించారు. ఏ ఏ అంశాలపై కాల్ సెంటర్ కు ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులను అడిగి తెలుసుకొని తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం పోలుమళ్ల గ్రామంలో కొంద లింగయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేల డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సత్తెయ్యను, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శీనమ్మ అనే లబ్ధిదారురాలి నుంచి 30 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామ పంచాయతీ సెక్రటరీ డిమాండ్ చేశారని ఫిర్యాదురాగా విచారణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుని పాత్ర ఉందని తేలింది. దీంతో ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి 24గంటల్లో నివేదిక ఇవ్వాలని మంత్రిగారు ఆదేశించారు. కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులపై మంత్రిగారు పై విధంగా స్పందించారు. ఆదిలాబాద్ ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరుకాని నలుగురికి వారి ఖాతాలో నిధులు జమచేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేసి ఈసంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నామని, అయితే కొన్ని బ్యాంకులు ఈ నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమచేసి పాత బకాయి కింద జమ చేసుకుంటున్నాయని, ఇటువంటి చర్యలను సహించేదిలేదని, సదరు బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనిపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని హౌసింగ్ ఎండీని ఆదేశించారు. ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించి దసరా పండగలోపు చెల్లింపులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ నెంబర్ గాని, పేరుగాని తప్పు ఉంటే గ్రామ కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలన్నారు. త్వరలో లబ్ధిదారుడే స్వయంగా ఈ దిద్దుబాటు చేసుకొనేలా యాప్ ను తయారుచేశామని, ఒకటి రెండు రోజుల్లో ఇది అందుబాటులోకి వస్తుందన్నారు. సాంకేతికపరంగా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బు వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులను తక్షణం ఆయా జిల్లా కలెక్టర్ , ఎస్పీకి పంపడంతోపాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తెలిపారు.

## తుమ్మిడి హట్టి బ్యారేజీపై హరీష్ ఆరోపణల్లో వస్తవం లేదు

**నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి 35 వేల కోట్లు,నీళ్లలోకి 4.47 లక్షల ఆయకట్టు అంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. తుమ్మిడి హట్టి దగ్గర బ్యారేజ్ నిర్మించాలని,చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం పనులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమే నన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే హరీష్ రావు చెబుతున్నట్లుగా 35 వేల కోట్లతో తమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణం,4.47 లక్షల ఆయకట్టుకు సాగు నీరు అని చెబుతున్నదాంట్లో అణువంత నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.అది పూర్తిగా నిరాధారపూరితమైనదని,ఆయన మాటలు సత్యదూరమైనవని, ఆయన మాటలు పూర్తి అబద్ధాలు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన అంచనాల ప్రక్రియనే మొదలు పెట్టలేదని,అటువంటప్పుడు హరీష్ రావు ఆవి అంచనాలు ఎలా నిర్ధారణ చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అన్నింటికీ అతి తెలివి తేటలు వినియోగించ కూడదని,ఇటువంటి అతితెలివి తేటలతో ప్రజా క్షేత్రంలో అభాసు పాలవుతారని హరీష్ రావు కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. సత్యదూరమైన అంటువంటి ప్రకటనలు హరీష్ రావు అతితెలివి తేటలను ప్రతిబింబిస్తున్నాయన్నారు.

# కిం కర్తవ్యం ?

సౌదీ అరేబియా, పాకిస్తాన్ దేశాలు తాజాగా కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం దక్షిణాసియా రాజకీయ పరిస్థితులను కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ పరిణామం విశేష చర్చకు దారి తీస్తోంది. ముఖ్యంగా భారత్ దృష్టిలో ఇది ఒక సున్నితమైన అంశం. ఎందుకంటే కొన్ని నెలల క్రితం పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండిస్తూ భారత పక్షాన నిలిచింది. అప్పుడు న్యూఢిల్లీ మరియు రియాద్ మధ్య బంధం మరింత బలపడుతుందని అనిపించింది. అయితే ఇప్పుడు పాకిస్తాన్‌తో రక్షణ సంబంధాలను విస్తరించడం అనేది భారత్ ముందుకు జాగ్రత్తగా నడవాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. పాకిస్తాన్‌తో సౌదీకి సుదీర్ఘ చరిత్ర ఉంది. సైనిక సహకారం, ఆర్థిక సహాయాలు, వలస కార్మికుల బంధయివన్నీ రెండు దేశాలను దగ్గరగా ఉంచాయి. పాకిస్తాన్ ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పుడు సౌదీ బిలియన్ల డాలర్ల రుణ మాఫీలు, చమురు రాయితీలు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. రక్షణ రంగంలో కూడా సౌదీకి పాకిస్తాన్ సైనికులపై ఆధారపడే పరిస్థితి ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇప్పుడు ఈ కొత్త ఒప్పందం ఆ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తోంది. భారత్ దృష్టిలో ఇది కేవలం ఒక ద్వైపాక్షిక ఒప్పందం మాత్రమే కాదు. పాకిస్తాన్ తరచూ భారత భద్రతకు ముప్పుగా మారుతున్న పరిస్థితుల్లో, ఆ దేశానికి సౌదీ నుంచి వచ్చే సహకారం పరోక్షంగా మనపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సౌదీ పక్షాన నిలిచి పాహల్గామ్ దాడిని ఖండించడం, ఉగ్రవాదంపై సున్నితమైన వైఖరి ప్రదర్శించడం అనేది భారత్‌కు విశ్వాసం కలిగించినా, రక్షణ ఒప్పందం ద్వారా పాకిస్తాన్‌ను బలపరచడం వేరే సందేశాన్ని ఇస్తోంది. భారత్%–%సౌదీ సంబంధాలు ఇటీవలి కాలంలో బలపడుతున్నాయి. చమురు దిగుమతులు, పెట్టుబడులు, వలస కార్మికుల రక్షణ వంటి అంశాల్లో రెండు దేశాలు సన్నిహితంగా పని చేస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ గల్ఫ్ దేశాలతో వ్యూహాత్మకంగా బలమైన బంధాలను ఏర్పరచుకుంది. ఈ నేపథ్యంలో రియాద్%–%ఇస్లామాబాద్ ఒప్పందం భారత్‌కు కొంత అసౌకర్యాన్ని కలిగించగలదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ పరిణామాన్ని ప్రతికూల కోణంలో మాత్రమే చూడటం తగదు. సౌదీ ఒక ఇస్లామిక్ ప్రపంచ నాయకత్వం వహించే దేశంగా, అనేక ముస్లిం దేశాలతో సంబంధాలు కలిగి ఉండటం సహజం. కాబట్టి పాకిస్తాన్‌తో సహకారం సౌదీకి తప్పనిసరి వ్యూహం. భారత్ తన దౌత్యాన్ని మరింత సమతుల్యంగా మలచుకొని, సౌదీతో ఉన్న సంబంధాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. రియాద్ మనకు ఇచ్చే నమ్మకాన్ని దృఢపరచుకోవడం, ఒకేసారి పాకిస్తాన్‌తో వారి అనుబంధం మనపై ప్రతికూల ప్రభావం చూపకుండా చూసుకోవడం అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరించాలి. సౌదీకి భారత్ అందించే మార్కెట్, పెట్టుబడి అవకాశాలు, సాంకేతిక సహకారం, రక్షణ రంగంలో పరస్పర మద్దతు ఇవన్నీ భవిష్యత్‌లో దౌత్య సమతుల్యతను కాపాడేందుకు ఉపయోగపడతాయి. అలాగే ఉగ్రవాదంపై భారత్ తీసుకున్న దృఢమైన వైఖరిని అంతర్జాతీయ వేదికలపై సౌదీ కూడా బలపరచేలా దౌత్యపరమైన కసరత్తులు చేయాలి. స్నేహపూర్వక బంధం కొనసాగుతూనే, వ్యూహాత్మక జాగ్రత్తలు తీసుకుంటే ఈ పరిణామం భారత్‌కు పెద్ద ముప్పుగా మారదు. సౌదీ అరేబియా, పాకిస్తాన్ మధ్య ఉన్న సంబంధాలు కేవలం నేటి ఒప్పందంతో మొదలైనవి కావు. వీటి వేర్లు దశాబ్దాల కిందటినుంచే బలపడుతూ వచ్చాయి. ఇస్లామిక్ విశ్వంలో పాకిస్తాన్ ఒక ప్రధాన దేశంగా ఎదగడం, సౌదీ అరేబియాకు మక్కా, మదీనా వంటి పవిత్ర ప్రదేశాలు కలిగి ఉండటం రెండు దేశాలను ఒక ప్రత్యేకమైన బంధంతో కలిపాయి. పాకిస్తాన్ ఆవిర్భవించిన తర్వాత నుంచే ఈ సంబంధాలు సాన్నిహిత్యం దిశగా సాగాయి. పాకిస్తాన్ నాయకులు సౌదీని ఒక వ్యూహాత్మక మిత్రుడిగా చూసారు, అదే సమయంలో సౌదీ పాలకులు పాకిస్తాన్‌ను తమ సైనిక శక్తిలో భాగస్వామిగా భావించారు. 1970, 1980లలో సౌదీ–పాకిస్తాన్ సంబంధాలు మరింత బలపడాయి. ఆ సమయంలో సోవియట్ యూనియన్ ఆఫ్ఘనిస్తాన్‌లోకి దండయాత్ర చేసినప్పుడు, అమెరికా, సౌదీ, పాకిస్తాన్ మూడు దేశాలు కలిసి ముజాహిదీన్ బలగాలకు సహకరించాయి. ఆ సహకారం పాకిస్తాన్%–%సౌదీ బంధానికి ఒక చారిత్రక మలుపు తీసుకొచ్చింది. సౌదీ నుంచి వచ్చిన నిధులు, పాకిస్తాన్ సైన్యం, గూఢచార సంస్థల శిక్షణ ఇవి ఆఫ్ఘనిస్తాన్‌లో యుద్ధాన్ని మలుపు తిప్పాయి. ఆర్థిక రంగంలో కూడా సౌదీ పాకిస్తాన్‌కు ఒక ప్రధాన ఆదారంగా నిలిచింది. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఎన్నోసార్లు సంక్షోభంలోకి వెళ్లినప్పుడు, సౌదీ మద్దతు రుణాలు, చమురు రాయితీలు, ఆర్థిక సాయాల రూపంలో అందించింది. పాకిస్తాన్ కార్మికులు సౌదీ భూభాగంలో మిలియన్ల సంఖ్యలో పనిచేస్తూ, వారి రమ్మత్తుల రూపంలో పాకిస్తాన్ ఆర్థికానికి ఊపిరి పోశారు. ఈ వలస కార్మికుల బంధం రెండు దేశాలను ఒకరికొకరు మరింత దగ్గరగా ఉంచింది. సైనిక రంగంలో సౌదీ పాకిస్తాన్‌పై చూపిన విశ్వాసం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అనేక దశాబ్దాలుగా పాకిస్తాన్ సైనిక అధికారులు సౌదీ సైన్యానికి శిక్షణ ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పాకిస్తాన్ సైన్యం నేరుగా సౌదీ భూభాగంలో భద్రతా విధుల్లో పాల్గొంది. ఇరాన్ విప్లవం తర్వాత, మధ్యప్రాచ్యంలో ఏర్పడిన కొత్త పరిస్థితుల్లో, సౌదీ పాకిస్తాన్ సైనిక శక్తిని ఒక రక్షణ వలయంగా ఉపయోగించింది. ఇరువురు దేశాల మతపరమైన బంధం కూడా గమనించదగ్గది. ఇస్లామిక్ ఉమ్మా అనే ఆలోచనలో సౌదీ అరేబియా ముస్లిం ప్రపంచానికి నాయకత్వం వహిస్తుందని భావిస్తారు. పాకిస్తాన్, ఒక అణ్వా యుధ దేశంగా, ఈ నాయకత్వానికి సైనిక బలాన్ని దిచే మిత్రుడిగా ఉంటోంది. ఇది రెండు దేశాలను ఒక ఆధ్యాత్మిక%–వ్యూహాత్మక బంధంతో అనుసంధానించి ంది. క్రమంగా, ఈ సంబంధాలు విస్తరించి, వ్యూహాత్మక భాగస్వామ్యాల రూపంలో నిలిచాయి. పాకిస్తాన్‌లో సౌదీ పెట్టుబడులు పెరిగాయి. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల్లోనూ సహకారం కనపడింది. ఒకవైపు పాకిస్తాన్ రాజకీయ సంక్షోభాల్లో చిక్కుకున్నా, సౌదీ ఎల్లప్పుడూ ఒక మద్దతుదారుడిగా కనిపించింది.

ఈ చారిత్రక నేపథ్యం కారణంగానే, నేటి రక్షణ ఒప్పందం అనేది ఒక సహజమైన పరిణామంగా చూడవచ్చు. గతంలో ఉన్న విశ్వాసం, మతపరమైన అనుబంధం, ఆర్థిక, సైనిక సహకారయివి కలిసే ఇప్పుడు మరింత బలమైన ఒప్పందానికి దారితీశాయి. కానీ ఇదే బంధం భారత్‌కు ఒక సవాలు కూడా. ఎందుకంటే పాకిస్తాన్ సైనిక శక్తి పెరిగితే అది మన భద్రతపె ప్రభావం చూపక తప్పదు. ఈ చరిత్రను దృష్టిలో ఉంచుకుంటే, భారత్ సౌదీ–పాకిస్తాన్ బంధాన్ని చిన్నచూపు చూడకూడదు. పాత అనుబంధాలు ఎంత బలంగా ఉన్నాయో గుర్తుంచుకొని, మన దౌత్యం లో మరిం త జాగ్రత్తలు తీసుకోవాలి. సౌదీతో మనకున్న ప్రత్యేకమైన ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను విస్తరించడమే మనకు భద్రతా గోడగా నిలుస్తుంది.

సౌదీ%–%పాకిస్తాన్ రక్షణ ఒప్పందం నేపథ్యంలో భారత్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. పాకిస్తాన్‌కు లభించే సైనిక మద్దతు మన భద్రతపై పరోక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి మొదటగా భారత్ సౌదీతో తన ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలి. చమురు దిగుమతులు, పెట్టుబడులు, వాణిజ్య మార్కెట్‌ఇవి మన బలంగా వినియోగించుకోవాలి. రెండవది, రక్షణ రంగంలో సౌదీతో ప్రత్యక్ష సహకారం పెంచి, సంయుక్త వ్యూహాలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి. మూడవది, అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న దృఢమైన వైఖరికి సౌదీ మద్దతు కొనసాగించేలా దౌత్యపరమైన కసరత్తు చేయాలి. భారత్ సౌదీని కేవలం ఒక వాణిజ్య భాగస్వామిగా కాకుండా, వ్యూహాత్మక మిత్రుడిగా ఆకర్షించాలి. సాంకేతికత, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య రంగాల్లో భాగస్వామ్యం విస్తరించడం ద్వారా, రియాద్‌కు భారత్‌తో బంధం పాకిస్తాన్ కంటే మరింత లాభదాయకంగా ఉంటుందని నిరూపించాలి. ఇదే సౌదీని మన పక్షాన నిలబడేలా చేసే మార్గం. సౌదీ%–%పాకిస్తాన్ ఒప్పందం భారత్‌కు ఒక హెచ్చరిక. నిర్లక్ష్యం చేస్తే అది మన భద్రతా ప్రయోజనాలను దెబ్బతీసే అవకాశం ఉంది. కానీ జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే ఇది మనకు ఒక అవకాశం కూడా. సౌదీతో బంధాన్ని విస్తరించుకోవడం, పాకిస్తాన్ ప్రభావాన్ని తగ్గించడం, ఉగ్రవాదంపై మద్దతు పొందడంబీఇవన్నీ భారత్ చేపట్టాల్సిన ప్రధాన చర్యలు. ఇలా చేస్తే మన భద్రతా వలయం బలపడటమే కాకుండా, గల్ఫ్ ప్రాంతంలో భారత్ మరింత ప్రభావవంతమైన శక్తిగా నిలుస్తుంది.

# ఉత్తర కొరియాలో కిమ్ ఆధ్వర్యంలో డ్రోన్ పరీక్షలు

**తేజస్వి**
**హైదరాబాద్**



ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జాంగ్ ఉన్ ఒక దాడి డ్రోన్ పరీక్షను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగాన్ని మరింతగా విస్తరించాలని ఆదేశించారు. రాష్ట్ర మీడియా ప్రకారం, పరీక్షలో డ్రోన్ లక్ష్యాన్ని విజయవంతంగా ధ్వంసం చేసింది. "కుమ్సాంగ్ సిరీస్ టాక్టికల్ అటాక్ డ్రోన్లు" యుద్ధ సామర్థ్యాన్ని ఈ పరీక్ష నిరూపించాయని అధికారులు తెలిపారు. కిమ్ డ్రోన్లను సాయుధ బలగాల ఆధునికీకరణలో కీలక ఆస్తిగా అభివర్ణించారు.
అదే సమయంలో, కృత్రిమ మేధస్సు సాంకేతికత అభివృద్ధిని వేగవంతం చేయాలని, డ్రోన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించాలని ఆయన ఆదేశించారు. దక్షిణ కొరియాలోని "కొరియా ఇనిస్టిట్యూట్ ఫర్ నేషనల్ యూనిఫికేషన్" నిపుణుడు హాంగ్ మిన్ అభిప్రాయం ప్రకారం, డ్రోన్లు తక్కువ ఖర్చుతో అధిక ప్రభావం చూపగలవని, ఖచ్చితత్వం, దాడి శక్తి, భారీ ఉత్పత్తి సామర్థ్యం వల్ల ప్రాంతీయ భద్రతా సవాళ్లు పెరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు.

**తాలిబాన్ నిబంధనలు: మహిళల పుస్తకాలపై నిషేధం:**



ఆఫ్ఘనిస్తాన్లో తాలిబాన్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పెద్ద మార్పులు చేస్తోంది. ఈ క్రమంలో మహిళలు రచించిన పుస్తకాలను విశ్వవిద్యాలయ లైబ్రరీల నుంచి తొలగించింది. దీంతో అవి ఇకపై బోధనలో భాగం కావు. మొత్తం 680 పుస్తకాలు "షరియా మరియు తాలిబాన్ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయి" అని చెప్పి నిషేధించారు. వీటిలో మహిళలు రాసిన 140 పుస్తకాలు ఉన్నాయి. ఉదాహరణకు "సేఫ్టీ ఇన్ ది కెమికల్ లాబొరేటరీ" వంటి పుస్తకాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఇక 18 అంశాలను కూడా విశ్వవిద్యాలయ పాఠ్యాంశాల నుంచి తొలగించారు. వాటిలో "జెండర్ అండ్ డెవలప్మెంట్", "ది రోల్ ఆఫ్ ఉమెన్ ఇన్ కమ్యూనికేషన్", "ఉమెన్స్ సోషియాలజీ" వంటి మహిళలకు సంబంధించిన కోర్సులు ఉన్నాయి. తాలిబాన్ పాలనలో మహిళలు ఆరో తరగతి దాటి చదువుకునే అవకాశాన్ని కోల్పోయారు. 2024 చివర్లో మిడ్వైఫరీ కోర్సులు కూడా రద్దు చేయడంతో పరిస్థితి మరింత కఠినమైంది.
తాలిబాన్ మంత్రిత్వశాఖ అధికారి జియౌర్ రెహ్మాన్ ఆర్యూబి ప్రకటన ప్రకారం, ఈ నిర్ణయాలు మత పండితులు, నిపుణుల సిఫార్సుల మేరకు తీసుకున్నవని తెలిపారు. ఇక మరోవైపు, ఇంటర్నెట్ వినియోగంపై కూడా తాలిబాన్ ఆంక్షలు విధించింది. సుప్రీం లీడర్ హిబతుల్లా అఖుంజాదా ఆదేశాల మేరకు పలు ప్రావిన్సుల్లో ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్లు కత్తిరించారు. దీంతో రెండు రోజులుగా వేగవంతమైన ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడంతో వేలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఈ చర్యను "అనైతికతకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమం"గా వివరించారు.

**ట్రంప్ –స్టార్ మర్ భేటీ:**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇటీవల చేకర్స్లో జాయింట్ ప్రెస్ బ్రీఫింగ్ లో మాట్లాడారు. "అమెరికా – బ్రిటన్ చరిత్రలో చాలా కాలం నుండే ఏ రెండు దేశాల కంటే కూడా ఎక్కువ కాలం పని కలిసి పని చేసిన దేశాలు,. ఈ రెండు దేశాలు ఎల్లప్పుడూ మిత్రులుగా ఉంటాయి"అని ట్రంప్ వ్యాఖ్యానించారు.
ట్రంప్ తన విజిట్ ని "మరిచిపోలేనిది"గా పేర్కొని, ఈ సమయంలో అందించిన ఆతిథ్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కింగ్ చార్లెస్ %×××% మరియు క్వీన్ కమిల్లా "అత్యద్భుత వ్యక్తులు" అని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ తన అధ్యక్షత కాలంలో యుకె తన ప్రధాన వాణిజ్య భాగస్వామి అని, కొద్దిగా యుకె కు మంచికైనా ఒప్పందం జరిగిందని హాస్యంగా పేర్కొన్నారు. ప్రత్యుత్తరంగా, స్టార్మర్ చెప్పారు, ఇది రెండు దేశాల మంచికి జరిగిన ఒప్పందం అన్నారు. స్టార్మర్ వ్యాఖ్యల ప్రకారం, అమెరికా–బ్రిటన్ మధ్య చారిత్రక బంధాలు బలంగా ఉ న్నాయని, రెండు దేశాలు ఈ శతాబ్దాన్ని కలిసి నిర్వచించడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఉన్నాము."

**అమెరికాలో పోలీసుల కాల్పుల్లో తెలంగాణా యువకుడి మృతి :**

అమెరికాలో తెలంగాణకు చెందిన 29 ఏళ్ల వ్యక్తి పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. కాలిఫోర్నియాలో ఈ ఘటన జరిగింది. సెప్టెంబర్ 3వ తేదీన తన రూమ్మేట్తో జరిగిన గొడవ తర్వాత పోలీసులు అతడిని కాల్చి చంపారని సమాచారం. మృతుడిని తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహ్మద్ నిజాముద్దీన్ గా గుర్తించారు. ఈ



ఘటనపై శాంతాక్లారా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.
నిజాముద్దీన్ ఉన్నత విద్య కోసం 2016లో అమెరికా వెళ్లారని అతని కుటుంబం తెలిపింది. ఫ్లోరిడా కళాశాల నుండి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, అతను ఒక కంపెనీలో సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్గా పనిచేసు ్తన్నాడు. ఆ తరువాత, పదోన్నతి పొందిన అతను కాలిఫోర్నియా కు వెళ్లాడు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం శాంతాక్లారా పోలీసులకు ఇరుగుపొరుగు వారి నుంచి డిస్టర్బెన్స్ కాల్ వచ్చింది. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులకు ఓ ఇంట్లో గొడవ జరుగుతున్న శబ్దాలు వినిపించాయి. పోలీసులు తలుపులు బద్దలు కొట్టుకొని లోపలికి వెళ్ళి చూడగా నిజాముద్దీన్, మరో రూమ్ మెట్ తో గొడవ పడుతున్నాడు. రూమ్ మెట్ పై నిజాముద్దీన్ కత్తితో దాడి చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. పోలీసులు వద్దని వారించిన వినకపోవడంతో నిజాముద్దీన్ పై కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు. కత్తిపోట్లకు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.

**బంగ్లాదేశ్లో అమెరికా సైనికుల గుప్త పర్యటన:**



బంగ్లాదేశ్లో సంయుక్త సైనిక వ్యాయామాల కోసం అమెరికా సైన్యం మరియు వైమానిక విభాగానికి చెందిన సుమారు 120 మంది అధికారులు వెళ్ళారు. సెప్టెంబర్ 10న ఈ బృందం ఢాకా నుంచి చిట్టగాంగ్కు యూఎస్–బంగ్లాదేశ్ ఎయిర్లైన్స్ విమానంలో వచ్చి, రాడిసన్ బ్లూ హోటల్లో బస పెట్టారు. హోటల్లో 85 గదులు బుక్ చేయబడినప్పటికీ, సైనికుల పేర్లు అతిథుల రిజిస్టర్లో నమోదు కాలేదని తెలుస్తోంది. ఈ పర్యటన సెప్టెంబర్ 20న ముగియనుంది.
ఆగస్టు 31న, ఢాకా వెస్టిన్ హోటల్లో 50 ఏళ్ల అమెరికన్ స్పెషల్ ఫోర్సెస్ అధికారి టెరెన్స్ ఆర్వెల్ జాక్సన్ మృతదేహం అనుమానాస్పద పరిస్థితుల్లో కనుగొనబడింది. పోలీసులు తెలిపారు, ఆయన ఏప్రిల్లో బంగ్లాదేశ్కు వచ్చినట్లు. ఇప్పటివరకు, అమెరికా లేదా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ ఘటనపై అధికారిక ప్రకటన ఇవ్వలేదు. ఈ సంఘటన చుట్టూ రహస్యత్వం అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.

**లీసా కుక్ ను తొలగించేందుకు సుప్రీమ్ కోర్ట్ కి వెళ్ళిన ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లీసా కుక్ ను ఉద్యోగం నుండి తొలగించడానికి సుప్రీంకోర్టులో అత్యవసర అభ్యర్థన సమర్పించారు. ట్రంప్, స్వతంత్ర ఏజెన్సీల నాయకులను తొలగించే ప్రయత్నాలను తన అధికారాన్ని విస్తరించేందుకు ఉ పయోగిస్తున్నారు. ట్రంప్ వాదన ప్రకారం, కుక్ 2022లో ఫెడరల్ రిజర్వ్ లో చేరేముందు లోన్ డాక్యుమెంట్లలో మోసపూరిత సమాచారం పొందించడం వల్ల ఈ మార్ట్ గేజ్ ఫ్రాడ్ లో నిందితురాలిగా ఉంటారని చెప్పారు. అయితే, ఇప్పటివరకు ఆమెపై ఎలాంటి నేర కేసులు నమోదు కాలేదని కూడా వెల్లడించారు.
కుక్ తన తొలగింపును సవాలు చేస్తూ కోర్టులో కేసు దాఖలు చేశారు. అయితే, అమెరికా అప్పీల్ కోర్టు 2%–%1 తీర్పులో ఆమె తొలగింపును ఆపింది. జడ్జి గ్రెగరీ క్యాట్సాస్ వాదన ప్రకారం, 1913లో ఫెడరల్ రిజర్వ్ చట్టం ప్రకారం, ప్రతి గవర్నర్ 14 సంవత్సరాల పదవీహక్కు కలిగి ఉంటారు మరియు అధ్యక్షుడు "కారణం సూచిస్తూ" మాత్రమే గవర్నర్ ను తొలగించగలడు. ప్రస్తుతం, సుప్రీంకోర్టు ఈ అత్యవసర అభ్యర్థనను విచారిస్తోంది.

**ట్రంప్ బంగారు విగ్రహం**



అమెరికా రాజధాని వాషింగ్టన్లో ఆదేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 12 అడుగుల బంగారు విగ్రహం ఆవిష్కరణ సంచలనంగా మారింది. చేతిలో బిట్కాయిన్తో ఉన్న విగ్రహం అందరి దృష్టిని ఆకర్షిస్తుండగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అదే సమయంలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనున్నట్లు ప్రకటించింది. ఈ రెండు సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి. క్రిప్టోకరెన్సీ పెట్టుబడిదారులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ట్రంప్ క్రిప్టో అనుకూల విధానాలకు ఇది నివాళి అని నిర్వాహకులు తెలిపారు.

**జిమ్మీ కిమ్మెల్ షో నిలిపివేత**



ఏబీసీ ఛానల్లో ప్రసారమైన జిమ్మీ కిమ్మెల్ షోను నిరంతరంగా నిలిపివేశారు. అతను ట్రంప్ "మేక్ అమెరికా గ్రేట్ అగైన్" ఉద్యమం చార్లీ కిర్క్ హత్యను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుం టోందని విమర్శించిన తర్వాత ఈ చర్య తీసుకున్నారు. ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్ సి సి ) ఛైర్మన్ బెండన్ కార్ నుండి వచ్చే ముప్పు కారణంగా షోను నిలిపివేయడం జరిగింది. దీనిపై ప్రతిగా కాంగ్రెస్లోని డెమోక్రాట్స్ ట్రంప్ పరిపాలన రాజకీయ విమర్శకులను భయపెడుతున్నట్లు ఘోషించారు. ఈ సందర్భంగా డెమోక్రాట్స్ ఒక బిల్ ప్రవేశపెట్టారు, అదే ఫ్రీ స్పీచ్ బిల్ . అయితే, రిపబ్లికన్ ఆధిపత్యం ఉ న్న కాంగ్రెస్లో ఈ బిల్ ముందుకు వెళ్లే అవకాశం తక్కువ.

**కాంగోలో ఎబోలా వైరస్ కారణంగా 31 మంది మృతి :**



డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వైరస్ కారణంగా 31 మంది మృతి చెందినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ ) తెలిపింది. డబ్ల్యు హెచ్ ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ ఘేబ్రేయే–సస్ , 'దేశంలో మొత్తం 48 ఎబోలా కేసులు ఉన్నాయని, వీటిలో కొందరు నిర్ధారిత కేసులు మరియు కొందరు అనుమానిత కేసులు'అని తెలిపారు. ఇది కాంగోలో మూడు సంవత్సరాల తర్వాత మొదటి ఎబోలా విజృంభణ. ఈ ఎబోలా బులాపే పట్టణం దగ్గర రెండు వారాల క్రితం మొదలై, ఇప్పటివరకు నాలుగు జిల్లాలకు వ్యాప్తి చెందింది. డబ్ల్యు హెచ్ ఓ మరియు భాగస్వాములు ప్రభుత్వానికి సహాయం చేస్తున్నారు. 14 టన్నుల వైద్య సామగ్రి పంపిణీ చేసామని , 48 నిపుణులు నియమించబడ్డారని చెప్పారు. 18 బెడ్లతో ఒక ఎబోలా చికిత్స కేంద్రం ఏర్పాటు చేసారు , ప్రస్తుతం ఇందులో 16 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే టీకాలు కూడా ఉద్యోగులకు ఇవ్వడం ప్రారంభించారు. ఎం ఏ బి 114 అనే మందును 14 మంది రోగులు పొందారు. 900 మంది పైగా వైరస్ సోకిన వారిని గుర్తించి వారిని ఫాలోఅప్ చేస్తున్నారు. ఇప్పటికే మొదటి రెండు రోగులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఎబోలా ఒక వైరస్ వల్ల వచ్చే రక్తహీనత కలిగించే జ్వరం. 1970లలో ఆఫ్రికాలో కనుగొనబడింది. ఇది ప్రధానంగా అడవి జంతువులు, ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్లో ఉంటుంది.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్నికల కమిషన్

శతకోటి దరిద్రులకు అనంతకోటి ఉపాయాలు. వడ్డించే వాడు మనోడైతే ఎక్కడ కూర్చుంటే ఏముంది ? కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గురువారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ "ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన" వారిని రక్షించారని ఆరోపించారు, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను క్రమపద్ధతిలో తొలగించారని చెప్పడానికి కర్ణాటక అలంద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి డేటాను ఉదహరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఓట్లను తొలగించడానికి జరిగిన ప్రయత్నాల వివరాలను రాహుల్ గాంధీ ఉ దహరించారు. ఆటోమేటెడ్ సాఫ్ట్వేర్ ఉపయోగించి మోసపూరితంగా ఓటర్లను జోడించారని ఆయన మహారాష్ట్రలోని రాజురా నియోజకవర్గం ఉదాహరణను కూడా ఇచ్చారు. "అదే వ్యవస్థ ఇలా చేస్తోంది. ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది అని తూర్పారబట్టారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వెనక్కి తగ్గటం లేదు. ఓటర్ల పేర్ల తొలగింపు ప్రజాస్వామ్యంపై పడిన అణుబాంబు అని ఆయన అన్నారు. ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించబడిన వ్యక్తులను ఆయన మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఇది కేవలం ఓట్ల జాబితా సమస్య కాదనీ, లక్షలాది మంది ఓటర్ల హక్కులపై జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో తేడాలు, అక్రమాలు సరిచేయాల్సిన సమయం వచ్చింది, ఈ చీకటి రాజకీయం గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.
భారతదేశంలో ఓటర్ల తొలగింపు ప్రక్రియ ఏమిటి? రాహుల్ గాంధీ ఆరోపించినట్లుగా సాఫ్ట్వేర్ నిజంగా ఓట్లను తొలగించగలదా?
ఫారమ్ 7 దరఖాస్తులు, స్క్రూటినీ, బూత్ లెవల్ అధికారుల గ్రౌండ్ వెరిఫికేషన్ మరియు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తుది ఉత్తర్వు ద్వారా మాత్రమే పేర్లు తొలగించవచ్చు. ఏదైనా తొలగింపును ఆమోదించే ముందు ఓటరు మరియు దరఖాస్తుదారు ఇద్దరికీ ఫిర్యాదు చేసే హక్కు ఉంది. వివిధ రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు ప్రక్రియ దశాబ్ద కాలం నుంచి పద్ధతి ప్రకారం జరుగుతూ ఉన్నది. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హర్యానా, బీహార్లో ఓట్ల తొలగించారని ఆయన అన్నారు. ఒక్క కర్నాటకలోని ఆలంద్ నియోజకవర్గంలో 6,018 ఓట్లను నకిలీ లాగిన్, ఫోన్ నెంబర్లను ఉపయోగించి తొలగించారని తెలిపారు. 14 నిమిషాల్లో 12 మంది ఓటర్లను తొలగించారని ఆరోపించిన సూర్యకంత్ అనే వ్యక్తిని రాహుల్ గాంధీ ఉదహరించారు. "తొలగించిన" ఓటర్లలో ఒకరైన బాబిటా చౌదరిని వేదికపైకి తీసుకువచ్చారు. నాగరాజ్ అనే వ్యక్తి ఉదయం 4:07 వద్ద కేవలం 38 సెకన్లలో రెండు డిలెట్ అప్లికేషన్లు నింపాడని, ఇది "మానవీయంగా అసాధ్యం" అని రాహుల్ గాంధీ అన్నారు. మహారాష్ట్రకు చెందిన రాజురా అసెంబ్లీలో నకిలీ ఓటర్ల చేర్పులను వివరించారు, విచిత్రమైన ఎంట్రీలతో ఈ ఓటర్ల చేర్పులు జరిగాయి. అందులో ఒకటి ఓటరు పేరు: "వైయూహెచ్ యూక్యూజేజేడబ్ల్యూ", చిరునామా : "షష్టి, షష్టి" అని రాహుల్ గాంధీ ఉదహరించారు. ఈ ప్రక్రియలో దుండగులు సాఫ్ట్వేర్ను హైజాక్ చేశారని తెలిపారు. నకిలీ అప్లికేషన్లు, తప్పుడు ఫోన్ నంబర్లు ఉపయోగించి ఓట్ల తొలగింపునకు అప్పీల్ చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశమున్న బూత్లను లక్ష్యంగా చేసుకుని ఈ ఓట్ల తొలగింపు జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ చర్యలు తమ పార్టీని బలహీనపరచడానికి జరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అలాంటి ప్రజాస్వామ్య విధ్వంసకులను రక్షిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.
ఓట్ల మోసంపై వంద శాతం ఆధారాలున్నాయని ఆయన అన్నారు. కర్నాటకలో ఓట్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ కొన్ని ఆధారాలను రాహుల్ గాంధీ చూపించారు. కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న బూత్లలో ఈ మోసం జరిగిందని, గోదాబారు పేరుతో ఫేక్ లాగిన్ ఉపయోగించి 12 ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని ఆయన తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం ఆటోమేటెడ్ ప్రోగ్రామ్ ఉపయోగించారని, ప్రతి బూత్లో మొదటి ఓటరును దరఖాస్తుదారుగా చూపేలా చేశారని వెల్లడించారు. ఎక్కువ ఓట్లు తొలగించిన టాప్ 10 బూత్లన్నీ కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రాంతాల్లో ఉన్న చోటనే జరిగాయని రాహుల్ తెలిపారు. మహారాష్ట్ర, కర్నాటక, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ తొలగింపులు వ్యక్తుల ద్వారా కాకుండా, ఓ సాఫ్ట్వేర్ ఉపయోగించి జరిగిందన్నారు. ప్రతి బూత్లో మొదటి పేరును ఆ ఆటోమేటెడ్ ప్రోగ్రాం తీసుకుని తొలగించేలా రూపొందించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో రాష్ట్రానికి చెందిన వారు కాకుండా ఇతర ప్రాంతాల ఫోన్లు ఉ పయోగించి ఓటీపీతో అప్లికేషన్ దాఖలు చేసినట్లు ఆయన ఆరోపించారు. వీటి గురించి కర్నాటకలో సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఈసీకి తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఓట్ల తొలగింపునకు సంబంధించి 18 సార్లు ఈసీని కోరినప్పటికి శ్రద్ధ వహించలేదు ఈ మొత్తం వ్యవహారం చిన్న స్థాయిలో కాకుండా, పెద్ద ఎత్తున జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ తొలగింపు పై ఎన్నికల సంఘం స్పందించకపోతే, అది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే వారిని కాపాడుతున్నట్టు అవుతుంది. ఈసీ ఒక వారంలో తీసివేసిన ఓటర్ల వివరాలు, వాటికి ఉపయోగించిన ఫోన్లు, ఓటీపీల సమాచారం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఇది మరోసారి ఓట్ల చోరీకి నిదర్శనమవుతుందని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ఆరోపణలను తిరస్కరిస్తూ భారత ఎన్నికల సంఘం ఐదు అంశాల ఖండనతో స్పందించింది. "రాహుల్ గాంధీ తప్పుగా భావించినట్లుగా" ఆన్లైన్లో ఏ ఓట్లను తొలగించలేమని పోల్ ప్యానెల్ తెలిపింది. పోర్టల్లు మరియు యాప్ల దరఖాస్తులను దాఖలు చేయ

**డా. యం. సురేష్ బాబు.**
**9989988912**

# యాక్సిస్ కొత్త డెట్ ఫండ్ ప్రారంభం: తక్కువ రిస్కుతో నష్టరహిత

యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ సంస్థ తమ తాజా ప్యాసివ్ డెట్ స్కీమ్ అయిన 'యాక్సిస్ క్రిసిల్-ఐబీఎక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 3-6 నెలల డెట్ ఇండెక్స్ ఫండ్' ను సెప్టెంబర్ 18, 2025న ఆవిష్కరించింది. ఇది క్రిసిల్-ఐబీఎక్స్ 3%-%6 నెలల డెట్ ఇండెక్స్‌ను అనుసరించే ఓపెన్ ఎండెడ్ కాన్స్టంట్ మెచ్యూరిటీ ఫండ్. తక్కువ వడ్డీ రేటు మరియు క్రెడిట్ రిస్కుతో, ఇది ప్యాసివ్ పెట్టుబడుల జాబితాలో ఒక వ్యూహాత్మక జోడింపుగా కనిపిస్తోంది. ఈ ఫండ్‌కు ఎగ్జిట్ లోడ్ ఉండదు, కనీస పెట్టుబడి రూ. 5,000 నుండి ప్రారంభమవుతుంది.

ఈ స్కీమ్ ప్రధానంగా ఎఎఎ రేటింగ్ గల కార్పొరేట్ బాండ్లు, సీపీలు, సీడీలపై ఆధారపడుతుంది. సెప్టెంబర్ 15, 2025 నాటికి ఈ ఇండెక్స్ యొక్క యీల్డ్ టు మెచ్యూరిటీ (వైటీఎం) 6.42% గా ఉంది. ఫండ్ ట్రాకింగ్ ఎర్రర్‌లకు లోబడి ఉంటేనూ, సూచీకి అనుగుణంగా రాబడి ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుబడులు జరపనుంది. ఫండ్ నిర్వహణ బాధ్యత ఆదిత్య పగారియా చేపడుతున్నారు.

ఈ ఫండ్ తక్కువ వ్యయాలతో కూడిన, పారదర్శకత కలిగిన పెట్టుబడి అవకాశాన్ని అందించడంతో పాటు, పక్షపాత ధోరణుల నుంచి దూరంగా ఉంటూ బెంచ్‌మార్క్ ఆధారిత పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తుంది. ప్రత్యేకంగా ఆర్థిక సేవల రంగానికి ఉద్దేశించిన ఈ ఫండ్, స్వల్పకాలిక పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. 3%-%6 నెలల స్థిర మెచ్యూరిటీ గల సెక్యూరిటీలను ఎంచుకుని, వాటిని తిరిగి రిబ్యాలెన్స్ చేసే వ్యూహంతో ముందుకు సాగుతుంది.

యాక్సిస్ ఎంసీ ఎండీ %ం% సీఈవో బి. గోప్‌కుమార్ తెలిపినట్టు, ఈ కొత్త డెట్ ఫండ్, తక్కువ కాలంలో రిస్కులను బ్యాలెన్స్ చేసుకుంటూ, స్థిరమైన పోర్ట్‌ఫోలియోను అందించే లక్ష్యంతో రూపొందించబడింది.

## బరోడా బిఎన్‌పి పారిబాస్ మల్టీక్యాప్ ఫండ్ 22వ వార్షికోత్సవం

ముంబై, బరోడా బిఎన్‌పి పరిబాస్ మల్టీక్యాప్ ఫండ్, సెప్టెంబర్‌లో తన 2 2 వ వార్షికోత్సవాన్ని విశిష్ట మైలురాయితో జరుపుకుంటోంది: నిర్వహణలో ఉన్న అసెట్స్ రూ. 2,900 కోట్ల మార్కును దాటాయి. ప్రారంభం నుంచి, ఈ ఫండ్ స్థిరమైన పనితీరు ద్వారా బలమైన ట్రాక్ రికార్డ్‌ను స్థాపించి, లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ మరియు స్మాల్-క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడుల ద్వారా పెట్టుబడిదారులకు స్థిరమైన సంపద సృష్టించింది. ఫండ్ యొక్క పనితీరు ఫండ్ హౌస్ యొక్క "టుగెదర్ ఫర్ మోర్" బ్రాండ్ వాగ్దానాన్ని ప్రతిబింబిస్తూ, ప్రారంభం నుండి 15.24% సీఏజీఆర్ రాబడిని అందించింది. దీని ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించడం మాత్రమే కాకుండా, 1-సంవత్సరం మరియు 3-సంవత్సరాల కాలాల్లో తన బెంచ్మార్క్‌ను గణనీయంగా అధిగమించడం సాధ్యమైంది. ప్రారంభంలో రూ. 1,00,000 పెట్టుబడి చేసిన పెట్టుబడిదారుల నికర విలువ ఆగస్టు 2025 చివరి నాటికి రూ. 22.6 లక్షలకు చేరింది. అదే సమయంలో, నెలకు రూ. 10,000 విలువైన నెలవారీ క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళిక ప్రారంభం నుండి రూ. 1.52 కోట్ల రూపాయలకు పెరిగింది. మిస్టర్. సంజయ్ చావ్లా, చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్-ఈక్విటీ, బరోడా బిఎన్‌పి పరిబాస్ అసెట్ మేనేజ్మెంట్ (ఇండియా) నిర్వహిస్తున్న ఈ పథకం బలమైన రిస్క్-సర్దుబాటు పనితీరును ప్రదర్శిస్తుంది.

## 2025 ఎలివేట్ ఆనర్స్‌లోఎవరెస్ట్ గ్రూప్ కు టిసిఎస్ గుర్తింపు



డల్లాస్ ఎ ముంబై, : ఐటి సేవలు, కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 2025 ఎవరెస్ట్ గ్రూప్ - ఎలివేట్ డల్లాస్ కాన్ఫరెన్స్‌లో గ్రోత్ హానర్ ఆఫ్ ది ఇయర్ విభాగంలో ఎవరెస్ట్ గ్రూప్ యొక్క 2025 ఎలివేట్ ఆనర్స్‌లో గుర్తింపు పొందింది. %వి%5 బిలియన్లకు పైగా ఆదాయంతో పబ్లిక్‌గా జాబితా చేయబడిన గ్లోబల్ సర్వీస్ ప్రొవైడర్లలో మార్కెట్-లీడింగ్, స్థిరమైన-కరెన్సీ ఆదాయ వృద్ధిలో టిసిఎస్నాయకత్వాన్ని ఈ అవార్డు ప్రతిబింబిస్తుంది."సెప్టెంబర్ 2025, డల్లాస్‌లోని ఎలివేట్‌లో ఎవరెస్ట్ గ్రూప్ ఎలివేట్ ఆనర్స్ గుర్తింపు కార్యక్రమాన్ని ప్రారంభించడం మాకు గర్వంగా ఉంది" అని ఎవరెస్ట్ గ్రూప్ భాగస్వామి రోనక్ దోషి అన్నారు. ఎలివేట్ ఆనర్స్ గుర్తింపులు ఎవరెస్ట్ గ్రూప్ యొక్క స్వతంత్ర, వాస్తవ ఆధారిత, విశ్లేషకుల ఆధారిత పరిశోధన ఆధారంగా ఉంటాయి. లక్ష్యం, డేటా ఆధారిత విశ్లేషణ ఆధారంగా గౌరవాలను ఎంపిక చేస్తారు మరియు అధిక పనితీరు మరియు శ్రేష్ఠతకు మూడవ పక్ష ధ్రువీకరణగా పనిచేస్తారు. గ్రోత్ హానర్ ఆఫ్ ది ఇయర్ (వార్షిక ఆదాయం ∩ డాలర్లు 5 బిలియన్లు)లో గుర్తింపు పొందినందుకు %ఐజూ%ను మేము అభినందిస్తున్నాము." అన్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ యొక్క గ్లోబల్ హెడ్ - అనలిస్ట్ రిలేషన్స్ నిఖిల్ షహానే మాట్లాడుతూ, "2025 సంవత్సరపు ఎవరెస్ట్ ఎలివేట్ గ్రోత్ హానర్‌ను అందుకోవడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ గుర్తింపు ఏఐ మరియు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో మా నైపుణ్యం మరియు సానుకూల వ్యాపార ఫలితాలను అందించడానికి మా క్లయింట్లు మాపై ఉంచిన విశ్వాసం ద్వారా వృద్ధికి మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. టిసిఎస్ లో, మా కస్టమర్‌లు నిరంతరం అనుకూల సంస్థలుగా ఉండటానికి వీలుగా పరిశ్రమలలో అర్థవంతమైన ప్రభావాన్ని చూపే ఆవిష్కరణ, ప్రతిభ మరియు భాగస్వామ్యాలలో మేము పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తాము.

## బ్లాక్‌బస్టర్ డీల్స్‌తో ఐసీఐసీఐ బ్యాంక్ 'ఫెస్టివ్ బొనాంజా'

ముంబై: ఆన్‌లైన్ షాపింగ్, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, ట్రావెల్, నిత్యావసరాలు, క్విక్ కామర్స్, ఫర్నిచర్, డైనింగ్ కేటగిరీలవ్యాప్తంగా పలు భారీ బ్రాండ్స్‌పై అనేక ఆకర్షణీయమైన డీల్స్‌తో ఐసీఐసీఐ బ్యాంక్ యొక్క వార్షిక 'ఫెస్టివ్ బొనాంజా' మళ్లీ వచ్చింది. రూ. 50,000 వరకు డిస్కౌంట్లు/క్యాష్‌బ్యాక్‌తో బ్యాంక్ యొక్క కస్టమర్లు తమ క్రెడిట్/డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, కార్డ్‌లెస్ ఈఎంఐ మరియు కన్జూమర్ ఫైనాన్స్‌ని ఉపయోగించడం ద్వారా ఈ ఆఫర్లను పొందవచ్చు. అదనంగా, తమ క్రెడిట్/డెబిట్ కార్డులను ఉపయోగించి నో-కాస్ట్ ఈఎంఐని కూడా ఎంచుకోవచ్చు.

## ఐపీవో కోసం సెబీకి టర్టిల్‌మింట్

ఇన్సూర్‌టెక్ కంపెనీ టర్టిల్‌మింట్ ఫిన్‌టెక్ సొల్యూషన్స్ తమ ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రీ-ఫైలింగ్ విధానంలో పత్రాలను సమర్పించింది. కంపెనీ ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. ఈ ఆఫర్‌కి సంబంధించి ఐసీఐసీఐ సెక్యూరిటీస్, జెఫ్రీస్ ఇండియా, జేఎం ఫైనాన్షియల్, మోతీలాల్‌ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ సంస్థలు లీడ్ మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముంబై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే టర్టిల్‌మింట్‌ను 2015లో ధీరేంద్ర మాహ్యవంశి , ఆనంద్ ప్రభు దేశాయ్ ప్రారంభించారు. డిజిటల్ సొల్యూషన్ ద్వారా కస్టమర్ల అవసరాలకు అనుగుణమైన బీమా పథకాలను సత్వరం సూచించేలా, పాలసీల కొనుగోలు, నిర్వహణను సరళతరం చేసేలా ఇది ఏర్పాటైంది. అయిదు లక్షల పైగా అడ్వైజర్ల నెట్‌వర్క్ ద్వారా 1.6 కోట్ల పైచిలుకు పాలసీలను విక్రయించింది. టర్టిల్‌మింట్‌కి అమానా క్యాపిటల్, జంగిల్ వెంచర్స్, నెక్సస్ వెంచర్ పార్ట్‌నర్స్ దన్నుగా ఉన్నాయి.

## ఆస్ట్రేలియాలో క్యూజెఐ ట్రాక్టర్లను ప్రారంభించిన మహీంద్రా



ఆస్ట్రేలియాలో మహీంద్రా ఉనికి 20 సంవత్సరాలతో సమానంగా, కంపెనీ క్యూజెఐ 1100 మరియు 2100 సిరీస్ నుండి సబ్-కాంపాక్ట్ మరియు కాంపాక్ట్ వర్గంలో మూడు కొత్త ట్రాక్టర్ మోడళ్లను ప్రవేశపెట్టింది, వీటిని ఆస్ట్రేలియన్ రైతుల ప్రత్యేక అవసరాలను తీర్చడానికి ఆలోచనాత్మకంగా రూపొందించారు. ఇవి క్యూజెఐ 1123 హైడ్రోస్టాటిక్ ట్రాన్స్‌మిషన్, క్యూజెఐ 1126 హెచ్ఎస్టి మరియు శక్తివంతమైన క్యూజెఐ 2126 హెచ్ఎసకటిఆస్ట్రేలియన్ పరిస్థితులకు అనుగుణంగా దృఢమైన నిర్మాణంతో దృఢంగా మరియు ఉద్దేశపూర్వకంగా నిర్మించబడిన ఓజేఏ శ్రేణి దీర్ఘాయువు, విశ్వసనీయత మరియు ఆపరేటర్ సౌకర్యం కోసం రూపొందించబడింది..మహీంద్రా %ం% మహీంద్రా లిమిటెడ్ యొక్క ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ అధ్యక్షుడు వీజయ్ నక్రా మాట్లాడుతూ "మేము ఆస్ట్రేలియాలో మహీంద్రా బ్రాండ్ యొక్క 20 సంవత్సరాలను జరుపుకుంటున్న సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన మహీంద్రా క్యూజెఐ ట్రాక్టర్ శ్రేణిని ఈ ముఖ్యమైన మార్కెట్‌కు పరిచయం చేయడం మాకు గర్వకారణం. జపాన్‌కు చెందిన మిత్సుబిషి మహీంద్రా అగ్రికల్చర్ మెషినరీతో కలిసి అభివృద్ధి చేయబడిన మా అధునాతన గ్లోబల్ లైట్‌వెయిట్ 4డబ్ల్యుడి ట్రాక్టర్ ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడిన క్యూజెఐ శ్రేణి ఆవిష్కరణ, మన్నిక మరియు కస్టమర్-కేంద్రీకృత డిజైన్ పట్ల మహీంద్రా యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## వెస్టర్న్ డిజిటల్ ఎస్ఎస్‌డి ఎస్ఎన్7100 భారతదేశంలో లభ్యం




సాండిస్క్ నుండి వచ్చిన హైపర్‌ఫార్మెన్స్ గేమింగ్ ఎస్ఎస్‌డి డబ్ల్యుడిబ్లాక్ ఎస్ఎన్7100 ఇప్పుడు భారతదేశంలో అందుబాటులో ఉంది. ఇది తాజా టిఎల్‌సి 3డి నాండ్ టెక్నాలజీతో రూపొందించబడి, 7,250ఎంబి/ఎస్ రీడ్ మరియు 6,900ఎంబి/ఎస్ రైట్ వేగాలను అందిస్తుంది. గేమింగ్ ల్యాప్‌టాప్‌లు మరియు హ్యాండ్‌హెల్డ్స్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ఎస్ఎస్‌డి, పూర్వస్వరూపంతో పోల్చితే 100% ఎక్కువ శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది 4టిఏబి సామర్థ్యం వరకు లభించగా, ఎక్కువ గేమ్‌లు, అప్డేట్లు మరియు డౌన్‌లోడ్ కంటెంట్‌కి తగిన నిల్వను అందిస్తుంది. ధర రూ.4899 నుండి ప్రారంభమవుతుంది.

# మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్..

### అదానీ షేర్లు ₹46 వేల కోట్లు జంప్




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఫెడ్‌రేట్ కట్, అమెరికాతో వాణిజ్య చర్చల నేపథ్యంలో ఇటీవల సూచీలు వరుస లాభాల్లో దూసుకెళ్లిన వేళ.. వారాంతంలో గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఈ క్రమంలో సూచీల మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్‌పడింది.

సెన్సెక్స్ ఉదయం 82,946.04 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,013.96) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,485.92 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 387.73 పాయింట్ల నష్టంతో 82,626.23 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 96.55 పాయింట్ల నష్టంతో 25,327.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.11గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, ట్రెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.90 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3658 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

రాణించిన అదానీ షేర్లు

హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఆధారాల్లేవంటూ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు పరుగులు పెట్టాయి. గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ ఒక్క రోజే రూ.46వేల కోట్లు పెరిగి రూ.13.8 లక్షల కోట్లకు చేరింది. అదానీ పవర్ అత్యధికంగా 13 శాతం లాభపడగా.. అదానీ టోటల్ గ్యాస్ 7 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ 5 శాతం మేర లాభపడ్డాయి.

## పరిశ్రమ-విద్యా సంస్థల అనుసంధానానికి సీఐఐ జీబీసీ సదస్సు కీలకం



హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో సీఐఐ-గ్రీన్ బిజినెస్ సెంటర్ నిర్వహించిన ఇంధన సామర్థ్య సదస్సు 2025లో భాగంగా, పరిశోధన పత్రాల ప్రదర్శన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, శాస్త్రవేత్తలు, పీహెచ్‌డీ స్కాలర్లు, పీజీ విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనల ద్వారా తక్కువ కార్బన్ ఉద్గారాలతో కూడిన టెక్నాలజీలను, పునరుద్ధరించదగిన ఇంధన వినియోగ విధానాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పారిశ్రామిక ఇంధన సామర్థ్యం, నెట్ జీరో వ్యూహాలు, గ్రీన్ హైడ్రోజన్, కార్బన్ క్యాప్చర్, వేస్ట్ హీట్ రికవరీ వంటి అనేక కీలక అంశాలపై విశ్లేషణ జరిగింది. పరిశోధకులు మరియు పరిశ్రమల నిపుణుల మధ్య చర్చలు జరగడంతో అనేక ఆవిష్కరణలు వాస్తవ ప్రపంచంలో అమలుకి దారి చూపేలా దృఢమైన అనుసంధాన వేదికగా నిలిచింది. ప్యానెల్ నిపుణులు పరిశోధన పత్రాలను పరిశీలించి, వాటిలో ఆవిష్కరణ, ప్రభావం, అమలులోకి తేవగల సామర్థ్యం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని కొన్నింటిని ఎంపిక చేశారు. ఎంపికైన విజేతలు పరిశ్రమలతో కలసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశాన్ని పొందారు. బిట్స్ పిలాని, ఎన్ఐటీ త్రిచ్చి, జేఎన్‌టీయూ హైదరాబాద్ విద్యార్థుల పరిశోధనలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక గుర్తింపు పొందాయి.

## భద్రమైన డిజిటల్ బ్యాంకింగ్‌పై ఉపాధ్యాయులకు హెచ్‌డీఎఫ్‌సీ




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలలో 1,000 మందికిపైగా ఉపాధ్యాయులకు భద్రమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులపై వర్చువల్ అవగాహన సదస్సు నిర్వహించింది. డిజిటల్ మోసాలపై ప్రజల్లో జాగ్రత్త తేవడం, అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విసింగ్, ఫిషింగ్, స్మిషింగ్, యూపీఐ మోసాలు, రిమోట్ డివైస్ యాక్సెస్, సిమ్ స్వాప్ వంటి సైబర్ మోసాల మోసాల పద్ధతులను వివరించడంతో పాటు, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, డిజిటల్ అరెస్టులు, నకిలీ కొరియర్‌లు వంటి మోసాలను గుర్తించే విధానాలను వివరించారు. ఇంకా నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్‌కు సంబంధించి భద్రతా చిట్కాలు, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఏ పరిస్థితుల్లోను పంచుకోవద్దనే సూచనలు చేశారు. చివరగా, మోసపోయినట్లయితే వెంటనే బ్యాంకుకు తెలియజేయడం, చాక్షు పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం, '1930' నెంబర్‌కు కాల్ చేయడం మరియు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచించింది. "జ్ఞానం లేనితనం వల్లే మోసాల బారిన పడుతున్నారు. అందుకే ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరం," అని బ్యాంక్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మనిష్ అగర్వాల్ అన్నారు.

## క్రోమా ఆఫర్లు: ఐఫోన్ 17పై ఎక్స్ఛేంజ్, డిస్కౌంట్లు, రివార్డులు



టాటా గ్రూప్‌కి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, తాజా ఐఫోన్ 17 సిరీస్‌పై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్లు సెప్టెంబర్ 19 నుండి 27వ తేదీ వరకు ప్రారంభ ప్రచారంగా ఉండగా, అక్టోబర్ 26 వరకు పెరుగుదలతో కొనసాగనున్నాయి. క్రోమా స్టోర్లు, ట్రైబ్ బై క్రోమా, క్రోమా.కామ్, టాటా న్యూలో ఈ ఫోన్లు కొనుగోలు చేయవచ్చు. కస్టమర్లు ఐఫోన్ 17 కొనుగోలు చేసినప్పుడు రూ.12,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, టాటా న్యూ హెచ్‌డీఎఫ్‌సీ కార్డ్ ద్వారా 10% వరకు న్యూకాయిన్స్‌లి, మరియు నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయాలు పొందవచ్చు. పైగా, సెప్టెంబర్ 19-27 మధ్యలో మాత్రమే వర్తించే ప్రత్యేక ఆఫర్ ద్వారా ఎంపిక చేసిన యాపిల్ యాక్సెసరీలపై 20% వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ట్రైబ్ బై క్రోమా ద్వారా యాపిల్ ఉత్పత్తులపై ప్రత్యేక అనుభవాన్ని అందిస్తూ, నిపుణుల సహాయంతో ఎంపిక నుండి సెటప్ వరకు పూర్తి మార్గదర్శకతను అందిస్తున్నారు.

కంపెనీ ప్రతినిధి ప్రకారం, ప్రతియేటా వినియోగదారులకు విశ్వసనీయమైన ఐఫోన్ కొనుగోలు అనుభవాన్ని, మంచి విలువతో పాటు ఖచ్చితమైన ఫైనాన్స్ ఎంపికలు, నిపుణుల గైడెన్స్‌తో కలిపి అందించడమే లక్ష్యమన్నారు.

## ఆథర్ ఎనర్జీ 500కి పైగా ఎక్స్‌పీరియెన్స్ సెంటర్లతో విస్తరణలో మైలురాయి




భారతదేశ ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఆథర్ ఎనర్జీ, దేశవ్యాప్తంగా 500కి పైగా ఎక్స్‌పీరియెన్స్ సెంటర్లు (ఇసిలు) ప్రారంభించడం ద్వారా మరో కీలక మైలురాయిని దాటింది. గత మూడు నెలల కాలంలోనే సంస్థ 101 కొత్త సెంటర్లను ప్రారంభించింది. ముఖ్యంగా మధ్య మరియు ఉత్తర భారతదేశంలో వేగంగా విస్తరిస్తూ, పలు టియర్-2, టియర్-3 పట్టణాల్లో తన ఉనికిని బలోపేతం చేసింది. ఇటీవలి కాలంలో విడుదలైన 'రిజ్టా' స్కూటర్‌ను కుటుంబాలకు అనుకూలంగా తీర్చిదిద్దడం ద్వారా వినియోగదారుల ఆదరణ గణనీయంగా పెరిగింది.

కంపెనీ సీఈబీఓ రవ్నీత్ సింగ్ ఫోకెలా ప్రకారం, ఇప్పటివరకు దక్షిణ భారతదేశం కంపెనీ బలమైన బేస్‌గా ఉన్నప్పటికీ, మధ్య మరియు ఉత్తర భారతదేశంలోనూ 'రిజ్టా' విజయంతో విస్తరణ వేగంగా జరిగింది. కంపెనీ లక్ష్యం 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి దేశవ్యాప్తంగా 700కి పైగా ఎక్స్‌పీరియెన్స్ సెంటర్లు కలిగి ఉ ఒడటమే. ప్రస్తుతం బెంగళూరు (18), పుణె, హైదరాబాద్ (13), ఢిల్లీ (9), ముంబై, చెన్నై (8) వంటి నగరాలు అగ్రస్థానంలో ఉన్నాయి.

## టాటా పవర్ సిఎఫ్ఓ సంజీవ్ చురివాలాకు 'సిఎఫ్ఓ ఆఫ్ ది ఇయర్'




టాటా పవర్ సంస్థ సిఎఫ్ఓగా సేవలందిస్తున్న శ్రీ సంజీవ్ చురివాలా, సిఐఐ నిర్వహించిన "సిఎఫ్ఓ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024%-%25"లో 'సిఎఫ్ఓ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ 4వ ఎడిషన్ కార్యక్రమంలో అన్ని విభాగాలను దాటి అతికొద్ది మందికి లభించే ఈ గౌరవం, ఆర్థిక ప్రతిభ, స్థిరమైన వృద్ధికి తోడ్పడే వ్యూహాత్మక వ్యవహార శైలి కోసం ఆయనకు లభించింది.

ఈ అవార్డును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు స్వయంగా అందజేయడం విశేషం. దేశంలోని ప్రముఖ విధాన నిర్ణేతలు, వ్యాపార నాయకుల సమక్షంలో అందిన ఈ గౌరవం శ్రీ చురివాలా నైపుణ్యం మరియు దూరదృష్టిని ప్రతిబింబిస్తుంది.

టాటా పవర్‌లో విలీనాలు, నిధుల సమీకరణ, గ్రీన్ ఎనర్జీ రంగంలో సమగ్ర ప్లాట్‌ఫామ్ నిర్మాణం వంటి కీలక బాధ్యతల్లో ఆయన చూపిన నాయకత్వానికి ఇది ప్రతిఫలం.

లండన్ బిజినెస్ స్కూల్ నుండి ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ పూర్తి చేసిన చార్టర్డ్ అకౌంటెంట్ అయిన చురివాలా గారు, మూడు దశాబ్దాల అనుభవంతో వ్యాపార పాలన, ఆర్థిక వ్యూహాలు, దీర్ఘకాలిక విలువ సృష్టి రంగాల్లో తనదైన ముద్ర వేశారు.

ఈ గౌరవం టాటా పవర్ సంస్థ యొక్క హరిత భవిష్యత్ దిశగా కట్టుబాట్లకు, ఆర్థిక నిర్వహణను శ్రేష్ఠంగా వినియోగించే విధానానికి అద్దం పడుతోంది.

## హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో పెట్టుబడులకు కొత్త ఊపు




హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రస్తుతం కేవలం వాణిజ్య ప్రాంతంగా కాకుండా, జీవన విధానాన్ని సమగ్రంగా కలిపిన "నగరంలో నగరం"గా రూపుదిద్దుకుంటోంది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ప్రస్తుత డేటా ప్రకారం, 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో 3బిహెచ్‌కె అద్దెలు 25.7 శాతం పెరిగి, 4%-%6 శాతం రాబడిని అందిస్తున్నాయని వెల్లడైంది, ఇది నగర సగటు రాబడి 2%-%3 శాతం కంటే ఎక్కువ. ఈ డిమాండ్ తాత్కాలికంగా కాకుండా ఉద్యోగస్తుల ఆధారంగా ఉందని స్పష్టమవుతోంది.

గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆమెజాన్, ఆపిల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు భారీ స్థాయిలో ఇక్కడ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడమే కాకుండా, ఉద్యోగావకాశాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. గూగుల్ ఒంటరిగా సుమారు 26,000 ఉద్యోగాల కోసం 3.3 మిలియన్ చ.అ. కార్యాలయాన్ని నిర్మిస్తోంది. 2025లో భారతదేశంలోని మొత్తం టెక్ లీజింగ్‌లో 21 శాతం వరకు హైదరాబాద్‌లో నమోదైంది, దానిలో ఎక్కువ భాగం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోనే ఉంది. రాబోయే 2%-%3 ఏళ్లలో 90,000%-%100,000 కొత్త ఉద్యోగాలు ఇక్కడే ఏర్పడే అవకాశముంది. మెట్రో దశ-2, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, అంతర్జాతీయ పాఠశాలలు, అధునాతన ఆసుపత్రులు, రిటైల్ కేంద్రాలు వంటి సామాజిక మౌలిక సదుపాయాల వల్ల నివాస అవసరం ఎక్కువగా కనిపిస్తోంది. "వాక్-టు-వర్క్" విధానంతో, ఉద్యోగస్తులు కార్యాలయాలకు నడకదూరంలో నివసించే అవకాశం పొందుతూ, కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించగలుగుతున్నారు.

పెట్టుబడిదారుల కోసం కూడా ఈ ప్రాంతం విశ్వసనీయమైన, దీర్ఘకాలిక పెట్టుబడుల అవకాశాలను కలిగించింది. చిన్న పరిమాణంలోని 3బిహెచ్‌కె యూనిట్లు తక్కువ పెట్టుబడితో అదే స్థాయిలో అద్దె ఆదాయాన్ని అందించడం వల్ల పెట్టుబడులపై అధిక రాబడి సాధ్యమవుతోంది. ఇది "దిగువ మూలధనంతో గరిష్ట ఆదాయం" అనే విధానాన్ని నిబద్ధంగా చూపిస్తోంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఇప్పటికే ఉన్న ఉద్యోగ సాంద్రత, మౌలిక సదుపాయాల నేపథ్యంలో, ఇది హైదరాబాద్ భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈ పరిణామాలు చూసిన తర్వాత, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ చుట్టూ ఉన్న కొకాపేట్, టెల్లాపూర్, నర్సింగి వంటి ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయితే ఈ ప్రాంతాల వృద్ధి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు సమీపం వల్ల కలిగిన వ్యాప్తి మాత్రమే. అసలు స్వతంత్రంగా, స్వీయ ఆధారితంగా, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, నివాస అవసరాల సమతుల్యతతో అభివృద్ధి చెందిన ఏకైక ప్రాంతం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌నే. ఇది పట్టణ అభివృద్ధిలో కొత్త దశను సూచిస్తోంది ం సమగ్రంగా రూపొందిన జీవనశైలి ఆధారిత ముమ్ముందు నగరాల నమూనాను.

## విశాఖలో ఫిజిక్స్‌వాలా ఇన్ఫో సెంటర్ ప్రారంభం




ప్రముఖ విద్యా సంస్థ ఫిజిక్స్‌వాలా (పిడబ్ల్యుడబ్ల్యు) విశాఖపట్నంలోని ద్వారకానగర్‌లో ఒక కొత్త ఇన్ఫో సెంటర్‌ను ప్రారంభించింది. ఇది జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలపై విద్యార్థులకు మార్గదర్శకత్వం, కోర్సుల సమాచారం, ఆర్థిక సహాయం మరియు ప్రవేశ వివరాలను అందించేందుకు ఏర్పాటు చేయబడింది. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఈ కేంద్రం పని చేస్తుంది. పిడబ్ల్యుడబ్ల్యు త్వరలోనే ఇక్కడే ఒక టెక్ ఆధారిత ఆఫ్‌లైన్ విద్యాపీఠ్ సెంటర్‌ను కూడా ప్రారంభించనుంది. ఈ ఇన్ఫో సెంటర్ నాడ్, మారిపాలెం, రామా టాకీస్, మద్దిలపాలెం, డబా గార్డెన్స్ వంటి ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రయోజనం కలిగించేలా రూపొందించబడింది. విద్యార్థులు వ్యక్తిగతంగా వచ్చి జేఈఈ, నీట్ పరీక్షల కోసం స్టడీ ప్లాన్‌లు, పరీక్షా వ్యూహాలు మరియు కోర్సులపై సలహాలు పొందవచ్చు. అలాగే, పిడబ్ల్యుడబ్ల్యు ఇటీవలే పిడబ్ల్యుడబ్ల్యు నేషనల్ స్కాలర్‌షిప్ అండ్ అడ్మిషన్ టెస్ట్ (పిడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఎన్ఎస్ఏటీ) 2025ను ప్రకటించింది. ఇది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో కూడిన ఉపకార వేతనాలను అందించేందుకు ఉద్దేశించబడింది. ఈ పరీక్ష ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రూపాల్లో అక్టోబర్ 1 నుండి 15 వరకు జరుగుతుంది.

## 90 రోజుల్లో చిల్రన్ ఫుల్‌తో పిల్లల్లో వేగవంతమైన వృద్ధి




పనాసియా బయోటెక్ సంస్థ రూపొందించిన శాస్త్రీయ పోషక పానీయం చిల్రన్ ఫుల్, 90 రోజుల పాటు తీసుకున్న పిల్లల్లో గణనీయమైన ఎదుగుదల కలిగించినట్లు దేశవ్యాప్తంగా 32 నగరాల్లో 2,851 మంది పిల్లలపై నిర్వహించిన అధ్యయనం తేల్చింది. రోజుకు రెండుసార్లు ఉపయోగించిన పిల్లల్లో ఎత్తు, బరువు, బి ఎం ఐ వంటి శారీరక లక్షణాల్లో స్పష్టమైన మెరుగుదల కనిపించింది. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల్లో బరువు సగటున 20.56% పెరిగింది. ఈ అధ్యయనం చిల్రన్ ఫుల్ అనేది పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు, శక్తివంతమైన శరీర నిర్మాణానికి ఎంతో ఉపయుక్తమని నిరూపించింది.

## లీవైస్ బ్రాండ్ కొత్త ప్రచార కార్యక్రమం "ఈజీ ఇన్ లీవైస్"




లీవైస్ బ్రాండ్ తమ కొత్త ప్రచార కార్యక్రమం "ఈజీ ఇన్ లీవైస్" ద్వారా బాగీ ఫిట్ మళ్లీ ఫ్యాషన్‌లోకి వచ్చినట్టు ప్రకటించింది. గ్లోబల్ అంబాసిడర్లైన అలియా భట్, దిల్జీత్ దోసాంఝ్ ఈ ప్రచారంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సీజన్‌లో విడుదలైన రీలాక్స్‌డ్, ఓవర్సైజ్డ్ డెనిమ్ లుక్స్ లైవ్-ఇన్ కంఫర్ట్, స్టైల్, స్వేచ్ఛను ప్రతిబింబిస్తున్నాయి. అలియా 'బాగీ డాడ్ బ్యారెల్' మరియు 'ఎక్స్ఎల్ స్ట్రెయిట్' లుక్‌లలో కనిపించగా, దిల్జీత్ '578 బాగీ' మరియు 'ఎక్స్‌ట్రా బాగీ' లాంటి స్ట్రీట్‌వేర్-ఇన్‌స్పైర్డ్ స్టైల్స్‌తో ఆకట్టుకున్నాడు. వ్యక్తిత్వాన్ని, సౌలభ్యాన్ని ప్రాధాన్యతనిస్తూ ఈ కలెక్షన్ ఒక నూతన ఫ్యాషన్ ఉద్యమాన్ని సూచిస్తోంది. లీవైస్ ఫాల్/వింటర్ 2025 కలెక్షన్ %శ్రీవజఱ.ఱఅ% లో మరియు దేశవ్యాప్తంగా దుకాణాల్లో లభ్యమవుతోంది.

## ఐబిఎమ్, భారత్‌జెన్ జట్టు కలిపి భారతీయ ఎఐ అభివృద్ధి

భారతదేశంలో కృత్రిమ మేధస్సు (ఎఐ) వినియోగాన్ని వేగవంతం చేయడానికి ఐబిఎమ్ మరియు భారత్‌జెన్ ముంబైలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. భారత్‌జెన్ అభివృద్ధి చేస్తున్న స్థానిక భాషల ఆధారిత, బహుళ మోడ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్‌లు)కు ఐబిఎమ్ తన డేటా, గవర్నెన్స్, మోడల్ ట్రైనింగ్ నైపుణ్యాన్ని అందిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా విద్య, వ్యవసాయం, ఆరోగ్య, బ్యాంకింగ్, పౌర సేవలు వంటి రంగాల్లో భారతీయ అవసరాలకు అనుగుణంగా ఇండిక్ ఎఐ సొల్యూషన్లు రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, స్థానిక భాషల కోసం ప్రత్యేకంగా ఇండిక్ డేటా పైప్‌లైన్లు, కొత్త బెంచ్‌మార్క్‌లు, మరియు ఐబిఎం వాట్సన్క్స్ వేదికపై డెమోలు రూపొందిస్తారు. భారత్‌జెన్ మోడల్స్‌తో ఐబిఎం గ్రానైట్ మోడల్స్‌ను సమన్వయం చేయడంతో పాటు, రెడ్ హాట్ ఓపెన్ షిఫ్ట్ ఎఐ వేదికపై ఇండిక్ అవసరాలపై కేంద్రీకరించిన టెంప్లేట్లు అభివృద్ధి చేయనున్నారు. ఇది భారతదేశంలో సార్వభౌమ, ప్రజాహితక ఎఐ పద్ధతుల అభివృద్ధికి బలమైన అడుగుగా నిలుస్తుంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఎఐ 2025లో 400 మిలియన్లకు చేరుతుంది




సామ్‌సంగ్ గెలాక్సీ ఎఐను 2025 చివరినాటికి ప్రపంచవ్యాప్తంగా 400 మిలియన్ల పరికరాల్లో అందుబాటులోకి తేనున్నట్లు ప్రకటించింది. 2024లో గెలాక్సీ ఎస్24 సిరీస్ ద్వారా ప్రపంచపు మొదటి ఎఐ ఫోన్‌ను విడుదల చేసిన సామ్‌సంగ్, వేరబల్స్, టాబ్లెట్లు, పిసి లు తదితర పరికరాల్లో ఎఐని విస్తరిస్తోంది. ప్రస్తుతం 70% కంటే ఎక్కువ మంది ఎస్25 వినియోగదారులు గెలాక్సీ ఏఐను యాక్టివ్‌గా ఉపయోగిస్తున్నారు. ఫోటో అసిస్టు, ఆడియో ఈరేజర్, ఇంటర్ప్రెటర్, లైవ్ ట్రాన్స్‌లేట్, సర్కిల్ టూ సర్చ్ వంటి ఎఐ ఫీచర్లు విస్తృతంగా వినియోగించబడుతున్నాయి. ఫోటోలను ఏఐ సాయంతో సులభంగా ఎడిట్ చేయడం, వీడియోలలో శబ్దాన్ని తొలగించడం వంటి ఫీచర్లు వినియోగదారులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తున్నాయి. గూగుల్ భాగస్వామ్యంతో జెమినీ లైవ్, సర్కిల్ టూ సర్చ్ వంటి టూల్స్ అందుబాటులో ఉన్నాయి. బెంగుళూరులోని ఎస్ఆర్ఐ కేంద్రం ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ ఫీచర్లు ప్రస్తుతం 30 భాషలు, మాండలికాలను (హిందీ సహా) మద్దతు ఇస్తున్నాయి.

## ఆంధ్ర, తెలంగాణ బస్ ఆపరేటర్లకు రెడ్‌బస్ నేషనల్ గౌరవం

న్యూఢిల్లీలో జరిగిన భారత ప్రవాస్ 2025 లో భాగంగా రెడ్‌బస్ పీపుల్'స్ ఛాయిస్ అవార్డ్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన బస్ ఆపరేటర్లు జాతీయ స్థాయిలో గౌరవించబడ్డారు. ప్రయాణికుల ఓట్లతో నిశ్చయించిన ఈ అవార్డులు ప్రయాణ అనుభవం, సమయపాలన, సేవా నాణ్యతలపై ఆధారపడి ఎంపికయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన మైత్రి టూర్స్ %ం% ట్రావెల్స్ 'సౌత్ జోన్ చిన్న బస్సుల విభాగంలో ఫేవరెట్ ఆపరేటర్'గా, విజయవాడకు చెందిన ప్రముఖ్ ట్రావెల్స్ 'రెడ్‌బస్ రైజింగ్ స్టార్'గా, అలాగే ఏపీఎస్ఆర్టీసీ 'లార్జ్ సైజ్ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనిట్ ' విభాగంలో గెలిచింది. ఈ అవార్డుల్లో ప్రయాణికుల అభిప్రాయాలే ప్రాధాన్యంగా తీసుకోవడం భారత బస్ రంగంలో ఓ ప్రత్యేక ప్రాయోగిక ప్రయత్నంగా నిలిచింది. ప్రైవేట్, ప్రభుత్వ బస్సులనూ సమానంగా గుర్తించడంలో ఈ గెలుపులు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల సేవా నిబద్ధతను చాటిచెప్పాయి.

## జీఎస్టీ 2.0తో అక్రమ వ్యాపారానికి గట్టి ఎదురుదెబ్బ




ఎఫ్ఐసీసీఐ క్యాస్కేడ్ నిర్వహించిన మాస్క్రేడ్ 2025లో జీఎస్టీ 2.0పై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ, ఇది కేవలం పన్ను మార్పు మాత్రమే కాకుండా కుటుంబాలు, వ్యాపారాలకు జీవితాన్ని సులభతరం చేసే నిర్ణయమని అన్నారు. కొత్త జీఎస్టీతో పన్ను రేట్లు తక్కువయ్యాయి, దాంతో జీవనోపాధి సరుకుల ధరలు తగ్గి, ఎంఎస్ఎంఈలు బలోపేతమవుతాయి. నివేదిక ప్రకారం, పల్లె ప్రజలపై పన్ను భారం 6.03% నుంచి 4.27%కు, పట్టణ ప్రజలపై 6.38% నుంచి 4.38%కి తగ్గింది. ఇది అక్రమ వాణిజ్యానికి అవకాశం ఇచ్చే ధరల తేడాలను తగ్గించి, స్మగ్లింగ్, నకిలీ వస్తువుల వ్యాపారాన్ని అడ్డుకుంటుంది. అయితే, 40% అధిక పన్ను స్లాబ్ ధూమ-పాన ఉత్పత్తులపై ఉండటం వల్ల అక్రమ ధూమపాన మార్కెట్ పెరుగుతుందన్న హెచ్చరికను నివేదికలో పేర్కొన్నారు. అక్రమ వ్యాపారం నిర్మూలన కోసం షీల్డ్ అనే వ్యూహాత్మక చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, పరిశ్రమలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే ఈ సమస్యను అధిగమించగలమని స్పష్టం చేశారు.

సూర్య
విజయవాడ
శనివారం
20 సెప్టెంబర్ 2025





"నేర్చుకోలేకపోవడం అంటే క్రూరమైన పశు సంపర్కం తప్ప మరొకటి కాదు. విద్య ద్వారానే పిల్లవాడు నిజమైన మానవుడు అవుతాడు." - సావిత్రిబాయి పూలే



"నా ప్రజల భారాన్ని తగ్గించి, ఈ భూమిని శాంతియుత ప్రదేశంగా మార్చడమే నా ఏకైక కోరిక." - అహల్యాబాయి హెూల్కర్



"ఒక సమాజం తన పిల్లలతో ఎలా వ్యవహరిస్తుందో దానికంటే దాని ఆత్మ గురించి మరింత స్పష్టమైన ఆవిష్కరణ మరొకటి ఉండదు.'- నెల్సన్ మండేలా

# మిథిలా నుండి సీమాంచల్ వరకు.. పోటాపోటీగా ఎన్డీఏ -మహాఘట్ బంధన్

**బీహార్ ఎన్నికల్లో ఎప్పటిలా ఈ సారి కూడా సామాజిక కులాలే కీలకం- రెండు ప్రధాన కూటముల్లో పార్టీల మధ్య సీట్ల కేటాయింపులు- పార్టీల అభ్యర్థుల ఎంపికలో సామాజిక అంశాలకే ప్రాధాన్యత్యర్ర-. అభ్యర్థుల ఎంపిక తర్వాతే ఎవరికి ఓటు వేయాలో నిర్ణయిస్తామన్న ఓటర్లు-ఎన్డీఏకు మద్దతుగా ఉన్న ఈబీసీ ఓటర్లు-తమ సామాజిక వర్గం వారికి మహాఘట్ బంధన్ టికెట్లు ఇస్తే వారికి ఓట్లు .పడే అవకాశం**



న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో బీహార్ రాష్ట్ర రాజకీయాలకు ప్రత్యేకత ఉంటుంది. దశాబ్దాలుగా సంకీర్ణ ప్రభుత్వాలకు కేంద్రంగా ఉన్న బీహార్ రాష్ట్రంలో ఏయే పార్టీలు ఎప్పుడు ఏ కూటమిలో ఉంటాయో..? ఎప్పుడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటుందో అంచనా వేయడం కష్టం. నిత్యం అనిశ్చిత రాజకీయాలకు కేరాఫ్‌గా ఉండే బీహార్‌లో త్వరలో జరగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య తీవ్ర పోటాపోటీ నెలకొని ఉందని క్షేత్రస్థాయిలో పరిస్థితులు వెల్లడిస్తున్నాయి. పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ, సౌత్ ఫస్ట్ మీడియా సంస్థ సంయుక్తంగా బీహార్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభిప్రాయం కోసం మూడ్ సర్వే నిర్వహించగా, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని అధికార ఎన్డీఏ ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై స్వల్పంగా కేవలం ఒక్క శాతం ఓట్ల ఆధిక్యత కనబరుస్తుందని వెల్లడైంది. అయితే ఎన్నికల సమయానికి ఫలితం ఎటైనా మారవచ్చు. 2025 అక్టోబర్-నవంబర్ నెలలో జరిగే శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 41 నుండి 44 శాతం, 'ఇండియా' కూటమికి 40 నుండి 42.5 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయని మూడ్ సర్వేలో తేలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ 30 నుండి 31 శాతం ఓట్లతో, బీజేపీ 28 నుండి 29 శాతం ఓట్లతో ఆధిపత్యం కనబరుస్తూ వారి కూటముల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. రెండు కూటముల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటాపోటీగా ఉండబోతున్న బీహార్ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) 6 నుండి 8 శాతం ఓట్లతో నిర్ణయాత్మక పాత్ర పోషించనుంది. ఇతరులు 7.5 నుండి 9 శాతం ఓట్లు పొందే అవకాశాలున్నాయి. ఈ గణాంకాల్లో 3 శాతం ప్లస్, మైనస్ ఉండే అవకాశాలున్నాయి. కుల రాజకీయాలకు పెట్టింది పేరైన బీహార్ లో స్థానిక సమస్యలు, సంక్షేమ హామీలు, పార్టీల్లో అసంతృప్తులు ఎన్నికల్లో ప్రభావం చూపనున్నాయి. బీహార్ లో 2020 శాసనసభ ఎన్నికల్లోనూ ఎన్డీఏ, మహాఘట్ బంధన్ కూటములు పోటాపోటీగా తలపడి చెరో 37 శాతం ఓట్లు సాధించాయి. గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కూటముల మధ్య ఓట్ల వ్యత్యాసం సుమారు 11 వేలు మాత్రమే. ఆర్జేడీ 75 స్థానాలతో మొదటి స్థానంలో నిలవగా, బీజేపీ 74 స్థానాలతో ఒక్క సీటు తేడాతో రెండో స్థానంలో నిలిచింది.

**ఎన్డీఏ-మహాఘట్ బంధన్ మధ్యనే ప్రధాన పోటీ**

సంకీర్ణ రాజకీయాలకు నెలవైన బీహార్ లో గతంలో మాదిరి మరోసారి ఎన్డీఏ, మహాఘట్ బంధన్ కూటముల మధ్యనే ప్రధాన పోటీ కనిపిస్తుంది. బీజేపీ, జేడీ (యూ), హెచ్ఏఎం, ఎల్జేపీ (ఆర్వీ), ఆర్ఎల్ఎం పార్టీలతో కూడిన అధికార ఎన్డీఏ కూటమి రాష్ట్రంలోని అగ్రవర్ణాలు, ఈబీసీ, దళిత వర్గాల ఓట్లపై భారీ ఆశలు పెట్టుకుంది. జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమిగా చెలామణి అవుతూ బీహార్‌లో మహాఘట్ బంధన్ పేరుతో ప్రతిపక్షాలు గట్టి పోటీ ఇస్తున్నాయి. కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు, వికశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) పార్టీలతో కూడిన 'ఇండియా' (మహాఘట్ బంధన్) కూటమి రాష్ట్రంలోని యాదవ, ముస్లిం సామాజిక వర్గాల్లో పటిష్టంగా ఉంది. వీరితో పాటు ఓబీసీ వర్గాల్లో పట్టు కోసం ప్రయత్నిస్తోంది. గతంలో 'మార్పు' (2005), 'సుశాసన్' (2010), ఉద్యోగాలు (2020) నినాదాలతో రాష్ట్రంలో ఎన్నికలు జరగ్గా, ఈ సారి ఎలాంటి ప్రత్యేక నినాదం లేకుండా ప్రభుత్వ వ్యతిరేకత, సంక్షేమ పథకాలు, కుల సమీకరణాలతో పాటు నూతన పార్టీ జేఎస్పీ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నాయి.

**కీలక కానున్న స్థానిక అంశాలు**

రాష్ట్రంలో ధరల పెరుగుదల, వలసలు, నిరుద్యోగం అంశాలపై ఉన్న వ్యతిరేకతను సంక్షేమం, అభివృద్ధి అంశాలు తగ్గించడం ఎన్డీఏకు కలిసి వస్తోంది. 'జీవికా' పథకంలో భాగస్వాముల్కెన మహిళలు మద్య నిషేధం, వితంతు పింఛన్లు, సబ్సిడీలతో నితీశ్ కుమార్ పట్ల ఆకర్షితులవుతున్నారు. ఆశించిన ఉద్యోగాలు రాలేదని యువత విమర్శిస్తున్నా.. గత 'జంగిల్ రాజ్' కంటే నితీశ్ ప్రభుత్వంలో స్థిరత్వం ఉందని అంగీకరిస్తున్నారు. రైతులు కులాల ఆధారంగా చీలిపోయారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) వంటి జాతీయ అంశాల కన్నా స్థానిక అంశాలే ఈ ఎన్నికల్లో కీలకం కానున్నాయని మూడ్ సర్వేలో వెల్లడైంది.

**స్థానిక అంశాలకే పెద్దపీట..**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా స్థానిక అంశాలకే పెద్దపీట దక్కనుంది. తమ ఎమ్మెల్యేల పనితీరుతో పాటు స్థానిక సమస్యల ఆధారంగానే ఓటు వేస్తామని చాలా మంది మూడ్ సర్వేలో చెప్పారు. బీహార్ ఎన్నికల్లో ఎప్పటిలా ఈ సారి కూడా సామాజిక కులాలే కీలకం కానున్నాయి. రెండు ప్రధాన కూటముల్లో పార్టీల మధ్య సీట్ల కేటాయింపులు, పార్టీల అభ్యర్థుల ఎంపికలో సామాజిక అంశాలకే ప్రాధాన్యత ఉండనుంది. అభ్యర్థుల ఎంపిక తర్వాతే ఎవరికి ఓటు వేయాలో నిర్ణయిస్తామని ఓటర్లు చెప్పారు. ఎన్డీఏకు మద్దతుగా ఉన్న ఈబీసీ ఓటర్లు తమ సామాజిక వర్గం వారికి మహాఘట్ బంధన్ టికెట్లు ఇస్తే వారికి ఓటు వేయడానికి వెనుకాడమని చెప్పారు.

**పని చేయని యూపీ ఫార్ములా**

2024 లోక్ సభ ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్‌లో అఖిలేశ్ యాదవ్ పీడీఏ (పిచ్చడ్, దళిత్, అల్పసంఖ్యాక్) వ్యూహం విజయవంతమైనా, బీహార్‌లో తేజస్వీ యాదవ్ ఎమ్-వై (ముస్లిం, యాదవ్) వ్యూహం విఫలమైంది. టికెట్ల కేటాయింపులో కీలకమైన సామాజిక సమీకరణలను విజయవంతంగా నిర్వహించలేకపోతే పార్టీల్లో అసంతృప్తి పెరిగే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్ లో చేపట్టిన 'ఓట్ అధికార్ యాత్ర' ప్రజాకర్షణగా నిలిచింది. అయితే ఈ యాత్ర ద్వారా రాష్ట్రంలో రెండు కూటములకు మద్దతిచ్చే సామాజిక సమీకరణాల్లో పెద్ద మార్పు కనిపించలేదు.

**సామాజిక సమీకరణాలు..**

సామాజిక సమీకరణాలను పరిశీలిస్తే రాష్ట్రంలో 15.5 శాతం ఉన్న అగ్రవర్ణాల్లో 3 శాతం బ్రాహ్మణులు, 3.4 శాతం రాజ్‌పుట్‌లు, 2.8 శాతం భూమిహార్లు, 0.6 శాతం కాయస్తులు బీజేపీకి మద్దతిస్తున్నారు. బీహార్ లో 14.2 శాతం ఉన్న యాదవ్ లు ఆర్జేడీ వెంట ఉన్నా.. మతం ఆధారంగా మిథిలా, సీమంచల్‌లో బీజేపీకి కొంత యాదవ్ ల మద్దతు లభిస్తోంది. 2.8 శాతం ఉన్న కుర్మీలు, 4.2 శాతం ఉన్న కుష్వాహాలు దక్షిణాన నితీశ్ వెంట ఉన్నా, ఉత్తరాదిన చీలిక కనిపిస్తోంది. రాష్ట్రంలో కీలకమైన 36 శాతం ఉన్న ఈబీసీలు జేడీ(యూ), బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు. వీరిలో నిశాద్ సామాజికవర్గం ఉప కులాలు ప్రాంతాలవారీగా ఎన్డీఏ, వీఐపీ వైపు ఉన్నారు. 19.65 శాతం ఉన్న షెడ్యూల్ కులాలు, 5 శాతం ఉన్న చమార్లు ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాల వైపు, 5 శాతం ఉన్న పాశ్వాన్‌లు ఎల్జేపీ (ఆర్వీ) వైపు ఉండగా, 3 శాతం ఉన్న ముషార్లు ప్రాంతాల వారీగా చీలిపోయారు. 1.68 శాతం ఉన్న షెడ్యూల్ తెగల ఓట్లు రెండు కూటముల మధ్య చీలిపోతున్నాయి. బీహార్ లో 17.7 శాతం ఉన్న ముస్లింలు మహాఘట్ బంధన్ కు పటిష్టమైన ఓటు బ్యాంకుగా నిలుస్తున్నారని పీపుల్స్ పల్స్ సర్వేలో తేలింది. సీమాంచల్ ప్రాంతంలో ఏఐఎంఐఎం పార్టీకి కొంత ముస్లింల మద్దతు లభిస్తోంది.

**కీలక పాత్ర పోషిస్తోన్న ఏఐఎంఐఎం**

బీహార్ లో ఏఐఎంఐఎం కీలక పాత్ర పోషిస్తోంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఆరు స్థానాల్లో గెలిచినా కిషన్‌గంజ్ లోక్ సభ నియోజకవర్గంతో పాటు సమీపంలో ఉన్న అరారియాకే పరిమితమైంది. గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలలో ఐదుగురు ఆర్జేడీలో చేరడంతో ఏఐఎంఐఎం బలహీనపడింది. అయితే వక్ఫ్ సవరణ బిల్లుపై ఆ పార్టీ ఉద్యమంతో ఆ పార్టీ కొన్ని ప్రాంతాల్లో పట్టు సాధించింది. వక్ఫ్ చట్టంపై ఓవైసీ పోరాడుతున్నారనే అభిప్రాయం సీమంచల్‌లో ముస్లిం యువత భావిస్తోంది. అయితే రాహుల్ గాంధీ యాత్రతో ఏఐఎంఐఎంకు ముస్లింలలో మద్దతు తగ్గుతోందని సర్వేలో తేలింది. 'ఇండియా' గ్రూపులో చేర్చుకోవాలని ఏఐఎంఐఎం కోరుతున్నా కాంగ్రెస్, ఆర్జేడీ నుండి ఆశించన స్పందన రాలేదు. కిషన్‌గంజ్ తోపాటు పూర్ణియా, అరారియా వంటి ముస్లిం ప్రభావిత ప్రాంతాల్లో మద్దతు లభిస్తుండడంతో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేసినా ఏఐఎంఐఎం 1 నుండి 3 స్థానాల్లో గెలవవచ్చని మూడ్ సర్వేలో తేలింది.

**కీలకంగా మారిన సంక్షేమ పథకాలు**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎన్నికల్లో కీలకంగా మారి ప్రభుత్వ వ్యతిరేకత బయటపడకుండా చేస్తున్నాయి. ఎన్డీఏ, మహాఘట్ బంధన్ కూటములు బీహార్ లో పోటాపోటీగా హామీలు ఇస్తున్నాయి. నితీశ్ ప్రభుత్వం 1.67 కోట్ల కుటుంబాలకు 125 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ ఇవ్వడంతో గ్రామీణ ప్రాతాల్లో ఒక్కో కుటుంబానికి నెలకు రూ.200 నుండి 300 మేర విద్యుత్ బిల్లులు తగ్గుతాయి. మహిళల కోసం 'ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజన' పథకం కింద రూ.10 వేలు ఉపాధి ప్రోత్సాహకం, మహిళా స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీకి రూ.2 లక్షల రుణాలిస్తామని ఎన్డీఏ హామీ ఇచ్చింది. బీహార్ రాష్ట్రంలో 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న ఎన్డీఏ మరో కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ట్రైబెల్స్ కు భూమి హక్కులు కల్పిస్తామని ఎన్డీఏ హామీ ఇచ్చింది.

**పోటా పోటీ హామీల వర్షం**

ఎన్డీఏ హామీలకు పోటీగా మహాఘట్ బంధన్ కూటమి కూడా బీహార్ ప్రజలకు భారీ హామీలిచ్చింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు నెలకు రూ.2500, రాష్ట్రంలో వలసల నివారణకు స్థానికులకు 100 శాతం ఉద్యోగాలు, ప్రతి పంచాయతీలో ఐటీఐ ఏర్పాటు చేస్తామని ఆర్జేడీ హామీలిచ్చింది. అన్ని రంగాల్లో మహిళా కోటా కల్పించి, వారికి భద్రత ఇస్తామని మహాఘట్ బంధన్ హామీ ఇచ్చింది. ఈ రెండు కూటములకు పోటీగా జేఎస్పీ పంచాయత్ స్కూల్స్, యువతకు ఉద్యోగాలు, వృద్ధులకు రూ.2000 పింఛన్, మహిళలకు రుణాలు హామీలిస్తూ, రాష్ట్రంలో అవినీతి నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని చెబుతోంది.

**రాష్ట్రంలో మళ్లీ 'జంగిల్ రాజ్' వస్తుందా?**

శాంతి భద్రతల అంశానికి సంబంధించి బీహార్ లో ఆర్జేడీ గెలిస్తే రాష్ట్రంలో మళ్లీ 'జంగిల్ రాజ్' వస్తుందని ఎన్డీఏ మద్దతుదారులు ప్రచారం చేస్తుండగా, నితీశ్ పాలనలో రాష్ట్రంలో అవినీతి, నేరాలు పెరిగిపోయాయని మహాఘట్ బంధన్ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. చిన్న పార్టీల్కెన హెచ్ఏఎమ్, ఆర్ఎల్ఎమ్ ఎన్డీఏ కూటమిలో, వీఐపీ, వామపక్షాలు మహాఘట్ బంధన్ కూటమిలో కీలకపాత్ర పోషించనున్నాయి.

**క్షేత్రస్థాయిలో బలంగా నరేంద్ర మోదీ ఇమేజ్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇమేజ్, క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా బలంగా ఉండడం, డిజిటల్ రంగంలో దూసుకుపోవడం అంశాలతో రాష్ట్రంలో బీజేపీ 28 నుండి 29 శాతం ఓట్లతో పటిష్టంగా కనిపిస్తున్నా, ఆ పార్టీ నుండి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎవరి పేరు వినిపించకపోవడం పెద్ద లోపంగా కనిపిస్తుందని క్షేత్రస్థాయిలో పర్యటించిన పీపుల్స్ పల్స్ బృందం పరిశీలనలో తేలింది. 30 నుండి 31 శాతం ఓట్లతో బలంగా ఉన్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ పలు హామీలతో ముందుకెళ్తున్నా.. అగ్రవర్ణాల్లో ఆ పార్టీపై వ్యతిరేకత ఉండడం వారికి అడ్డుగా మారుతోంది. కాంగ్రెస్ యాత్రలతో బలపడుతున్నట్టు కనిపిస్తున్నా, ఆ పార్టీ సంస్థాగతంగా బలహీనంగా ఉంది. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జేడీ (యు) ఈబీసీ సామాజికవర్గంలో బలంగా ఉండి, మహిళల మద్దతు పొందుతోంది. అయితే 74 ఏండ్ల వయస్సు గల ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆరోగ్యంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎల్జేపీ(ఆర్వీ) నేత చిరాగ్ పాశ్వాన్ కు దళిత సామాజిక వర్గంలో మంచి చరిష్మా ఉన్నా, ఎన్డీఏలో చీలిక భయాలున్నాయి. జేఎస్పీ పాదయాత్రలతో రాష్ట్ర వ్యాప్తంగా పలు హామీలతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నా ఆ పార్టీకి స్థిరమైన ఓటు బ్యాంక్ లేకపోవడం బలహీనత.

**అన్ని పార్టీల్లోనూ అసమ్మతి భయం..!**

బహుముఖ పోటీలో కూటముల మధ్య సీట్ల కేటాయింపులు, ఓటర్లను ఆకర్షించడం, చివరి నిమిషం వరకు చేసే ప్రచారంపై ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఈబీసీలకు సరైన ప్రాధాన్యతిస్తూ టికెట్లు కేటాయిస్తే ప్రయోజనం ఉండే అవకాశాలున్నాయి. ఎన్డీఏలో బీజేపీ, నితీశ్, చిరాగ్ మధ్య విభేదాలొస్తే ఫలితంపై ప్రభావం చూపిస్తాయి. జేఎస్పీ ఎన్నికల్లో కింగ్‌మేకర్ పాత్ర పోషించనుంది. మొత్తం మీద బీహార్ ప్రజలు ఓటేస్తుంది కేవలం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం కోసమే కాదు. పార్టీలు హామీలిస్తున్న సంక్షేమాలు కుల రాజకీయాలను దాటగలవా? యువత ఆశలు విధేయతలను అధిగమించగలదా? ప్రశ్నలకు సమాధానం పోటా పోటీ ఎన్నికల ఫలితాలే తేలుస్తాయి. మరోవైపు ఎన్నికల వ్యూహకర్తగా జాతీయ స్థాయిలో పేరుగాంచిన ప్రశాంత కిశోర్ సొంత రాష్ట్రంలో ఎలాంటి ప్రభావం చూపిస్తారో అని దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

**జాతీయ రాజకీయాలపై ప్రభావం..!**

బీహార్ అసెంబీ ఎన్నికలు కేవలం రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఆసక్తి రేపుతున్నాయి. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ పూర్తి మెజార్టీ సాధించకపోవడంతో ఇతర పార్టీలపై ఆధారపడి కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి మద్దతిస్తున్న ఇతర పార్టీల్లో బీహార్ కు చెందిన జేడీ (యు), ఎల్జేపీ పార్టీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ శాసనసభ ఎన్నికల ఫలితాలు జాతీయ స్థాయి రాజకీయాలను ప్రభావితం చేయడం ఖాయం. బీహార్ లో ఎన్డీఏ మెజార్టీ సాధిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండకవపోవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ కూటమికి మెజార్టీ రాకపోయినా లేదా ఏ కూటమిలోన్కెనా ముఖ్యమంత్రి పీఠంపై చిక్కుముడి పడినా జాతీయ రాజకీయాల్లో పెను మార్పులు సంభవించే అవకాశాలున్నాయి.

# రాహుల్ ప్రెస్‌మీట్‌లో నా ఫోన్ నంబర్ షేర్ చేశారు..

**యుపీ వ్యక్తి ఆరోపణ**



దిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తికి గురువారం నుంచి ఉన్నట్టుండి విపరీతంగా ఫోన్ కాల్స్ వస్తున్నాయట. ఏంటా అని ఆరా తీస్తే.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తన ఫోన్ నంబరును బహిర్గతం చేశారంటున్నారు మిశ్రా. ఇంతకీ ఏం జరిగిందంటే..?'ఓటు చోరీ' అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమం మధ్యలో రాహుల్ తన ఫోన్ నెంబర్‌ను పేర్కొన్నారని మిశ్రా ఆరోపిస్తున్నారు. దీంతో ఆ ప్రెస్‌మీట్ తర్వాత నుంచి తనకు విపరీతంగా ఫోన్ కాల్స్ వస్తున్నాయని పేర్కొన్నారు.ఆతాను 15 ఏళ్లుగా అదే ఫోన్ నెంబర్ వాడుతున్నానని.. ఇప్పుడు వరుసగా కాల్స్ వస్తుండడంతో తనకు సమస్యగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ పేర్కొన్నట్లుగా అసలు తాను ఓటరు తొలగింపు విషయంలో ఎటువంటి దరఖాస్తు చేయలేదని వెల్లడించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన ఫోన్ నెంబర్‌ను పేర్కొన్నారని తెలిసి ఆశ్చర్యపోయానన్నారు. ఎలాంటి దరఖాస్తు పెట్టనప్పుడు తన నెంబర్ వారి దగ్గరకు ఎలా వెళ్లిందని ప్రశ్నించారు. ఈవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

**ఓట్ల చోరీ అంశంపై రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్**

రాహుల్ గాంధీ గురువారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులు సాఫ్ట్‌వేర్ ద్వారా వ్యవస్థీకృతంగా వివిధ రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారం ఓటర్ల జాబితాల్లో మార్పులు (ఓటు చోరీ) చేస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలోని అలంద్, మహారాష్ట్రలోని రజోరా అసెంబ్లీ నియోజకవర్గాలే దీనికి ఉదాహరణ అని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నవారిని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్‌కుమార్ రక్షిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. బయటి రాష్ట్రాల ఫోన్లను ఉపయోగించి అలంద్‌లో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అగంతకులు 6,018 ఓట్లను తొలగిస్తే, అదే విధానంలో మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గంలో 6,850 మంది కొత్త ఓటర్లను చేర్చారని వెల్లడించారు. ఈ క్రమంలో పలువురి పేర్లు, వారికి సంబంధించిన వివరాలను ఆయన మీడియా ముందు వెల్లడించారు.

# అస్సాం రైఫిల్స్ జవాన్ల ట్రక్కుపై మెరుపు దాడి..

**మణిపూర్‌తో తాజా ఘటన.. ఇద్దరు సైనికులు మృతి**



మణిపూర్‌లో ఉగ్రవాదులు అస్సాం రైఫిల్స్ సైనికులు ప్రయాణిస్తున్న ట్రక్కుపై మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు జవాన్లు మరణించారు. నలుగురు గాయపడ్డారు. రాజధాని ఇంఫాల్ శివారులో శుక్రవారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ఇంఫాల్ ఎయిర్ పోర్టు నుంచి 8 కి.మీ దూరంలో ఉనన నంబోల్ సబల్ లైకై ప్రాంతంలో, ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్ ప్రయాణిస్తున్న పారామిలిటరీ దళాల వాహనంపై గుర్తు తెలియని ముష్కరులు కాల్పులు జరిపినట్లు సైన్యం కూడా ధ్రువీకరించింది.దాడి తర్వాత ఆ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాడి జరిగిన ప్రాంతం ఇంఫాల్, చురాచంద్‌పూర్ మధ్యలో ఉంది. మణిపూర్ గవర్నర్ అజయ్ భల్లా ఈ దాడిని ఖండించారు. విధి నిర్వహణలో మరణించిన సైనిక కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. ఈ సంఘటనలో గాయపడిన వారు వెంటనే కోలుకోవాలని ఆయన ప్రార్థించారు. ఇలాంటి హింసాత్మక ఘటనల్ని సహించబోమని ఆయన అన్నారు.మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు, ఇది రాష్ట్రానికి "క్రూరమైన దెబ్బ" అని అన్నారు. ఘటన సమయంలో కాన్వాయ్‌లో మొత్తం 33 మంది సిబ్బంది ఉన్నారు. ఇద్దరు జవాన్లను కోల్పోవడం దారుణమైన దెబ్బగా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం, ఈ ప్రాంతంలో అస్సాం రైఫిల్స్, రాష్ట్ర పోలీసులు జాయింట్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.

# రాజకీయ పార్టీలపై ఈసీ కొరడా

**474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు-చట్టవిరుద్ధంగా పనిచేస్తున్నాయని వెల్లడి**

**భౌతికంగా ఎలాంటి కార్యలయాలు లేవని స్పష్టీకరణ**



న్యూఢిల్లీ : చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కఠిన చర్యలు చేపడుతోంది. తాజాగా గుర్తింపు పొందని 474 రాజకీయ పార్టీలను ఈసీ జాబితా నుంచి తొలగించింది. గత ఆరేళ్లలో (2019 నుంచి) ఒక్క ఎన్నికల్లోనూ బరిలోకి దిగని రాజకీయ పార్టీలపై ఈసీ వేటు వేసింది.

పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ వీటికి భౌతికంగా ఎలాంటి కార్యలయాలు లేవని వెల్లడించింది. ఇటీవలే 334 పార్టీలను రద్దు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు మరో రౌండ్‌లో 474 పార్టీలను గుర్తించి వేటు వేసింది. గత రెండు నెలల వ్యవధిలో 808 రాజకీయ పార్టీలను ఈసీ రద్దు చేసింది. ఇప్పటి వరకు 2,520 గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు ఉండగా, తాజా తొలగింపుతో ఆ సంఖ్య 2,046కు చేరుకుంది. దేశంలో ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ఈసీ తెలిపింది.రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మార్గదర్శకాల ప్రకారం, ఒక పార్టీ వరుసగా 6 సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయకపోతే, దానిని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తారు. గత రెండు నెలల్లో ఈసీ రద్దు చేసిన పార్టీల్లో 14 బిహార్కు చెందినవి కావడం గమనార్హం. బిహార్లో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ 14 పార్టీలపై వేటు పడడడం విశేషం.

**నిబంధనల ఉల్లంఘనలు:**2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో కొన్ని పార్టీలు, నిర్ణీత వ్యవధిలోపు తమ వార్షిక ఆడిట్ ఖాతాలను సమర్పించలేదు. మరికొన్ని ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ, ఎన్నికల ఖర్చులను నివేదకలను దాఖలు చేయలేదు. ఇలాంటి పార్టీలు 359 వరకు ఉన్నాయి. ఇవి 23 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవి.2001 నుంచి ఈసీ మూడు నుంచి నాలుగు సార్లు ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించే ప్రక్రియ ప్రారంభించింది. అయితే చట్టప్రకారం ఇలా పార్టీలను రద్దు నిర్దేశం ఏదీ లేకపోవడంతో, గతంలో సుప్రీంకోర్టు పార్టీల గుర్తింపు తొలగించకుండా పోల్ ప్యానెల్కు ఆదేశాలు జారీ చేసింది. దీనితో ఈసీ పార్టీలను తొలగించే మార్గాన్ని కనుగొంది.మన దేశంలోని రాజకీయ పార్టీలు (జాతీయ, రాష్ట్ర, రిజిస్టర్డ్ అన్రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీలు) 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 39ఏ నిబంధనల ప్రకారం ఈసీ వద్ద నమోదు చేయబడతాయి. ఈ నిబంధన ప్రకారం, ఒకసారి రాజకీయ పార్టీగా నమోదు చేసుకున్న అసోసియేషన్ కొన్ని పన్ను మినహాయింపులు, ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలను పొందుతాయి.రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయడం, 2019 నుంచి లోక్సభ, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభలకు లేదా ఉపఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను, గుర్తింపు లేని పార్టీలను పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఈ కసరత్తు నిర్వహించినట్లు ఈసీ అధికారులు తెలిపారు. అయితే బిహార్ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలోని 14 పార్టీల గుర్తింపు రద్దు చేసింది. దీని వల్ల ఆ పార్టీలు తమ అభ్యర్థులను ఎలక్షన్లో నిలబెట్టలేవు.

# ఇంటర్‌పోల్ ఆసియా కమిటీ మెంబర్‌గా భారత్.

**సింగపూర్‌లో జరిగిన 25వ ఆసియా ప్రాంతీయ సదస్సులో ఎన్నిక**

న్యూఢిల్లీః భారత్ ఇంటర్‌పోల్ ఆసియా కమిటీ సభ్యునిగా ఎన్నికైంది. సింగపూర్‌లో జరిగిన 25వ ఆసియా ప్రాంతీయ సదస్సు సందర్భంగా ఈ ఎన్నిక జరిగింది. బహుళ దశల ఓటింగ్ ప్రక్రియ తర్వాత భారత్ కమిటీలో చేరింది. ప్రపంచ పోలీసింగ్, భద్రతా సహకారంలో భారత్ పాత్రను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఆసియా కమిటీ ఒక ముఖ్యమైన సలహా పాత్రను పోషిస్తుంది, వ్యూహాత్మక నేర-పోరాట ప్రాధాన్యతలను గుర్తించడం ద్వారా ఈ ప్రాంతంలో పోలీసు సహకారాన్ని పెంపొందించడం ద్వారా ఆసియా ప్రాంతీయ సమావేశానికి మద్దతు ఇస్తుంది. నేరాలను అరికట్టడానికి భారత్ ప్రపంచ సహకారాన్ని కూడగట్టనుంది.వ్యవస్థీకృత నేరాలు, సైబర్ నేరాలు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవ అక్రమ రవాణా వంటి కీలక భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారతదేశ సభ్యత్వం సహకారాన్ని ముందుకు తీసుకువెళుతుందని భావిస్తున్నారు. ఈ చర్య గ్లోబల్ పోలీసింగ్ లక్ష్యాలకు పెరుగుతున్న నిబద్ధతను, బహుళజాతి చట్ట అమలు కార్యక్రమాలలో భారత్ క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది.సమావేశంలో భారతదేశానికి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రతినిధి బృందం ప్రాతినిధ్యం వహించింది.

# రూపాయికే మంచి క్వాలిటీ కూరగాయల మొక్కలు

**ఛత్తీస్గఢ్ సర్కార్ సంచలన నిర్ణయం**



న్యూఢిల్లీ : సాధారణంగా నాణ్యత గల కూరగాయల విత్తనాలు లభించక రైతులు ఇబ్బందిపడుతుంటారు. కొన్నిసార్లు నకిలీ విత్తనాలు కర్షకులను కన్నీరు పెట్టిస్తుంటాయి. అయితే ఇలా ఇబ్బందులు పడే అన్నదాతలకు ఛత్తీస్గఢ్ సర్కార్ అండగా నిలుస్తోంది. రైతుల కోసం ఆ రాష్ట్ర ఉద్యానవన శాఖ కొత్త పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా రైతులు కేవలం రూపాయికే కూరగాయల విత్తన మొక్కలను కొనుగోలు చేయవచ్చు.

**విత్తనాల యూనిట్ ఏర్పాటు**

ఛత్తీస్గఢ్ ఉద్యానవన శాఖ సుర్గుజా జిల్లాలో కొత్తగా విత్తనాల యూనిట్ను ఏర్పాటు చేసింది. అన్నదాతలు ఇప్పుడు తమకు నచ్చిన కంపెనీ నుంచి విత్తనాలను ఆ యూనిట్కు అందిస్తే సరిపోతుంది. వీటిని విత్తనాల యూనిట్లోని సాంకేతికతను ఉపయోగించి అభివృద్ధి చేస్తారు. ఆ తర్వాత మెరుగైన నాణ్యత గల మొక్కలను రైతులకు పంపిణీ చేస్తారు. అందుకు ఒక్కో మొక్కకు రూపాయి వసూలు చేస్తారు. రైతులు ఈ మొక్కలను నేరుగా తమ పొలాల్లో నాటుకోవచ్చు. ఈ మొక్కలు మంచి దిగుబడిని ఇస్తాయి.

దీ

గతంలో సుర్గుజా రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి కూరగాయలు, ఇతర పంటల విత్తనాలు, మొక్కలను తీసుకొచ్చేవారు. కానీ ఇప్పుడు వారు తమ సొంత నగరంలోనే మంచి సౌకర్యాన్ని పొందుతున్నారు. ప్రైవేట్ కంపెనీలు మొక్కలను సిద్ధం చేయడానికి పెద్ద మొత్తంలో అన్నదాతల నుంచి వసూలు చేస్తున్నాయి. మొక్కకు రూ.12-రూ.15 తీసుకుంటున్నాయి. దీంతో రైతులకు భారమవుతోంది. కానీ ఇప్పుడు రైతులు తమ విత్తనాలను ఉద్యానవన శాఖకు ఇస్తే, అక్కడి యూనిట్ లో మంచి నాణ్యత గల మొక్కలు తయారవుతున్నాయి. మొక్కకు రూపాయి చెల్లించాల్సి ఉంటుంది. రైతులు స్వయంగా అలా మొక్కలను సిద్ధం చేసుకోవాలంటే చాలా కష్టం. ఎందుకంటే వారి వద్ద అలాంటి విత్తన యూనిట్ ఉండదు. కొన్నిసార్లు, వాతావరణం లేదా తెగుళ్ల కారణంగా మొక్కలు దెబ్బతింటాయి. దీనివల్ల రైతులకు నష్టం జరుగుతుంది.

మార్కెట్లో మొక్కల ధర చాలా ఎక్కువ ఉందని, కానీ విత్తన యూనిట్లో రూపాయికే అందిస్తున్నామని యూనిట్ ఇన్చార్జ్ చంద్రకాంత్ పైక్రా తెలిపారు. "ట్రేలలో విత్తనాలను నాటిన తర్వాత, వాటిని 12 రోజులు అంకురోత్పత్తి గదిలో ఉంచుతారు. తరువాత వాటిని వేరొక గదికి మార్చుతారు. అప్పుడు విత్తనాలు మొక్కగా మారుతాయి. రైతులు స్వయంగా విత్తనాల నుంచి మొక్కలను తయారుచేయాలని చూస్తే, సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల అవి పూర్తిగా పెరగవు" అని చంద్రకాంత్ పైక్రా స్పష్టం చేశారు.

**'కర్షకులకు వరంలా విత్తనాల యూనిట్'**

కర్షకులకు ఈ పథకం ఒక వరంలా మారిందని రైతు జగధారిరాజ్ వాడే అభిప్రాయపడ్డారు. ఇది చాలా మంచి పథకమని కొనియాడారు. "ఇక్కడ రెడీమేడ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మన సొంత పొలాలలో విత్తనాలను మొలకలుగా మార్చాలంటే కొన్ని సార్లు సాధ్యపడదు. కొన్నిసార్లు వాతావరణం లేదా వర్షం కారణంగా మొక్కలు చనిపోతాయి. బయటి నుంచి ఒక మొక్కను కొనుగోలు చేస్తే, దాని ధర రూ.11-రూ.12 వరకు ఉంటుంది. కానీ ఇక్కడ మనం ఒక రూపాయికే మొక్కను పొందవచ్చు" అని జగధారి చెప్పారు.

ఇక నుంచి సర్గుజా రైతుల కూరగాయల మొక్కల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం లేదని రైతు మహ్మద్ అక్తర్ అభిప్రాయపడ్డాడు. గతంలో విత్తనాలు కొని పొలంలో నర్సరీని సిద్ధం చేసేవాళ్లమని చెప్పాడు. అప్పుడు మొక్కలు సరిగ్గా పెరిగేవి కాదన్నాడు. కానీ ఇప్పుడు సర్గుజాలోనే రెడీమేడ్ మొక్కలను పొందుతున్నామని పేర్కొన్నాడు. ఇక్కడి నుంచి మొక్కలను తీసుకెళ్లి నేరుగా పొలంలో నాటుకోవచ్చని స్పష్టం చేశాడు.

ఈ పథకం అమలుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడుతున్నాయని అధికారుల అభిప్రాయం. విత్తనాల యూనిట్‌లో మొక్కల తయారీ, సంరక్షణ, పంపిణీ వంటి పనులకు గ్రామీణ ప్రాంతాల యువతిని, మహిళలను ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే విధంగా వ్యవసాయంతో పాటు ఉపాధి రంగాన్ని కూడా శక్తివంతం చేస్తోంది. ప్రభుత్వ మద్దతుతో, తక్కువ ఖర్చుతో నాణ్యమైన మొక్కలు అందుబాటులోకి రావడం వల్ల రైతుల ఉత్పత్తి వ్యయం తగ్గుతూ, లాభదాయకత పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.



"పాఠశాలలో పొందే విద్య జీవితం నిండు పాఠం."
- బాలగంగాధర తిలక్



"ఒక్క చదువుతోనే జీవితం మారిపోతుంది, తల తాకినవాడి తల పైకి ఎత్తింది."
- గురు సత్యసాయి బాబా



"విద్య అనేది ఒక మనిషిని మహానుభావుడు తీర్చిదిద్దే మార్గం."
- బందారు అచ్చెన్నాయుడు

# సాగునీటి ప్రాజెక్టులకు 5 ఏళ్లల్లో రూ. 60 వేల కోట్లు

- సమర్థ నీటి నిర్వహణతోనే అభివృద్ధి సాధ్యం
- ప్రాధాన్యత క్రమంలో రాయలసీమ-ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి
- సాగు నీటి వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన గత పాలకులు
- నదుల అనుసంధానంతోనే అందరికీ లబ్ధి
- పీపీపీ విధానమంటే ప్రైవేటీకరణ కాదు
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- గత పాలకుల నీటి డ్రామాలను సభలో ప్రదర్శించిన సీఎం

అమరావతి : సమర్థ నీటి నిర్వహణతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణ అంశంపై శుక్రవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏం చేసిందనేది వివరించారు. అలాగే భవిష్యత్తులో ఏమేం చేయబోతున్నామనేది ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఇరిగేషన్ రంగానికి సంబంధించిన అంశంపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీంతో పాటు.. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగంలో ఆడిన డ్రామాలపై రూపొందించిన వీడియోను ముఖ్యమంత్రి సభలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ఐదేళ్లలో రూ. 60 వేల కోట్లను జలవనరుల శాఖకు ఖర్చు చేస్తాం. 94 శాతం రిజర్వాయర్లలో నీళ్లు నింపిన జలవనరుల శాఖకు అభినందనలు. 1040 టీఎంసీల నీళ్లు ప్రస్తుతం నిల్వ ఉన్నాయి. వాటర్ యూజర్స్ కమిటీలకు కూడా కూటమి అధికారంలోకి వచ్చాకే ఎన్నికలు నిర్వహించి ప్రతినిధుల్ని నియమించాం. రాష్ట్రంలో భూగర్భ జలాలను కూడా పెంచడానికి చర్యలు చేపట్టాం. ఈసారి 2.1 శాతం వర్షపాతం తక్కువగా పడింది. అయినా నీటి నిర్వహణ వల్ల గతంతో పోలిస్తే 1.5 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం 8.43 మీటర్ల మేర భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భంలో 697 టీఎంసీల నీరు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులను నింపాలి. భూగర్భ జలాలను రీఛార్జి చేసుకోవాలి. నీటిని సమర్ధవంతంగా వినియోగించుకుంటే కరవు అనే మాట రాష్ట్రంలో ఉండదు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత కూటమి తీసుకుంటుంది." అని సీఎం చెప్పారు. లిగత పాలకులు పట్టిసీమ వద్దన్నారు... పోలవరాన్ని నాశనం చేశారులి "రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. జూన్ 2 తేదీ కంటే ముందే 7 ముంపు మండలాలను కలపాలని ప్రధానిని కోరాను. పార్లమెంటు సమావేశాని కంటే ముందు ముంపు మండలాలు కలుపుతూ ఆర్డినెన్సును తెచ్చాం. ఆ నిర్ణయంతోనే పోలవరం ప్రాజెక్టు ముందుకు వెళ్లింది. భూసేకరణ, కాంట్రాక్టుల వివాదాలు, కుడి కాలువ లాంటి సమస్యలను దాటుకుని 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశాం. స్పిల్ వే, స్పిల్ ఛానల్, గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు, కుడి కాలువ పనులు వంద శాతం పూర్తి చేశాం. గతంలో రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మించాం. గత పాలకుల అసమర్థత వల్ల డయాఫ్రం వాల్ కొట్టుకు పోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక... మళ్లీ రూ. 1000 కోట్లతో కొత్తగా మళ్లీ నిర్మిస్తున్నాం. 2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనుల్ని రూ. 960 కోట్లతో చేపడుతున్నాం. దీనిని పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీళ్లిస్తాం. రూ.894 కోట్ల నిధులు నిర్వాసితులకు నిధులు ఇచ్చాం. 2019-24 మధ్య పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులు 3.84 శాతం మాత్రమే. 2021కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును 7 ఏళ్లు వెనక్కు నెట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లింది మనమే. ఐదేళ్ల పాటు పోలవరం పనులను పక్కన పెట్టేశారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే అవకాశం ఎన్డీఏ ప్రభుత్వానికే దక్కింది. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లిస్తాం. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 439 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు తరలించాం. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం. గత ప్రభుత్వం పట్టిసీమ ఎత్తిపోతలను వినియోగించలేదు. ప్రజాధనంతో కట్టిన పట్టిసీమను వాడకుండా వదిలేశారు. టీడీపీ ప్రభుత్వంలో పట్టిసీమ కట్టారని... దాని తాము వాడడం ఏంటనే అహంభావంతో ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. రెండేళ్ల పాటు అసలు నీటిని తరలించలేదు. మూడో ఏడాది కరువు వస్తే.. ఇంకా నీటిని విడుదల చేయకుంటే తంతారని పట్టిసీమ ప్రాజెక్టును వినియోగించారు. బేషజంతో ప్రభుత్వ ఆస్తులను వినియోగించకుండా ప్రజలను, రైతులను నష్టపరిచే ప్రయత్నం చేశారు. టీడీపీకి పేరు వస్తుందనే పట్టిసీమను ఐదేళ్లలో వినియోగించలేదు. ప్రజావేదికను కూల్చి విధ్వంసంతో మొదలుపెట్టి విధ్వంసంతోనే ఓడిపోయారు." అని చంద్రబాబు వివరించారు. లిహంద్రీ-నీవాతో సీమలో హర్షంలి "1987లో ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల నీటిని తరలించి చిట్టచివరి ప్రాంతానికి తీసుకెళ్లాం. వంద రోజుల్లోనే రూ. 3800 కోట్లను మంజూరు చేసి 3850 క్యూసెక్కుల నీటిని పారిస్తున్నాం. పులివెందుల చెరువుకు కూడా నీటిని కూటమి ప్రభుత్వమే ఇస్తోంది. హంద్రీ-నీవాపై ఇప్పటి వరకూ రూ.13 వేల కోట్ల రూపాయల మేర ఖర్చు పెట్టాం. 40 టీఎంసీల మేర నీటిని తరలించుకోవచ్చు. 497 చెరువులను నింపే ప్రయత్నం చేస్తున్నాం. రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలోనూ నీటిని నింపేలా ప్రణాళికలు చేసుకున్నాం. ఆగస్టు 30 తేదీన కుప్పానికి నీళ్లిచ్చి జలహారతి ఇవ్వటంతో నా జన్మ సార్థకం అయ్యింది. రాయలసీమ ప్రాంతంలో ఒకప్పుడు వేరు శనగ విత్తనాలు వేస్తే ఖర్చు కూడా రాని పరిస్థితి ఉండేది. నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం. అలాంటి ప్రాంతానికి నీటిని తరలించేలా చేశాం." అని ముఖ్యమంత్రి చెప్పారు. లిఉత్తరాంధ్ర-రాయలసీమ అభివృద్ధే లక్ష్యం...లి "ఉత్తరాంధ్రలో రూ.185 కోట్ల ఖర్చు చేస్తే వంశధార ఫేజ్ 2 స్టేజ్ 2 పనులు పూర్తి అవుతాయి. తోటపల్లి తారకరామ తీర్థసాగర్, మహేంద్ర తనయ, హిర మండలం, వంశధార-నాగావళి మద్దువలస, నాగావళి-చంపావతి, జంఝావతి, గండిగెడ్డ ప్రాజెక్టులు రూ.2097 కోట్లు వ్యయం అవుతుంది. కొత్త ఆయకట్టు 1.25 లక్షల ఎకరాలకు నీరివ్వటంతో పాటు ఇప్పటికే ఉన్న 2 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుంది. రెండేళ్లలో వీటిని పూర్తి చేసి ఉత్తరాంధ్రకు న్యాయం చేస్తాం. రాయలసీమలో అప్పర్ పెన్నా, పేరూరు రిజర్వాయర్, భైరవానితిప్ప హంద్రీనీవా నుంచి మడకశిర బ్రాంచ్ కెనాల్, అడవిపల్లి రిజర్వాయర్, నీవా బ్రాంచ్ కెనాల్, కల్యాణి డ్యామ్ తో పాటు గాలేరు నగరి ద్వారా కడప... రాజంపేట వరకూ నీళ్ళు తీసుకెళ్తాం. మొత్తం రూ. 7803 కోట్లను ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. రాయలసీమకు నీళ్లిచ్చి రతనాల సీమగా మారుస్తాం." అని సీఎం వెల్లడించారు. లిగత పాలకులు నీటి వ్యవస్థలను దెబ్బ తీశారులి "ఎత్తిపోతల ప్రాజెక్టులను ధ్వంసం చేసింది గత ప్రభుత్వం. 613 స్కీములు డీఫంక్ట్ అయ్యాయి. 6.5 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే పరిస్థితి ఉన్నా ఇవ్వలేకపోయింది. ఎత్తిపోతల ప్రాజెక్టుల కింద 8.30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. గతంలోనే 2.97 లక్షల ఎకరాలు స్థిరీకరించాం. రూ.725 కోట్లు వ్యయం చేసి ఎత్తిపోతల ప్రాజెక్టులను ఈ ఏడాదే ఆపరేషన్ లోకి తీసుకువచ్చి నీళ్లిస్తాం. 2019-24 మధ్య సాగునీటి రంగాన్ని ధ్వంసం చేశారు. కాలువలు, వరదగట్లు దెబ్బతిన్నాయి. ఫించ, అన్నమయ్య ప్రాజెక్టులు కొట్టుకుపోయినా గత ప్రభుత్వం బాధితుల్ని పరామర్శించ లేదు. గుండ్లకమ్మ గేటు కొట్టుకు పోయింది. ఆ గేటును కూడా పెట్టలేకపోయారు. ప్రాజెక్టులను నిర్మించటం ఎంత ముఖ్యమో దాన్ని నిర్వహించటం కూడా అంతే ముఖ్యం. డ్యాములు, గేట్ల నిర్వహణకు ఓ మాన్యువల్ తయారు చేశాం. దాని ప్రకారమే ప్రాజెక్టుల నిర్వహణ చేశాం. కానీ గత పాలకులు ఐదేళ్లూ దాన్ని పక్కన పెట్టేశారు. ప్రాజెక్టులను ధ్వంసం చేశారు. తుంగభద్ర గేట్లు దెబ్బతిన్నాయి. దానిని పునరుద్ధరిస్తున్నాం. శ్రీశైలం డ్యామ్ లో స్పిల్ వే ప్రొటెక్షన్ కోసం రూ.204 కోట్లు, ధవళేశ్వరం బ్యారేజీ కోసం రూ.150 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గుండ్లకమ్మ గేట్లు పూర్తి చేశాం. సోమశిల ప్రాజెక్టులో మరమ్మత్తులు కూడా వచ్చే సీజన్ నాటికి పూర్తి చేస్తాం." అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. లివాళ్లు చేసిన తప్పులకు మేం ఫైన్లు కట్టాంలి "విధ్వంసమైన రాజకీయాలు చేస్తూ ప్రాజెక్టులకు అడ్డం పడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించాలి. చిత్తూరు జిల్లాలో త్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మిస్తామని రూ. 2144 కోట్ల అంచనాతో ప్రాజెక్టు టేకప్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించారని... ఎన్జీటీ జరిమానా వేసింది. వాళ్లు చేసిన తప్పుకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి రూ.25 కోట్లు జరిమానా కట్టాల్సి వచ్చింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును గత ప్రభుత్వం చేపట్టింది. ఆ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవంటూ ఎన్జీటీ పనులు నిలిపేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టు కోసం రూ. 923 కోట్ల ఖర్చు పెట్టారు. వెలిగొండలో పనులు అసంపూర్తిగా ఉండగానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్టు డ్రామాలు ఆడారు. మేం దాన్ని పూర్తి చేస్తాం. రూ.2059 కోట్లను ఖర్చు చేసి వచ్చే ఏడాది జూలై నాటికి వెలిగొండ నుంచి ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రకొండ పాలెం తదితర ప్రాంతాలకు నీళ్లిస్తాం. వరికెపుడిశెల ప్రాజెక్టుకు త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాం." అని



చంద్రబాబు చెప్పారు. లినదుల అనుసంధానం చేసి తీరతాం...లి "దేశంలో నదుల అనుసంధానం చేస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందని చెబితే సురేశ్ ప్రభు నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో ఇంట్రా లింకింగ్ ఆఫ్ రివర్స్ చేపడతారు. ఆ తర్వాత గంగా కావేరిని అనుసంధానించే ప్రక్రియ చేపడతారు. అందుకే దేశంలో తొలిసారిగా నదుల అనుసంధానాన్ని చేపట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కృష్ణా-గోదావరి నదుల నుంచి ఈ సీజన్ లో ఇప్పటికి వరకూ 3782 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా వెళ్లాయి. ఒక్క గోదావరి నుంచే 2882 టీఎంసీల నీరు, కృష్ణా నుంచి 892 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయి. గోదావరి నుంచి రోజూ 50 టీఎంసీలు, కృష్ణాలో రోజూ 24 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి కలిసిపోతున్నాయి. ఈ ఏడాది మొత్తంగా గోదావరి నుంచే 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుందని అంచనా. ఇలాంటి సమయంలో 200 టీఎంసీల నీళ్లు గోదావరి నుంచి బనకచర్లకు తీసుకెళ్తే... రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. అన్ని రాష్ట్రాలు అంతర్గతంగా తమ రాష్ట్రాల్లోని నదులు అనుసంధానం పూర్తి చేస్తే ప్రపంచానికే ఆహార ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. వంశధారలో వరద వస్తే పెన్నా నది ద్వారా సోమశిల, కండలేరులో నీటి నిల్వ చేసుకునేలా పరిస్థితి వస్తుంది. వంశదార-నాగావళి నదులను అనుసంధానిస్తాం. గోదావరి నుంచి కృష్ణా నీళ్లను పొదుపు చేసుకుని ఇతర ప్రాంతాలకు వాడుకోవచ్చు. కావాల్సింది విద్వేషాలు కాదని పొరుగు రాష్ట్రాలు అర్థం చేసుకోవాలి. సముద్రంలోకి వెళ్లే నీళ్లు సద్వినియోగం చేసుకుంటే తెలుగు రాష్ట్రాలకే ప్రయోజనం కలుగుతుంది. నీళ్లు సద్వినియోగం చేసుకుంటేనే మన అభివృద్ధి సాధ్యం. సాగునీటి ప్రాజెక్టులు కట్టి నీళ్లిస్తేనే ఎక్కువ తృప్తి కలుగుతుంది." అని సీఎం చెప్పారు. లిభూగర్భమే జలాశయంలి "భూగర్భాన్ని జలాశయంగా మార్చుకుని ఆ నీటిని సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో 202 గ్రామాల్లో 20 మీటర్ల కంటే దిగువన నీరుంది. ప్రకాశం జిల్లాలోనూ అదే పరిస్థితి ఉంది. ఏపీ రిమ్స్ పోర్టల్ ద్వారా అవేర్ ద్వారా రియల్ టైమ్ లో నీటి నిల్వలు ఇతర అంశాలపై సమాచారం సేకరిస్తున్నాం. సెన్సార్ల ద్వారా రిజర్వాయర్లలో నీటి నిల్వల్ని, రెయిన్ గేజ్ లు ద్వారా వర్షపు నీరు, సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను తెలుసుకుంటున్నాం. రిజర్వాయర్లు , ఫ్లడ్ మేనేజ్మెంట్, గ్రౌండ్ వాటర్ తో రియల్ టైమ్ లోనే సమర్ధ నీటి నిర్వహణ చేస్తున్నాం. సాగునీటికి, తాగునీటికి, పరిశ్రమలకు నీటి భద్రత కల్పిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఇది కియా కార్ల ఫ్యాక్టరీవిషయంలో నిజమైంది. లిబెదిరింపులతో సంస్కరణలు ఆగవులి "మెడికల్ కాలేజీలపై కూటమి తీసుకున్న నిర్ణయం వల్ల ఎవరికీ నష్టం జరగదు. గతంలో మెడికల్ కాలేజీలు పెట్టి పేమెంట్ కోటా పెట్టారు. ప్రభుత్వంలో మేనేజ్మెంట్ అన్నారు. పీపీపీకి ఇస్తే సమర్థవంతంగా సేవలు అందుతాయి అన్ని సీట్లు ఉంటాయి. నాణ్యత ఉంటుంది. పేదలకూ ఉచిత సేవలు అందుతాయి. హైవేలను పీపీపీ విధానంలో నిర్మించారు. అలా అని ఆ హైవేలను నిర్మించిన వారికి ఇచ్చేసినట్టా...? ఆ ఆస్తి ప్రభుత్వానిదే. ప్రభుత్వమే వాటి యజమాని. నిర్మాణం చేపట్టి... రోడ్లను మెయిన్ టెన్ చేసి... గడువు ముగిసిన తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారు. దూరదృష్టితో ఆలోచించే నిర్ణయం తీసుకున్నాం. ఎవరు అడ్డం పడినా మంచి నిర్ణయాలను ఆపేది లేదు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే శ్రీ కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ ఆహ్వానించారు. శాసనసభ విరామ సమయంలో పవన్ కళ్యాణ్ను కలసి ఆహ్వాన పత్రికతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ గారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దాదాపు పూర్తి



తిరుమల : తిరుమలలో జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని టీటీడీ ఈఓ అనిల్కుమార్ సింఘాల్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులతో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.జూలై నెల నుంచి అదనపు ఈవో సమీక్షలు నిర్వహించారని,పాలకమండలి నిర్ణయాల ప్రకారం భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని ఈవో సింఘాల్ వివరించారు. స్వామివారికి అలంకరించే ఆభరణాలను శుభ్రపరచి సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ నెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. తొమ్మిది రోజుల పాటు 60 టన్నుల పుష్పాలతో శ్రీవారిని అలంకరించనున్నట్టు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 960మంది అదనపు శానిటరీ సిబ్బందిని నియమించగా, భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఒక లక్ష యస్ఎస్డీ టోకెన్లు జారీ చేయగా, ఈసారి ఒక లక్ష పదహారు వేల టోకెన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. తిరుమలలో 7,500 గదులు, అదనంగా 1,700 విఐపీ గదులు భక్తుల వసతికి సిద్ధం చేశామని తెలిపారు. గరుడసేవ రోజున రెండు లక్షల అన్నప్రసాదాలు, నాలుగు లక్షల బిస్కెట్లు పంపిణీ చేయనున్నట్టు ఈఓ వివరించారు. అత్యవసర వైద్య సేవల కోసం 50మంది అదనపు వైద్యులు, 60మంది సేవకుల సిబ్బందిని నియమించగా, 3,500మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందిస్తారని తెలిపారు. వాహనాల రద్దీకి 4,000 వాహనాలకు తిరుమలలో, అదనంగా వచ్చే వాహనాలకు తిరుపతిలో పార్కింగ్ ఏర్పాట్లు చేశామని వివరించారు. బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు చేయబడగా, సిఫార్సు లేఖలు స్వీకరించబడవని, స్వయంగా వచ్చే విఐపీలకు మాత్రమే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. భద్రతా చర్యలలో భాగంగా 3,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అదనపు సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. మొత్తం 3,800మంది పోలీసులను నియమించగా, గరుడసేవ రోజున అదనంగా 1,300మంది పోలీసులను, 450మంది టీటీడీ సిబ్బందిని మోహరించనున్నారని వివరించారు.బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల కోసం దేశంలోని 28 రాష్ట్రాల నుంచి 298 కళాబృందాలను ఆహ్వానించగా, గరుడసేవ రోజున ప్రత్యేకంగా 37 కళాబృందాలు ప్రదర్శనలు ఇవ్వనున్నాయని ఈవో అనిల్కుమార్ సింఘాల్ వెల్లడించారు.

# అక్టోబర్ 2 నుంచి ప్రభుత్వ ఆఫీసుల్లో ప్లాస్టిక్ నిషేధం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- 2026 జనవరి 1 నాటికి చెత్త దృశ్యాలు ఉండకూడదు
- చెత్త రహిత ప్రాంతాలకు ప్రత్యేక గుర్తింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ 2 నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో.వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇప్పటికే వెల్లడించారు.ఆగస్టు 15 నుంచి వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చింది. ఇకపై ఈ నిషేధాన్ని రాష్ట్రంలోని అన్ని కార్యాలయాల్లో పక్కాగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన "స్వచ్ఛతా హీ సేవా" అవగాహన కార్యక్రమంలో ఈ విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా. రాష్ట్రంలో 50 చెత్త ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు దీనివల్ల ఏ రోజు వచ్చిన చెత్తను అదే రోజు ప్రాసెస్ చేసేలా కూడా ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 2026 జనవరి 1 నాటికిఎక్కడ కూడా చెత్త ఛాయలు కనిపించకూడదని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనిపై పలు మున్సిపాలిటీల్లో అధికారులు కసరత్తు కూడా ప్రారంభించారు. వీధుల్లో వ్యర్థాలు కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.. దీనికి అనుగుణంగా ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. చెత్త వేసిన వారికి సరుకులు ఉచితంగా ఇచ్చే పథకాలు, ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. కొన్నిచోట్ల ఈ కార్యక్రమానికి స్పందన వస్తున్నట్లు కూడా గుర్తించారు.

అదే విధంగా, ప్లాస్టిక్ తగ్గించడంలో భాగంగా సచివాలయంలో ఇప్పటికే ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను నిషేధించి, ఎకో-ఫ్రెండ్లీ వాటర్ బాటిల్స్‌ను ఉద్యోగులకు అందిస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో కూడా దశలవారీగా ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయంలో ఈ నిషేధం ఇప్పటికే ప్రారంభమైంది. త్వరలో మిగతా ప్రధాన ఆలయాల్లో కూడా అమలు చేయనున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా చెత్త నిర్వహణపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం స్వచ్ఛరథం" కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ రథాల ద్వారా ఇళ్ల వద్ద చెత్త సేకరించి, దాని విలువకు సమానమైన వస్తువులను ప్రజలకు అందిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన ఈ పద్ధతిని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నారు. అదనంగా, మురుగునీటి సమస్యల



పరిష్కారం కోసం "మ్యాజిక్ డ్రెయిన్లు" కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. మొత్తంగా, 2026 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను "స్వచ్ఛాంధ్రప్రదేశ్"గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ పద్ధతులను అవరంభించాలని ప్రభుత్వం ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే దిశ నిర్దేశం కూడా చేసింది. పలు పంచాయతీలో చెత్త సేకరణకు సిబ్బంది కూడా నియమించారు. గతంతో పోల్చుకుంటే కొన్ని పంచాయతీల్లో చెత్త దృశ్యాలు చాలా తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది.

## మహిళా విశ్వవిద్యాలయంలో స్వస్థ నారీ స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. డి ఉమాదేవి "రుతుక్రమ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమతుల ఆహార ఆవశ్యకత" అన్న అంశం పైన అవగాహన కార్యక్రమాన్ని 19-09-25వ తేదీ శుక్రవారం ఎమరాల్డ్స్ డిగ్రీ కాలేజీ నందు హాస్టల్ విద్యార్థినిలుకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్, కార్యక్రమ నిర్వాహకురాలు అయిన డాక్టర్. డి.ఉమాదేవి మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం, రుతుస్రావం సంతాన ఉత్పత్తికి చాలా ముఖ్యమైనదని కాబట్టి ఈ కాలంలో పరిశుభ్రతను కాపాడుకోవడం చాలా అవసరం అని లేదంటే అంటువ్యాధులతో పాటు ప్రాణాంతక సమస్యలు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అందుకే రుతుక్రమ సమయంలో పరిశుభ్రత గా ఉండాలని నిపుణులు అంటున్నారు. రుతుక్రమ పరిశుభ్రత, అవలంబించ వలసినటువంటి పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన ఖచ్చితంగా కలిగి ఉండాలని వైద్యులు అంటున్నారు అని, రుతుక్రమ సమయంలో పాటించవలసినటువంటి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులను మరియు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు గురించి వివరించారు . అలాగే సమతుల్య ఆహారం అంటే ఏమిటి ఎలా తీసుకోవాలి, సమతుల్య ఆహార ప్రాధాన్యత ఏమిటి అనే విషయం కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# సమస్యలపై మాట్లాడేందుకు తగిన సమయం ఇస్తే అసెంబ్లీకి వస్తా..!

- వైకాపా ఎమ్మెల్యేలతో వ్యాఖ్యానించిన జగన్
- మనపై చేస్తున్న ఆరోపణలకు వివరణ ఇవ్వాలి కదా
- స్పీకర్ నుంచి స్పష్టమైన హామీ వస్తే ఆలోచిస్తా
- స్పీకర్‌తో మాట్లాడమని వైసిపి ఎమ్మెల్యేలకు సూచన
- మాట్లాడేందుకు టైమిస్తే.. సభకు వస్తా' జగన్ వ్యాఖ్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసనసభలు మాట్లాడేందుకు తనకు సమయం ఇస్తే వస్తానని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయన శుక్రవారం ఈ విషయమై తన పార్టీ ఎమ్మెల్యేల వద్ద తాడేపల్లి ప్యాలెస్ లో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అయితే ఇంకో విషయం కూడా చెబుతున్నారు. సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో అందరూ అసెంబ్లీకి వెళ్లాలని సమావేశాలకు ముందు రెండు రోజుల క్రితం జగన్ నిర్ణయించిన అసెంబ్లీకి వెళ్లడానికి పెద్దిరెడ్డి ససేమీరా ఒప్పుకోలేదని చెబుతున్నారు. అంతేకాదు ఒక ప్రక్క మద్యం కేసులో తన కుమారుడు మిథున్ రెడ్డి జైల్లో ఉంటే నేను అసెంబ్లీలోకి వెళ్లి ఏం మాట్లాడగలను అని అన్నట్లు తెలిసింది. అయితే.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. తాజాగా తన పార్టీ ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేసిన శాసనసభాపక్ష సమావేశంలో తాను అసెంబ్లీకి రావాలంటే అక్కడ మాట్లాడటానికి సమయం కేటాయిస్తేనే అనే ఆసక్తికర వ్యాఖ్యలు చేసినట్లుగా సమాచారం. అయితే అక్కడ ఉన్న ఒకరిద్దరూ సీనియర్ ఎమ్మెల్యేలు మనం మాట్లాడటానికి కోరిన సమయం స్పీకర్ ఇస్తారా అని అన్నట్లు కూడా తెలిసింది.ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి అసెంబ్లీ సమావేశాలకు తూతూ మంత్రంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతూ వస్తున్నారు. దీనికి సంబంధించిన కొన్ని అంశాలు బయటకు వచ్చాయి. సభకు హాజరయ్యే విషయంపై ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమయంలో జగన్ స్పందించిన తీరు.. పార్టీలోనూ చర్చగా మారింది. దీనికి కారణం.. జగన్ రియాక్టు అయిన తీరేనని చెప్పాలి.ఎమ్మెల్యేలందరితో పాటు మీకు టైమిస్తామని వాళ్లు అంటున్నారని.. ఒక ఎమ్మెల్యేకు ఇచ్చినట్లుగా కొన్ని నిమిషాలు టైమిస్తే తానేం మాట్లాడతానని.. ప్రజా సమస్యల గురించి వివరంగా చెప్పగలనా? అని ఎదురు ప్రశ్న వేసినట్లుగా చెబుతున్నారు.. అంతేకాదు ఈ రెండు రోజులు పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూటమి నేతలు గతంలో మనం చేసిన అభివృద్ధి పనులు, మెడికల్ కాలేజీలు, మరి కొన్ని అంశాలపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు. వాటన్నిటికీ అసెంబ్లీలోని సమాధానం చెప్పాలి... ఇందుకు సమయం కావాలి... ఆ సమయం కూటమి నేతలు మనకు ఇస్తారని నేను అనుకోవటం లేదు.. అని జగన్ వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది. అయితే ఒక వైకాపా ఎమ్మెల్యే సభకు వస్తే మాట్లాడేందుకు సమయమిస్తామని స్పీకర్ చెబుతున్నారు కదా? అని వ్యాఖ్యానించటంతో స్పందించిన జగన్.. 'నువ్వు.. ఇంకా మనోళ్లు ఎవరైనా వస్తే అందరూ వెళ్లి స్పీకర్ ను కలిసి అడగండి. తగిన టైమిస్తానని హామీ ఇస్తే.. సభకు వెంటనే వస్తా' అని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.అంతేకాదు.. సభకు రావాలని.. మాట్లాడేందుకు అవకాశమిస్తామని చెబుతారని.. కానీ వాస్తవంలో జరిగేది వేరుగా ఉంటుందన్న జగన్.. 'ప్రతిపక్ష హోదా ఇవ్వకున్నా ఫర్లేదు.. మాట్లాడేందుకు టైమిస్తాని హామీ ఇస్తే చాలు. మొన్న రెండు.. మూడు అంశాల మీద ప్రెస్ మీట్ పెట్టి ప్రజంటేషన్ ఇస్తే గంటపైనే పట్టింది.

అలా ప్రజా సమస్యలపై సభలో వివరించేందుకుటైమిస్తా.. ఎమ్మెల్యే మాదిరి టైమిస్తానని అంటే మాత్రం ఏం చేయగలం' అని స్పష్టం చేసినట్లుగా తెలిసింది.సభకు వెళ్లనప్పటికి.. ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించినట్లుగా చెప్పిన జగన్. ప్రతిపక్ష మోదా ఇవ్వకపోవటంపై కోర్టుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. కోర్టు నుంచి స్పీకర్ కు సమన్లు అందిన తర్వాత స్పీకర్ జవాబు ఇవ్వటం లేదన్న జగన్ మరిన్ని అంశాల్ని ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. తాను అరవై రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేస్తామని మాట్లాడుతున్నారని.మరి చంద్రబాబు సభకు రాకపోతే వేటు పడిందా? అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను గవర్నర్ ప్రసంగ సమయంలో హాజరైన విషయాన్ని గుర్తు చేసినట్లు తెలిసింది. మొత్తంగా అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే విషయంలో తనకు ప్రత్యేక హామీ స్పీకర్ నుంచి వస్తే తప్పించి.. హాజరయ్యేది లేదన్న విషయాన్ని పార్టీ నేతల ఎదుట స్పష్టం చేసినట్లైంది. మరి.. దీనిపై స్పీకర్ స్పందించే అవకాశం ఉందా? అన్నది వేచి చూడాలి. ఇదిలా ఉండగా కూటమి నేతృత్వంలోని అయ్యన్నపాత్రుడు మాత్రం జగన్ మాట్లాడే అంశాన్ని బట్టి సమయం కేటాయిస్తాం.. అంతేకానీ ఆయన ముందుగా కోరినట్లు సమయం ఇవ్వలేం కదా... అని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. దీన్నిబట్టి సోమవారం నుంచి అసెంబ్లీకి వెళ్లడానికి జగన్ నిర్ణయం తీసుకుంటాడా? లేదా అసలు సమావేశాలకు వెళ్లకూడదని భీష్మిస్తారా అనేది చూడాలి.

## నూతన పీఏసీ-5 భవనంలో టీటీడీ ఈవో తనిఖీలు



తిరుమల : తిరుమలలో నూతనంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీఏసీ-5 భవనంలో శుక్రవారం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరితో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా భవనంలోని హాళ్లు, అన్న ప్రసాద వితరణ హాలు, కల్యాణకట్ట, మరుగుదొడ్లు, తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 25వ తేదిన పీఏసీ-5 భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తుండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ యంత్రాన్ని పరిశీలించారు.ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ శ్రీ సుబ్బారాయుడు, సిఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్ర కీలాద్రి మోడల్ గెస్ట్ హౌస్‌లో మంత్రుల సమావేశం

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఇంద్రకీలాద్రి దిగువున మోడల్ గెస్ట్ హౌస్ వద్ద కమాండ్ కంట్రోల్ రూంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ దసరా కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వంగలపూడి అనిత,ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్, పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర హాజరయ్యారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లను అధికారుల నుంచి మంత్రులు అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు దర్శన విషయంలో రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు.

## బ్రహ్మాండ నాయకుని

# బ్రహ్మోత్సవాలు

### అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్న టిటిడి

### పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు



**సెప్టెంబర్ 23న సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ తెలిపింది. సెప్టెంబర్ 16న శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఇప్పటికే నిర్వహించారు . సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతి రోజూ బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు.. అలాగే సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 24న ధ్వజారోహణం ఉంటుంది.. ఈ ఏడాది జరగనున్నే బ్రహ్మోత్సవాల గురించి వివరాలలోకి వెళితే...**

నిత్య కళ్యాణమూర్తి అయిన వేంకటేశ్వరుడి బ్రహోత్సవాలు ఈనెల 13 నుంచి తిరుమలలో ప్రారంభం కానున్నాయి. బ్రహ్మ దేవుడు స్వహస్తాలతో జరిపే ఈ ఉత్సవాల్లో ప్రతి అడుగూ ప్రత్యేకమే. వేలాది ఏళ్ల నుంచి క్రమం తప్పకుండా సాగుతున్న ఈ బ్రహోత్సవాల్లో ఎన్ని కార్యక్రమాలు జరుగు తాయి. ఈ ఉత్సవాల వెనుక అనేక రహస్యాలు ఉన్నాయి. చతుర్ముఖుడైన బ్రహ్మ దగ్గరుండీ తిరుపతి తిరుమల బ్రహోత్సవాలను పర్యవేక్షిస్తుంటారని చెబుతారు. అందువల్లే ఈ ఉత్సవాలకు బ్రహోత్సవాలని పేరు.



#### బ్రహ్మఆరంభించిన ఉత్సవాలివి

అసలు ఈ ఉత్సవాలను మొదలు పెట్టింది ఆ బ్రహ్మే. అందుకే ఆ పేరు. ఇందుకు సంబంధించిన పురాణ కథను అనుసరించి నారాయణ పర్వతం పై పుష్కరిణీ తీరంలో సూర్యుడు కన్యారాశిలో ఉన్న సమయంలో భాద్రపద మాసంలో శ్రీనివాసుడు తిరుమలలోని వేంకటాద్రి పై అవతరించాడు. దీంతో స్వామిని వెదుకుతూ బ్రహ్మతో పాటు సమస్త దేవతలు తిరుమల చేరుకొంటారు. శ్రీనివాసుడిని దర్శించిన అనంతరం ఆయన అనుమతితో బ్రహ్మ ఆధ్వర్యంలో తొలిసారి ఉత్సవాలు జరుగుతాయి. అప్పటి నుంచి ఆ ఉత్సవాలను బ్రహోత్సవాలని పిలవడం ప్రారంభించారు.  తిరుమలలో బ్రహోత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరుగుతాయని మనందరికి తెలుసు అయితే సాధారణంగా ఏ ఆలయంలోనైనా ఉత్సవాలను ప్రారంభ తిథిని ప్రాతిపదికగా తీసుకొని ఉత్సవాలు జరుపుతారు. అయితే తిరుమలలో మాత్రం ముగింపు రోజును లెక్కలోకి తీసుకొని బ్రహోత్సవాలను నిర్వహిసత్ారు. ఈ సారి సాలకట్ల బ్రహోత్సవాలను కన్యామాసంలో శ్రవణా నక్షత్రం రోజున చక్రస్నానం నిర్ణయించి అంతకు తొమ్మిది రోజుల ముందు నుంచి ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

#### నలుగురు ఉత్సవమూర్తులు

తిరుమలలో బ్రహోత్సవాలతో పాటు దాదాపు అన్ని సేవల్లోనూ స్వామివారి ఉత్సవమూర్తిగా మలయప్పస్వామి పాల్గొంటారు. ఈ విషయం మనకు తెలిసిందే. అయితే వాస్తవానికి వేంకటేశ్వ రు డికి నలుగురు ఉత్సవమూర్తులు ఉన్నారు. వారే భోగ శ్రీనివాసమూర్తి, కొలువు శ్రీనివాసమూర్తి, ఉగ్ర శ్రీనివాసమూర్తి, మలయప్పస్వామి. తిరుమలలోని క్రీస్తుశకం 1339 ఏడాదిలో వేయించిన శాసనం ప్రకారం అప్పటి వరకూ ఉగ్ర శ్రీనివాస మూర్తి వేంకటేశ్వరుడకి ఉత్సవమూర్తిగా ఉత్సవాల్లో పాల్గొనేవాడు. అయితే ఒకసారి బ్రహోత్సవాల్లో ఉగ్ర శ్రీనివాసమూర్తి ఊరేగుతున్న సమయంలో అగ్ని ప్రమాదం జరిగి చుట్టు పక్కల ఉన్న ఇళ్లన్నీ తగలబడ్డాయి. తర్వాత తిరుమల పర్వతాల్లోని మలయప్పకోనలో లభించిన విగ్రహాలను స్వామివారి ఉత్సవ మూర్తిగా వినియోగిస్తున్నారు. ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.



#### అత్యంత వైభవంగా

24న శాస్త్రోక్తంగాధ్వజారోహణం జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా జరగ నున్నాయి. ఈ మేరకు టిటిడి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శ్రీవారి బ్రహ్మోత్స వాల్లో పాల్గొనేందుకు తిరుమలకు వచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రత్యేక దర్శనాలపై ఆంక్షలు విధించింది. సాధారణ భక్తుల కు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఇప్పటికే ప్రకటించింది. బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగే సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 2న చక్రస్నానం నిర్వహించేంత వరకు ప్రతి రోజు వయో వృద్దులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శ నాలు కూడా రద్దు చేసింది. విఐపి




బ్రేక్ దర్శనాలు ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేసిన టిటిడి భక్తులు సహకరించాలని కోరుతోంది. ఇక శ్రీవారి ఆలయ నాలుగు మాడ



వీధుల్లో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్న టిటిడి ఉన్నతాధికారులు బ్రహ్మోత్సవాల్లో విశేషమైన గరుడసేవ ఏర్పాట్లపై దృష్టి పెట్టారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో పాటు టీటీడీ ఉన్నతాధికారులతో కలిసి వాహన మండపం నుండి తనిఖీలు ప్రారంభించి, వివిధ గ్యాలరీ ల్లోని ఎంట్రన్స్, ఎగ్జిట్ పాయింట్స్ ను పరిశీలించి సిద్ధం చేస్తున్నారు.
ఇక గరుడ సేవలో గ్యాలరీలను రెండవసారి నింపడం, తదితర భద్రతా అంశాలపై ఆరా తీస్తున్నారు. ఇక శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున చక్రస్నానం నిర్వహించే పుష్కరిణి పనులను పూర్తి చేసిన టిటిడి పుష్కరిణి లోపలికి బయటకు వచ్చే మార్గాలను పరిశీలించి ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. టిటిడి నిఘా, భద్రతా విభాగము, పోలీసుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమలకు వచ్చే భక్తులను ఉచితంగా తరలించే ధర్మ రథాలను కూడా సిద్ధం చేసారు.
బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ ఏఈవో అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన చోట్లు శ్రీవారి భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని.. తిరుమలలో ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరి ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే గరుడ వాహన సేవ సందర్భంగా తిరుమల కొండపైకి వాహనాల రాకపోకలపైనా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఇక టిటిడి యంత్రాంగం అంతా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో నిమగ్నం కాగా మాడవీధుల్లో జరుగుతున్న పనులను టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీటీవీ కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించిన టిటిడి ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలపై ఫోకస్ పెట్టారు.

#### అంకురార్పణ

బ్రహోత్సవాలకు ముందు అంకురార్పణ జరుగుతుంది. ఆరోజు ఉత్సవాలకు స్వామి సేనాధిపతి అయిన విష్వక్సేనుడు భూమి పూజ చేస్తాడు. అనంతరం పుట్టమట్టిని సేకరించి ప్రదక్షణంగా వచ్చి ఆలయంలోకి ప్రవేశిస్తాడు. ఆ మట్టిని వినియోగించే చిన్న కుండలను తయారు చేసి వాటిలో నవధాన్యాలు పోసి అంకురార్పణ చేస్తారు. ఇక బ్రహోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభమ వుతాయి. ఆలయంలోని ధ్వజస్తంభం పై గరుడి చిత్రం ఉన్న పసుప పచ్చని వస్త్రం ఎగురవేడ యడమే ధ్వజారోహణ కార్యక్రమం. ఆ సమయంలో ముద్గలాన్నం అంటే పెసర పులగం నివేదిస్తా రు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఈ ధ్వజారోహణ నిర్వహించిన రోజు రాటజిజుట నుంచి వాహన సేవలు ప్రారంభమవుతాయి.
బ్రహోత్సవాల్లో తొమ్మిదో రోజు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుచ్చి వాహనం పై ఊరేగుతూ వరహాస్వామి ఆలయం చేరుకొంటారు. ఈ సమయంలో శ్రీవారి ఆయుధమైన శ్రీచక్రాళ్వారు కూడా అనుసరిస్తారు. అటు పై ఈ చక్రాళ్వారును పుష్కరిణిలోకి తీసుకెళ్లి పవిత్ర స్నానం చేయిస్తారు. దీనినే చక్రస్నానం అని అంటారు. బ్రహోత్సవాల ప్రారంభం రోజున ఎగురవేసిన గరుడ కేతాన్ని అదే రోజున కిందికి దించుతారు. దీంతో ఉత్సవాలు ముగిసినట్లు లెక్క.

**- సత్యగోపాల్, హైదరాబాద్**



### తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు

24/09/2025 - రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం
25/09/2025 -ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం (అదే రోజు మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం).. అదే రోజు రాత్రి 7 గంటలకు హంస వాహనసేవ.
26/09/2025 - ఉదయం 8 గంటలకు సింహ వాహనం.. (మధ్యాహ్నం 1 గంటకు స్నపనం)..
అదే రోజు రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనసేవ.
27/09/2025 - ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం (మధ్యాహ్నం 1 గంటకు స్నపనం) అదే రోజు రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనసేవ ఉంటుంది.
28/09/2025 - ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం.. అదే రోజు సాయంత్రం 6:30 నుంచి రాత్రి గరుడ వాహనసే ఉంటుంది.
స్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు.
29/09/2025 - ఉదయం 8 గంటలకు హనుమంత వాహన సేవ నిర్వహిస్తారు.. సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథంపై భక్తులకు దర్శనమిస్తారు.
అనంతరం రాత్రి 7 గంటలకు గజ వాహన సేవ ఉంటుంది.
30/09/2025-ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు.. రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహన సే నిర్వహిస్తారు.
1/10/2025-ఉదయం7 గంటలకు రథోత్సవం నిర్వహిస్తారు.. రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు.
2/10/2025 - ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం నిర్వహిస్తారు..
అదే రోజు రాత్రి 8:30 నుంచి 10 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహిస్తారు.. అంతటితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

# భారీ శతకాలతో భారత్-'ఎ' ప్రతిఉత్తరం

## తొలి అనధికారిక టెస్టు డ్రా



అనధికారిక తొలి టెస్టులో ఆస్ట్రేలియా-'ఎ' జట్టుకు భారత్-'ఎ' జట్టు ధీటుగా బదులిచ్చింది. ధ్రువ్ జురెల్, దేవ్దత్ పడిక్కల్ భారీ శతకాలతో చెలరేగడంతో జట్టు పటిష్ట స్థితికి చేరుకుంది. అయితే, ఆసీస్ ఇన్నింగ్స్ కంటే ఒకే ఒక్క పరుగు వెనుకబడి ఉన్నవేళ భారత జట్టు తమ స్కోరును డిక్లేర్ చేయడం విశేషం. లక్నోలోని ఏకనా స్టేడియం వేదికగా మంగళవారం మొదలైన తొలి టెస్టులో టాస్ ఓడిన భారత్.. తొలుత బౌలింగ్ చేసింది. అయితే, భారత బౌలర్ల వైఫల్యం కారణంగా ఆసీస్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు.

**ఆసీస్ ఏ532 :** ఓపెనర్ సామ్ కొన్స్టాస్ (109), వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఫిలిప్ (123 నాటౌట్) శతకాలతో చెలరేగగా.. మరో ఓపెనర్ కాంపెబెల్ కెల్లావే (88).. ఆల్రౌండర్లు కూపర్ కన్నోలి (70), లియామ్ స్కాట్ (81) అద్భుత అర్ధ శతకాలు సాధించారు. ఈ క్రమంలో ఆసీస్ 98 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 532 పరుగుల వద్ద తమ మొదటి ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసింది. భారత బౌలర్లలో హర్ష్ దూబే మూడు వికెట్లతో సత్తా చాటగా.. గుర్నూర్ బ్రార్ రెండు, ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ దక్కించుకున్నారు.ఇక ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన భారత్.. శుక్రవారం నాటి నాలుగో రోజు ఆట సందర్భంగా 141.1 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 531 పరుగుల వద్ద ఉన్న వేళ తమ తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

**జురెల్, పడిక్కల్ భారీ శతకాలు :** భారత టాపార్డర్లో అభిమన్యు ఈశ్వరన్ (44) ఆకట్టుకోగా.. నారాయణ్ జగదీశన్ (64), సాయి సుదర్శన్ (73) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇక వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (149)తో పాటు నాలుగో నంబర్ ఆటగాడు దేవ్దత్ పడిక్కల్ (150) భారీ శతకం సాధించాడు.

మిగతా వారిలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (8) పూర్తిగా విఫలం కాగా.. తనుశ్ కొటియాన్, హర్ష్ దూబే (నాటౌట్) చెరో 16 పరుగులు చేయగలిగారు. ఆసీస్ బౌలర్లలో కారీ రాచిసిల్లీ మూడు వికెట్లు తీయగా.. కూపర్ కన్నోలి, లియామ్ స్కాట్, ఫెర్గూస్ ఒ నీల్, జేవియర్ బార్ట్లెట్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నాడు.

**ఆసీస్కు స్వల్ప ఆధిక్యం.. డ్రా ఖాయమే :** ఇక శుక్రవారం నాటి ఆఖరి రోజు ఆటలో తమ రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆస్ట్రేలియా-'ఎ' జట్టు 12 ఓవర్ల ఆట ముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 38 పరుగులు చేసింది. సామ్ కొన్స్టాస్ 15, కాంపబెల్ కెల్లావే 18 పరుగులతో క్రీజులో ఉన్నారు. భారత్ కంటే ఆసీస్ 39 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంకా ఒక సెషన్ మాత్రమే మిగిలి ఉన్నందున ఈ మ్యాచ్ డ్రా కావడం ఖాయం. ఇరుజట్ల మధ్య ఏకనా స్టేడియంలోనే సెప్టెంబరు 23- 26 వరకు రెండో అనధికారిక టెస్టుకు షెడ్యూల్ ఖరారైంది.

# ధోని నిర్ణయమే మలిచింది రోహిత్ కెరీర్ను



టీమిండియా తరఫున 2007లోనే అరంగేట్రం చేశాడు రోహిత్ శర్మ. ఐర్లాండ్తో వన్డే సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టాడు. అయితే, ఈ మ్యాచ్లో రోహిత్కు బ్యాటింగ్కు చేసే అవకాశమే రాలేదు. ఆ తర్వాత కూడా మిడిల్ ఆర్డర్లోనే అతడు ఆడాడు.

**ఓపెనర్గాప్రమోట్ చేసిన ధోని**

అయితే, 2012 తర్వాత నాటి కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ....రోహిత్ శర్మను టాపార్డర్కు ప్రమోట్ చేయించాడు. ఓపెనర్గా బరిలోకి దించాడు. ఆ తర్వాత రోహిత్ వెనుదిరిగి చూడలేదు. మూడు ఫార్మాట్లలో టీమిండియా ఓపెనర్గా పాతుకుపోయి.. కెప్టెన్ స్థాయికి ఎదిగాడు. అంతేకాదు.. ధోని (3) తర్వాత భారత జట్టుకు అత్యధిక ఐసీసీ టైటిళ్లు అందించిన సారథిగా రోహిత్ శర్మ చరిత్రకెక్కాడు. 2024లో టీ20 ప్రపంచకప్, 2025లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ను విజేతగా నిలిపి ఈ ఘనత సాధించాడు. ఇక గతేడాదే అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్కు వీడ్కోలు పలికిన రోహిత్.. ఇటీవలే టెస్టులకూ కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు.ఇదిలా ఉంటే.. భారత టీ20 జట్టు ప్రస్తుతం ఆసియా కప్-2025 టోర్నమెంట్తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2023లో ఆసియా వన్డే కప్ సందర్భంగా రోహిత్ శర్మ గురించి ప్రస్తుత హెడ్కోచ్ గౌతం గంభీర్ చేసిన వ్యాఖ్యలు తాజాగా మరోసారి వైరల్ అవుతున్నాయి.

**ధోని చేసిన పని వల్లే.. రోహిత్ శర్మ ఇలా.. :** "వన్డేల్లో పది వేల పరుగులు చేయడం అతడికి అంత తేలికగా సాధ్యం కాలేదు. కెరీర్ ఆరంభం నుంచి ఎన్నో ఎత్తుపల్లాలు చూశాడు. కెప్టెన్గా యువ ఆటగాళ్ల వెన్నుతట్టడంలో రోహిత్ ముందుంటాడు. కష్టకాలంలో వారికి అండగా నిలుస్తున్నాడు.

అయితే, ఈరోజు రోహిత్ శర్మ.. రోహిత్ శర్మగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి.. అతడు ఇలా ఉండటానికి ప్రధాన కారణం ఎంఎస్ ధోని. కెరీర్ ఆరంభంలో రోహిత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నపుడు కూడా ధోని అతడికి పూర్తి స్థాయిలో అండగా నిలిచాడు.ఇప్పుడు రోహిత్ కూడా యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ అదే బాటలో నడుస్తున్నాడు. కెప్టెన్గా తనదైన ముద్ర వేస్తున్నాడు" అని గంభీర్.. అటు ధోని.. ఇటు రోహిత్పై ఒకేసారి ప్రశంసల జల్లు కురిపించాడు.

**రీ రీఎంట్రీకి సై**

ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న రోహిత్ శర్మ ఇప్పటి వరకు 273 మ్యాచ్లు పూర్తి చేసుకుని.. 11168 పరుగులు సాధించాడు. ఇందులో 32 శతకాలు, మూడు డబుల్ సెంచరీలు ఉన్నాయి.

వన్డేల్లో అత్యధిక ద్విశతకాలు సాధించిన బ్యాటర్ రోహిత్ చరిత్ర పుటల్లో తన పేరు పదిలం చేసుకున్నాడు. తదుపరి ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అతడు మళ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు.

# హర్మన్ ప్రీత్ ప్రశంసలు, జెమీమా - రిచాకు మద్దతు





భారత మహిళా జట్టు సారథి హర్మన్ప్రీత్ కౌర్ బ్యాటింగ్ను తాను చిన్నప్పుడే ప్రత్యక్షంగా చూశానని టెస్టు జట్టు కెప్టెన్ శుభ్మన్ గిల్ తెలిపాడు. తమ అకాడమీ బౌలర్లపై ఆమె ఆధిపత్యం ప్రదర్శించారని గుర్తు చేసుకున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న (సెప్టెంబర్ 30 నుంచి) మహిళల వన్డే ప్రపంచ హర్మన్ నాయకత్వంలోనే టీమ్ఇండియా బరిలోకి దిగనుంది. ప్రస్తుతం హర్మన్ ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్లో తలపడుతుండగా.. శుభ్మన్ గిల్ ఆసియా కప్లో ఆడుతున్నాడు. తాజాగా జియో హాట్స్టార్ స్పెషల్ కార్యక్రమంలో గిల్ పాల్గొన్నాడు. ఇదే కార్యక్రమంలో జెమీమా రోడ్రిగ్స్పై సూర్య కుమార్ యాదవ్, రిచా ఘోష్ బ్యాటింగ్పై సంజు శాంసన్ స్పందించారు. హార్దిక్ పాండ్య కూడా భారత మహిళా జట్టుకు శుభాకాంక్షలు తెలిపాడు. "నాకు అప్పుడు 10, 11ఏళ్లు ఉంటాయి. ఆమె మా అకాడమీకి ప్రాక్టీస్ కోసం వచ్చింది. మాతోనూ మ్యాచులు ఆడింది. నాకు ఇప్పటికీ గుర్తు. మా అకాడమీ బౌలర్లపై విరుచుకుపడింది. పిల్లాడిగా అలాంటి బ్యాటింగ్ చూడటం చాలా అరుదు. ఇప్పుడు కాస్త నెమ్మదిగా ఆడుతోంది. కానీ, అప్పుడైతే చాలా దూకుడు. హర్మన్ ప్రీత్ ఇప్పుడు నాయకురాలు. పంజాబ్ నుంచి ఎవరు ఏ స్థానానికి వెళ్లినా గౌరవంగా భావిస్తాం. దేశానికి నాయకత్వం వహించడం సాధారణ విషయం కాదు" అని గిల్ వెల్లడించాడు.

**జెమీమా కీలక పాత్ర: సూర్యకుమార్**

"హోం సిటీ నుంచి ఎవరైనా వస్తే ఆ ఆనందమే వేరు. ముంబయి నుంచి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ భారత్ జట్టులో ఆడటం అద్భుతం. ద్వైపాక్షిక సిరీసుల్లోనూ మంచి ప్రదర్శన చేసే రోడ్రిగ్స్ వరల్డ్ కప్లో కీలక పాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నా. ప్రపంచ కప్లో ఆడటమనేది గొప్ప అవకాశం. తప్పకుండా రోడ్రిగ్స్ నుంచి అద్భుత ప్రదర్శనలు ఆశించొచ్చు. జట్టుకు విలువ తీసుకొస్తుందనడంలో సందేహం లేదు" అని సూర్యకుమార్ తెలిపాడు.

**రిచాఘోష్ ఆట బాగుంది: సంజు**

"రిచా ఘోష్ ఆటను చూడటం నాకు ఇష్టం. వికెట్ల వెనుక చురుగ్గా ఉంటుంది. బ్యాటింగ్లోనూ దూకుడు అద్భుతం. నిశ్శబ్దంగా ఉంటూ తన పని చేసుకుపోతూ ఉంటుంది. ఆత్మవిశ్వాసంతో ఆడుతుంది. భారత జెర్సీ ధరించడం తేలికేం కాదు. అందుకోసం బాగా శ్రమించాలి. ఆ కష్టాలను దాటుకొని ఇక్కడ వరకూ వచ్చింది" అని సంజు శాంసన్ వ్యాఖ్యానించాడు. దేశప్రజలంతా మహిళా జట్టుకు అండగా ఉంటుందని.. కప్ గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు హార్దిక్ పాండ్య వెల్లడించాడు.

## ఆసియా కప్ 2025

# సూపర్-4లో భారత్, పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్



ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్లో సూపర్-4 దశకు చేరిన నాలుగు జట్లు ఖరారయ్యాయి. ఇప్పటికే గ్రూప్- నుంచి భారత్, పాకిస్తాన్ జట్లు స్థానం సంపాదించగా.. తాజాగా గ్రూప్ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు కూడా అర్హత సాధించాయి. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ ఆశలు అడియాశలయ్యాయి. గ్రూప్ చివరి లీగ్ మ్యాచ్లో శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో శ్రీలంకతో పాటు బంగ్లాదేశ్ కూడా సూపర్-4లోకి ప్రవేశించింది. ఒకవేళ ఈ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ గెలిచే ఉంటే బంగ్లాదేశ్ నిష్క్రమించాల్సి వచ్చేది. అయితే శ్రీలంక అలా జరగనివ్వలేదు. ఈ గ్రూప్ శ్రీలంక మూడు మ్యాచ్లో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. బంగ్లాదేశ్ రెండు విజయాలతో 4 పాయింట్లతో రెండో స్థానంలో ముగించింది. ఒకే ఒక్క విజయంతో ఆఫ్ఘనిస్తాన్ మూడో స్థానంలో నిలిచింది. హాంగ్కాంగ్ మూడు మ్యాచ్లోనూ ఓడిపోగా చివరన నిలిచింది.

ఇక గ్రూప్ నుంచి భారత్, పాకిస్తాన్ ముందుగానే సూపర్-4లోకి వచ్చాయి. భారత్ నేడు (19 సెప్టెంబర్)న ఓమాన్తో ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. అయితే అంతకుముందే పాకిస్తాన్, విజయాలు సాధించి సూపర్-4లోకి అడుగుపెట్టింది. పాకిస్తాన్ కూడా ఓమాన్, గెలిచి అర్హత పొందింది. ఒక్క మ్యాచ్ గెలిచి మూడో స్థానంలో నిలవగా, ఓమాన్ ఒక్క విజయమూ సాధించలేక చివరి స్థానంలో నిలిచింది.

దీనితో ఇక సూపర్-4లో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య హోరాహోరీ మ్యాచ్లు జరగనున్నాయి. సెప్టెంబర్ 20 నుంచి ఆసియా కప్ సూపర్ ఫోర్స్ మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 20న దుబాయ్లో జరిగే 13వ మ్యాచ్లో బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు తలపడతాయి. తరువాతి రోజు, సెప్టెంబర్ 21న అదే వేదికలో జరిగే 14వ మ్యాచ్లో భారత్, పాకిస్థాన్ మధ్య హై వోల్టేజ్ పోరు జరుగుతుంది. సెప్టెంబర్ 23న అబుదాబిలో పాకిస్థాన్, శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది.

అలాగే, సెప్టెంబర్ 24న దుబాయ్లో బంగ్లాదేశ్, భారత్ జట్లు తలపడతాయి. సెప్టెంబర్ 25న మళ్లీ దుబాయ్లోనే బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్ల మధ్య 17వ మ్యాచ్ ఉంటుంది. చివరిగా, సెప్టెంబర్ 26న దుబాయ్లో భారత్, శ్రీలంక జట్ల మధ్య మ్యాచ్ జరుగనుంది. వీటిలో టాప్ 2 దేశాలు సెప్టెంబర్ 28న ఫైనల్ ఆడనున్నాయి.

# హెచ్సిఏలో కొత్త వివాదం

## దల్జిత్ పదవిపై ఫిర్యాదులు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరోసారి వివాదం చెలరేగింది. హెచ్సీఏ తాత్కాలిక అధ్యక్షుడిగా ఉన్న దల్జిత్ సింగ్పై పలువురు క్లబ్ సెక్రటరీలు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఫిర్యాదు చేశారు. కాగా ఈ నెల 28న ముంబై లో బీసీసిఐ 95వ వార్షిక సభ్య సమావేశం జరుగనుంది.ఈ నేపథ్యంలో ఏజీఎంలో పాల్గొనేందుకు బీసీసీఐ... అన్ని రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా హెచ్సీఏకు కూడా ఆహ్వానం అందింది. ఈ క్రమంలో యాక్టింగ్ ప్రెసిడెంట్గా దల్జిత్ ఉండటం నిబంధనలకు విరుద్ధం అంటూ పలువురు క్లబ్ సెక్రటరీలు బీసీసీఐకి లేఖలు రాశారు. అదే విధంగా.. దల్జిత్పై సింగిల్ మెబర్ కమిటీ జస్టిస్ నవీన్ రావ్కు కూడా వీరు ఫిర్యాదు చేశారు. కాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును జూలై నెలలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడితో పాటు కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను కూడా సీఐడీ అరెస్టు చేసింది.ఈ క్రమంలో జగన్మోహన్ రావు అక్రమ పద్ధతిలో హెచ్సీఏలోకి ప్రవేశించినట్లు సీఐడీ గుర్తించింది. ఈ పరిణామాల నేపథ్యంలో అధ్యక్షుడిగా జగన్మోహన్ రావును తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అతడి స్థానంలో దల్జిత్ సింగ్ తాత్కాలిక అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు.

# ఆసియా ఓపెన్లో ఆర్ణవ్కు కాంస్య మెడల్




ఆసియా ఓపెన్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్షిప్లో తెలంగాణకు చెందిన పెంటాల ఆర్నవ్ రెడ్డి సత్తా చాటాడు. కాంస్య పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణమయ్యాడు. డెహ్రాడూన్లోని హిమాద్రి ఐస్ రింక్ వేదికగా జరిగిన చాంపియన్షిప్లో.. 333 మీటర్ రేసులో ఆర్నవ్ మూడో స్థానంలో నిలిచాడు. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో స్పీడ్ స్కేటింగ్లో భారత అథ్లెటిక్ విభాగం సాధిస్తున్న పురోగతిలో తానూ భాగమయ్యాడు. తెలంగాణకు చెందిన ఆర్నవ్ రెడ్డి అత్తాపూర్లో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. డీపీఎస్ ఏరోసిటీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. ఆర్నవ్ అంతర్జాతీయ స్థాయికి ఎదగడంలో కోచ్లు ఎంఏ ఖాదీర్, సయ్యద్ ఎహ్సాన్ అహ్మద్, సయ్యద్ సఫీ హుసైనీ పాత్ర కీలకం. ఇక ఆర్నవ్ తల్లిదండ్రులు పెంటాల తిరుపతి రెడ్డి, స్మిత. ఎల్లవేళలా కుమారుడి వెన్నంటి ప్రోత్సహించే తిరుపతిరెడ్డి దంపతులు ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాగా ఆగష్టు 20- 23 వరకు ఆసియా ఓపెన్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్షిప్ జరిగింది.

## అంతిమ్ పంఘాల్ కాంస్యం

# భారత గ్రీకో రోమన్ల విఫలం



జాగ్రెబ్: ఆశించినట్టుగా స్వర్ణం దక్కలేదు.. కానీ భారత యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ పతకం మాత్రం వదల్లేదు. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ మహిళల 53 కిలోల విభాగంలో గురువారం కాంస్యం సొంతం చేసుకుంది. ఈ ఛాంపియన్షిప్లో భారత్కు లభించిన తొలి పతకం ఇదే. వినేశ్ ఫొగాట్ తర్వాత ప్రపంచ రెజ్లింగ్లో రెండు పతకాలు నెగ్గిన భారత మహిళా రెజ్లర్గా అంతిమ్ రికార్డు సాధించింది. 2023లోనూ ఆమె కాంస్యం గెలుచుకుంది. సెమీస్లో ఓడి కాంస్యం కోసం బరిలో దిగిన 21 ఏళ్ల అంతిమ్ 9-1తో అండర్-23 ప్రపంచ ఛాంపియన్ ఎమ్మా జోనా (స్వీడన్)ను చిత్తు చేసింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన ఆమె.. తొలి రౌండ్ ఆఖర్లో ప్రత్యర్థిని కిందకు పడేసి 3-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో రౌండ్లో ప్రత్యర్థి వరుస దాడులు చేసినా సమర్థంగా తిప్పికొట్టింది. మరో టేక్ డౌన్తో 5-0 ఆధిక్యంలోకి వెళ్లిన అంతిమ్.. ఆఖర్లో వరుసగా నాలుగు పాయింట్లతో తిరుగులేని ఆధిక్యంలోకి వెళ్లింది. గ్రీకో రోమన్లో గురువారం బరిలో దిగిన నలుగురు భారత రెజ్లర్లు విఫలమయ్యారు.

**భారత రెజ్లర్లు విఫలం**

ప్రపంచ ఛాంపియన్షిప్లో భారత గ్రీకో రోమన్ రెజ్లర్ల వైఫల్యం కొనసాగుతోంది. గురువారం జరిగిన నాలుగు మ్యాచ్లోనూ భారత్కు చుక్కెదురైంది. 55 కేజీల విభాగంలో అనిల్ మోర్ పోరాటం కేవలం 13 సెకన్లలోనే ముగియడం గమనార్హం. ప్రపంచ నంబర్వన్ ఎల్డానిజ్ అజీజ్లి (అజర్బైజాన్) చేతిలో అనిల్ చిత్తుగా ఓడాడు. 77 కేజీలలో నావో కుసాక (జపాన్) చేతిలో అమన్ పరాజయం చవిచూశాడు. 82 కేజీలలో రాహుల్ 1-7తో ఆల్మిర్ తొలెబయేవ్ (కజకిస్థాన్) చేతిలో, 130 కిలోల విభాగంలో సోను 0-8తో మార్కో కొసెవిక్ (క్రొయేషియా) చేతిలో ఓడారు.

suryachitramagazine@gmail.com



# విజయాలకు కేరాఫ్ అడ్రస్‌గా సుకుమార్ రైటింగ్స్



పుష్పా ఫ్రాంచైజీతో "ఆల్ టైం ఇండియన్ ఇండస్ట్రీ హిట్" స్థాయికి చేరిన దర్శకుడు సుకుమార్, తెలుగు రాష్ట్రాలకే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కల్ట్ ఫిల్మ్ మేకర్‌గా గుర్తింపు పొందారు. అయితే తెలుగు ప్రేక్షకుల దృష్టిలో సుకుమార్ గొప్పతనం బాక్సాఫీస్ విజయాలకు, స్టార్‌డమ్‌కి మించి ఉంది. ఒకవైపు స్టార్ హీరోల చిత్రాలకు దర్శకత్వం వహిస్తూనే మరో వైపు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ ద్వారా క్రేజీ పాన్ ఇండియా చిత్రాలతో పాటు కొత్తదనంతో కూడిన వైవిధ్యమైన చిత్రాలను అందించడంలో కూడా సుకుమార్ ముందంజలో ఉన్నారు. ఇప్పటి వరకు ఈ పది వసంతాల కాలంలో సుకుమార్ రైటింగ్స్‌లో కుమారి 21%ఫీ%, ఉప్పెన, విరూపాక్ష, 18 పేజెస్, పుష్ప-2, గాంధీ తాత చెట్టు వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు అగ్ర నిర్మాణ సంస్థలతో నిర్మాణ భాగస్వామ్యంలో పాలు పంచుకుంటూ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై రూపొందాయి. ఈ సినిమాలు కొత్త ప్రతిభను పరిచయం చేయడంతో పాటు, తెలుగు సినిమాకి కొత్త ఊపును ఇచ్చాయి. ఈ ప్రయాణంలో అత్యంత ప్రతిష్టాత్మక విజయంగా నిలిచింది పుష్పా 2: ది రూల్. ఈ చిత్రం భారతదేశం మొత్తంలోనే కాకుండా విదేశాల్లో కూడా రికార్డులు బద్దలు కొట్టింది. బాక్సాఫీస్‌ను దాటి, ఇది ఒక సాంస్కృతిక ప్రభావాన్ని కలిగించిన చిత్రంగా నిలిచింది. ఇది సుకుమార్ సృజనాత్మకత ఎంతదాకా వెళ్తుందో స్పష్టంగా చూపించింది. అంతేకాదు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ నిర్మాణ విలువలు కూడా చాటి చెప్పింది. ఇప్పుడు భారతదేశం అంతా ఎదురు చూస్తున్న ప్రాజెక్టులలో ఒకటైన పెద్ది, గోబ్లల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కూడా సుకుమార్ రైటింగ్స్ నిర్మాణ భాగస్వామ్యంలో తెరకెక్కుతోంది. అలాగే, యువ సామ్రాట్ నాగచైతన్య హీరోగా దర్శకుడు కార్తీక్ దండు రూపొందిస్తున్న తాజా చిత్రంలో కూడా సుకుమార్ రైటింగ్స్ భాగస్వామంగా ఉంది. ప్రస్తుతం సుకుమార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో తెరకెక్కే కొత్త చిత్రానికి స్క్రిప్ట్ సిద్ధం చేస్తూ, ప్రీ-విజువలైజేషన్ పనుల్లో నిమగ్నంగా ఉన్నారు. అంతేకాదు,ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు సుకుమార్ రైటింగ్ నిర్మాణ భాగస్వామ్యంగా కూడా ఉంది. సమాచారం ప్రకారం, ఇంకా ఆరు స్క్రిప్టులు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలు సుకుమార్ రైటింగ్స్‌పై తెరకెక్కడానికి సిద్దంగా ఉన్నాయి. ఈ ఆరు కథలు కూడా దేశవ్యాప్తంగా ప్రభావం చూపగల సామర్థ్యం కలిగి ఉన్నాయని పేర్కొంటున్నారు.

# గాలి మూవీ టీజర్ & సాంగ్ విడుదల

సంధ్య ఫిలిం బ్యానర్ పై రామ్ ప్రసాద్ గురజాడ, అంజలి, శ్రీకాంత్ పెరుమండ్ల, చిన్ని, రోజా రాణి, బి వి సుబ్బా రెడ్డి నటీ నటులుగా నాటకారంగంలో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత మరియు నంది, గరుడ వంటి అవార్డులు పొందిన టి రాము దర్శకత్వంలో నిర్మాత చందా లక్ష్మీ నారాయణ నిర్మించిన సోషియో ఫాంటసీ చిత్రం "గాలి". ఈ చిత్ర టీజర్, సాంగ్ కార్యక్రమం ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన నిర్మాత సాయి వెంకట్, ఆల్ రౌండర్ స్టార్ బల్లెం వేణు మాధవ్, రచయిత తిరునగిరి శ్రీనివాస్, ప్రముఖ విద్యా వేత్త దరిపల్లి నవీన్ కుమార్, తదితరులు పాల్గొని మోడి జన్మదిన



సందర్భంగా చిత్ర ఆడియో, టీజర్‌ను విడుదల చేశారు అనంతరం. చిత్ర నిర్మాత లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. నాకు సినిమా ఫీల్డ్ కొత్త,అయినా రాము గారు రాసుకున్న సోషియో ఫాంటసీ కథ నచ్చడంతో ఈ సినిమా చేయడం జరిగింది. ఈ సినిమా కూడా మేము అనుకున్న దానికంటే బాగా వచ్చింది.మేము విడుదల చేసిన చిత్ర పోస్టర్స్ కు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది.

# పోస్ట్ ప్రో డబ్బింగ్ కంపెనీలో డబ్ చేస్తే సినిమా పాన్ ఇండియా హిట్టే



మిరాయ్ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ, మరాఠీ, బెంగాలీ మరియు చైనీస్ జపనీస్ లాంటి ఇంటర్ నేషనల్ భాషల్లో కూడా విజయవంతంగా డబ్బింగ్ వర్క్స్ పూర్తి చేసి వరుస విజయాలతో దూసుకుపోతున్న పాన్ ఇండియా డబ్బింగ్ కంపెనీ పోస్ట్ ప్రో మీడియా వర్క్స్. మొన్న కార్తికేయ 2 , నిన్న మహారాజా, నేడు మిరాయ్... వీళ్ళ దగ్గర డబ్బింగ్ జరుపుకున్న ప్రతి సినిమా డబల్ ధమకానే... టాలివుడ్ లో మొట్టమొదటిసారిగా డబ్బింగ్ ఏజెన్సీ కల్చర్ ను తెచ్చి డబ్ కాస్టింగ్ కూడా వీళ్లే చూసుకుంటున్నారు. ఈ విధానాన్ని మిరాయ్ సినిమాతో మొదలు పెట్టి భారీ విజయాన్ని అందుకున్నారు. హైదరాబాద్ లో ప్రముఖ రికార్డింగ్ మరియు డబ్బింగ్ స్టూడియో అయిన వారాహి స్టూడియోస్ వీరిదే. మిరాయ్ విడుదల సందర్భంగా పోస్ట్ ప్రో మీడియా వర్క్స్, మరియు వారాహి స్టూడియోస్ హెడ్ "మహారాజ" వసంత్ ఈ విధంగా తెలియజేసారు.

# దసరా మూవీస్





ఈ దసరా సీజన్‌లో ప్రేక్షకుల ముందుకు రెండు బడా సినిమాలు బరిలో నిలుస్తున్నాయి. మొదటిది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ, రెండోది కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతారా: చాప్టర్ 1. ఈ రెండు చిత్రాలపై భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. అయితే అనూహ్యంగా, ప్రమోషన్లు తక్కువగా నిర్వహిస్తూ సినిమాలపై సస్పెన్స్ కొనసాగించే కొత్త ట్రెండ్ ను మేకర్స్ ఫాలో అవుతున్నట్లు తెలుస్తుంది. ఓజీ సినిమా విడుదలకు కేవలం వారం రోజులే మిగిలి ఉంది. ఇప్పటికీ ఇంకా ట్రైలర్ విడుదల కాలేదు. ట్రైలర్ ఫైనల్ ఎడిటింగ్ లో ఉందని సమాచారం. సినిమా రిలీజ్ కు ముందు పవన్ కళ్యాణ్ మూడు రోజుల పాటు ఓజీ ప్రమోషన్‌లో పాల్గొననున్నారు. ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌తోనే భారీ హైప్ క్రియేట్ అయింది. ఇక ప్రీ- రిలీజ్ బుకింగ్స్ అద్భుతంగా కొనసాగుతున్నాయి. ఈ సినిమా పూర్తిగా పవన్ కళ్యాణ్ స్టార్ పవర్ పై ఆధారపడి ఉంది. ఆయన స్టైలిష్ లుక్, యాక్షన్ ఎలిమెంట్స్ సినిమాకు హైలైట్ కానున్నాయి. ఓజీ థియేట్రికల్ రైట్స్ దేశంలోని ఏ ప్రాంతీయ సినిమాకైనా లభించిన అత్యధిక ధరకు అమ్ముడయ్యాయి. అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఇప్పటి వరకూ ఏ భారతీయ సినిమాకు సాధ్యం కాని రికార్డులు ఓజీ క్రాస్ చేసింది. ఈ కారణంగానే మేకర్స్ ప్రమోషన్లను తగ్గించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించగా, ఇమ్రాన్ హాష్మి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించగా, ప్రకాశ్ రాజ్, శ్రేయా రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషించారు. తమన్ మ్యూజిక్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన పాటలు ఫుల్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. ఇక కాంతారా: చాప్టర్ 1 సినిమాది కూడా దాదాపు ఇదే పరిస్థితి. 2022లో అన్ని భాషల్లో ఘన విజయం సాధించిన కాంతారాకు సీక్వెల్‌గా రూపొందిన ఈ చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుంది. కానీ ఇప్పటివరకు ట్రైలర్ గానీ, ప్రమోషన్లపై గానీ ఎలాంటి అప్డేట్ లేదు. హెూంబలే ఫిల్మ్స్ ట్రైలర్ మాత్రమే విడుదల చేసి, మినిమమ్ ప్రమోషన్ స్ట్రాటజీతో ముందుకు సాగనుంది.

# "K-ర్యాంప్" మూవీ టీజర్



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "K-ర్యాంప్" దీపావళి సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఇప్పటికే "K-ర్యాంప్" నుంచి రిలీజ్ చేసిన రెండు పాటలు ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఇక ఇప్పుడు టీజర్ కు టైమ్ ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ రోజు సాయంత్రం 4.05 నిమిషాలకు "K-ర్యాంప్" సినిమా టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. సినిమాలో హెవీ ఎంటర్ టైన్ ఎంతగా ఉండబోతుందో టీజర్ చూపించ నుంది. "K-ర్యాంప్" టీజర్ కోసం మూవీ లవర్స్ వెయిట్ చేస్తున్నారు. "K-ర్యాంప్" సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు.

# "అగ్ని అవార్డ్స్ 2025"




అవార్డ్స్ ఇచ్చే సంస్థలు కొత్త వారికోసం ఒకటో రెండో కేటగిరీలు పెడు తుంటాయి. కానీ కొత్తవారి ప్రతిభను ప్రోత్సహించేందుకే ఎక్సిక్లూ జివ్‌గా పురస్కారాలు ఇవ్వబోతోంది "అగ్ని అవార్డ్స్ 2025". ఇండియాలో తొలిసారి సినిమా, టీవీ, ఓటీటీల్లో ప్రతిభ చూపించిన న్యూ టాలెంట్ కు గుర్తింపు ఇస్తూ వారికి "అగ్ని అవార్డ్స్ 2025" అందించనున్నారు. ఈ నెల 30న విజయవాడలో జరగనున్న ప్రతిష్టాత్మక విజయవాడ ఉత్సవ్ లో ఈ అవార్డ్స్ ఈవెంట్ నిర్వహించబోతున్నారు. బెస్ట్ డెబ్యూ హీరో, బెస్ట్ డెబ్యూ హీరోయిన్, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌తో పాటు ఇతర అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి క్రియేటివ్ బ్రిలియన్స్, టెక్నికల్ మాస్టెరీ, మ్యూజిక్ అండ్ పర్ ఫార్మెన్స్ విభాగాల్లో అగ్ని అవార్డ్స్ 2025 అవార్డ్స్ అందిస్తారు. అగ్ని అవార్డ్స్ సొంతం చేసుకున్న విజేతలకు గోల్డెన్ టార్చ్ ట్రోఫీ బహూకరిస్తారు. సెలెబ్రిటీలతో కూడిన జ్యూరీ ఈ విజేతలను ఎంపిక చేయనుంది. అలాగే వారి గురించి స్టార్స్ చెప్పే మాటలు, రెడ్ కార్పెట్ కవరేజ్, లైవ్ మీడియా టెలికాస్ట్ ఉంటుంది. ప్రస్తుతం అగ్ని అవార్డ్స్ 2025 సంబంధిం చిన నామినేషన్స్ ప్రారంభమయ్యాయి. ఫిల్మ్, టీవీ, ఓటీటీ ల్లోని ఫ్రెష్ టాలెంట్ తమ పేర్లను www.agniawards.com. వెబ్ సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు.

# 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్



"2022లో విడుదలైన "కాంతార" బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్స్ క్రియేట్ చేసింది. హెూంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్‌గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాంతారా: చాప్టర్ 1 కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరంలో బిగ్గెస్ట్ మూవీగా ఈ చిత్రం ఆడియన్స్ ముందుకు రానుంది. కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్ 22 సెప్టెంబర్ 2025న మధ్యాహ్నం 12:45 గంటలకు విడుదల అవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు మేకర్స్ సోషల్ మీడియాలో అద్భుతమైన పోస్టర్ షేర్ చేశారు. హెూంబలే ఫిలింస్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో కాంతార: చాప్టర్1 ఒకటి. ఈ చిత్రానికి బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించగా, అర్వింద్ కాశ్యప్ సినిమాటోగ్రఫీ, వినేశ్ బాంగ్లాన్ ప్రొడక్షన్ డిజైనర్. 2022లో వచ్చిన మాస్టర్‌పీస్ కాం తార విజయన్ని కొనసాగించడంలో హెూంబలే ఫిలింస్ ఎలాంటి రాజీ పడలేదు. ఈ చిత్రంలో 500 మంది యోధులు, సుమారు 3,000 మంది ప్రజలు పాల్గొనే ఒక భారీ యుద్ధ సన్నివేశాన్ని రూపొం దించారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో, 25ఎకరాల పట్టణం నిర్మించి, దాదాపు 45-50 రోజుల పాటు ఈ షూటింగ్ జరిగింది. ఇది భారతీయ సినిమా చరిత్రలోనే అతి పెద్ద సన్నివేశాల్లో ఒకటిగా నిలిచింది.

# సెప్టెంబర్ 25న మనసులోని మాట



అజిత్ ప్రోడక్షన్స్ బ్యానర్ పై పోచంబావి గోపీకృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం " మనసులోని మాట. మేదిగిరెడ్డి హనుమంతరెడ్డి నిర్మాత. ధర్మా రెడ్డి, పోచంబావి గోపికృష్ణ, ఆధ్యాశర్మ, అబిత్, మహదేవ్ ,పార్వతి ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 25న ఈటీవీ విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతుంది... ఈ సంధర్భంగా చిత్రయూనిట్ హైద్రాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రి రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహం చింది. ఈ కార్యక్రమానికి సినియర్ నటుడు ఉత్తేజ్, జబర్దస్త్ అప్పారావు, అల్తాప్ విశిష్ట అథితులుగా పాల్గోన్నారు.. చిన్న చిన్న రియల్ ఏస్టేట్ వ్యాపారం చేసే ఇద్దరు యువకులకు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోని ముందుకు సాగి ఎలా విజయం సాధించారన్నదే ఈ చిత్ర కథ. కథ మొత్తం హాస్యంతో కూడకోని ప్రేక్షకులను ఆనందింప చేస్తుందని చిత్ర యూనిట్ తెలిపారు.

# "మఫ్తీ పోలీస్" థ్రిల్లింగ్ టీజర్ లాంచ్



యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న 'ముఫ్తీ పోలీస్' చిత్రాన్ని నిర్మాత జి. అరుల్ కుమార్ సమర్పణలో జి.ఎస్. ఆర్ట్స్ నిర్మిస్తోంది. నూతన దర్శకుడు దినేష్ లెట్చుమనన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పవర్ ఫుల్ టీజర్ లాంచ్ అయ్యింది. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ టీజర్ థ్రిల్లింగ్ సన్నివేశాలతో అంచనాలను పెంచింది. ఇంటర్నెట్ అంతటా ప్రేక్షకుల నుండి ప్రశంసలను అందుకుంది. 'కొన్నిసార్లు చట్టాన్ని దాటి న్యాయం ఉంటుంది. ఇంకొన్ని సార్లు న్యాయాన్ని దాటి ధర్మం ఉంటుంది. కానీ మొత్తం లెక్కవేసి చూస్తే చివరికి ధర్మమే గెలుస్తుంది' అని అర్జున్ చెప్పిన డైలాగ్ స్టోరీ సెంట్రల్ ఐడియాని ప్రజెంట్ చేస్తోంది. యాక్షన్ కింగ్ అర్జున్ పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. ఐశ్వర్య రాజేష్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో ఆకట్టుకున్నారు. ఇన్వెస్టిగేషన్ సీన్స్ థ్రిల్లింగ్ వున్నాయి. స్టైలిష్ మేకింగ్‌తో టీజర్ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అభిరామి, రామ్‌కుమార్, జి.కె. రెడ్డి, పి.ఎల్. తేనప్పన్, లోగు, వేల రామమూర్తి, తంగదురై, ప్రాంక్‌స్టర్ రాహుల్, ఓ.ఎ.కె. సుందర్ తదితరులు నటించారు. శరవణన్ అభిమన్యు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఆశివాగన్ సంగీతం అందిస్తున్నారు. లారెన్స్ కిషోర్ ఎడిటర్. అరుణ్ శంకర్ ఆర్ట్ డైరెక్టర్, యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ తొలిసారి కలిసి పనిచేస్తున్నందున ఈ చిత్రంపై హ్యూజ్ బజ్ వుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044